ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

26-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 26, పేజీలు : 10+6 వెల : 8.00



దాచేపల్లిలో దారుణ హత్య 2లో

అమెరికాలో కాల్చుకొని బిలియనీర్ ఆత్మహత్య 13లో




శనివారం సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న శ్రీశైలం ఇఒ లవన్న

## శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్ 2లో



## ఎపి గవర్నర్ కావడం గర్వంగా ఉంది..

### -జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవిఖ్యాతిగాంచిన ఆలయాలకు నెలవైన పవిత్ర భూమి, విశేష సంస్కృతి, వారసత్వ సంపదకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌కు తాను గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఏపీ గవర్నర్‌గా ఆయన నిన్న బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌నుంచి ఆయనకు ప్రజలనుద్దేశించి ఇచ్చిన తొలి ≫2



శనివారం రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ ప్లీనరీ రెండో రోజున సోనియాగాంధీ, రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

## భారత్ జోడోయాత్రతో ఇన్నింగ్స్ ముగిసిందని ప్లీనరీలో వ్యాఖ్యలు

### బిజెపిని ఓడించే లక్ష్యంతో 2024 ఎన్నికల బరిలోకి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** క్రియాశీలక రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ పరోక్ష సంకేతాలిచ్చారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం తనకు సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు. భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్‌కు మేలిమలుపుగా ఆమె అభివర్ణించారు. రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీలో శనివారం ఆమె ప్రసంగించారు. 'భారత్‌జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఓ మలుపు తిప్పిన యాత్ర అది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఆ యాత్ర రుజువు చేసింది' అని సోనియా అన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతృప్తినిచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీకేగాక యావత్ దేశానికి సవాల్‌లాంటి సమయం ఇప్పుడు ఎదురైందని, దేశంలోని ప్రతి వ్యవస్థనూ బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ తమ ఆధీనంలోకి తీసుకొని చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. కొద్దిమంది వ్యాపార వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దేశ ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణమవు తోందని ఆమె అన్నారు. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని ≫2

## 3వేల చిన్న ఆలయాల అభివృద్ధికి చర్యలు

### - డిప్యూటీ సిఎం సత్యనారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవస్థానాల్లో అన్న ప్రసాదం, దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన దేవస్థానాల్లో టెండర్లు మూడు స్థాయిల్లో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేసామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు. ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ≫2

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

## సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

### స్కూలు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి: సిం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం. 'జగనన్న గోరుముద్ద' పథకం అమలులో పలు మార్పులు తీసుకుని వచ్చింది. విద్యార్థులో ఆరోగ్య సమస్యలు లేకుండా ముఖ్యంగా రక్తహీనత లేకుండా గోరుముద్దలో ఆహారాన్ని అందిస్తోంది. ఎప్పటి మాదిరిగానే కోడిగుడ్డుతో పాటుగా రాగిజావ (మాల్ట్)ను వారంలో మధ్యరోజుల్లో అందిస్తోంది. దీని వలన విద్యార్ధులో రక్తహీన సమస్యను పరిష్కరించే అవకాశం చిక్కుతుంది. గోరుముద్ద కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత శ్రద్ధపెడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించే దిశలో చర్యలను అమలులోకి తీసుకుని వచ్చారు. రాగి జావను విధిగా విద్యార్థులకు అందించే చర్యలు అమలులోకి తీసుకుని ≫2



## గ్రూపు-2, 3 నియామకాల్లో

# కొత్త నిబంధనలు

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమిషన్(ఎపిపిఎస్సీ) నిర్వహించే గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామక ప్రక్రియలో పలు మార్పులును చేసారు. గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామకానికి ఇకపై కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్టు (సిపిటి) సర్టిఫికేట్ తప్పని సరి చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎపిపిఎస్సీ, ఏపీ సాంకేతిక విద్యామండలి నిర్వహించే సిపిటి పాస్ సర్టిఫికేట్ లేకుండా గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల సర్వీసుల్లో నియామకానికి అవకాశం లేదంటూ అడహక్ నిబంధనలు జారీ చేసారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా గ్రూపు-2, గ్రూపు-2 ఉద్యోగాలకు నియమితులయ్యే వారంతా సిపిటి పాస్ కావాల్సిందేనని స్పష్టం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసారు. వంద మార్కులకుగాను సిపిటి నిర్వహించనున్నట్లు సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 100 మార్కులకు నిర్వహించే ఈ పరీక్షల్లో ఎస్‌సి,ఎస్‌టీ,దివ్యాంగ అభ్యర్థులు 30 మార్కులు,బీసీలు 35 మార్కులు,ఓసీలు 40 మార్కులు సాధించాల్సి ఉంటుంది. కంప్యూటర్ డిజిటల్ పరికరాలు,ఆపరేటింగ్ సిస్టమ్స్,విండోస్, ఇంటర్నెట్ తదితరంశాల్లో పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. గ్రూపు-1 ఉద్యోగాలకు ఈ తాత్కాలిక నిబంధనలు వర్తించవంటూ ఉత్తర్వుల్లో స్పష్టీకరించారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (Petrol 1.0L & 1.2L - all variants except AGS). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 28th February 2023.



రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన జస్టిస్ అబ్దుల్ నజీర్

# రాష్ట్రపతి ముర్ముతో కొత్త గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును శనివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శనివారం గవర్నర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన క్రమంలో మర్యాదపూర్వకంగా పలువురు ప్రముఖలతో గవర్నర్ సమావేశం అవుతున్నారు. ఈ మేరకు ఈ రోజు మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో గవర్నర్ నజీర్ సమావేశమయ్యారు.తనకు కీలక గవర్నర్ బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలను తెలిపారు. సాయంత్రం 6.15 గంటలకు ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్‌తో నజీర్ సమావేశమయ్యారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నిన్న బాధ్యతలు స్వీకరించారు, ఆయనతో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను కలుస్తున్నారు


# ఎపి గవర్నర్ కావడంగర్వంగా ఉంది..

≫సందేశం ప్రకటనగా వెలువడింది. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతిని అనేక విధాలుగా పంచుకునే కర్ణాటక రాష్ట్ర నుంచి తాను వచ్చానని పేర్కొన్నారు.భౌగోళికంగా కుడా దాదాపు రెండు రాష్ట్రాలు కలిసుంటాయ.రెండు రాష్ట్రాల్లోని ప్రజలకు ప్రధాన వృత్తి వ్యవసాయమేనన్నారు.పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరగడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనే ప్రజల చిరకాల వాంఛ నేరవేరింది.ఆంగ్లేయుల కబందహస్తాల నుంచి దేశ విముక్తి కోసం స్వాతంత్ర్య సమరంలోను మహిత్మాగాంధీ పిలుపును అందుకుని అహింస,సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాల్లో ఆంధ్ర ప్రజలు కీలక భూమిక పోషించారన్నారు. మతం, కులం, ప్రాంతం, రాజకీయాలకతీతంగ ప్రజలందరికి సమాన అవకాశాలు కల్పించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిసి సంతోషమేసిందన్నారు.యువ ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానానికి వెళుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాల కింద రూ.1,82లక్షల కోట్లను అర్హులైన లబ్దిదారులకు నగదు బదిలీ ద్వారా నేరుగా ఇచ్చిందని తనకు సమాచారం అందిందన్నారు.పాలనా వికేంద్రీకరలో భాగంగా తీసుకుని వచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ సంక్షేమ పథకాలను లబ్దిదారుల గుమ్మం ముందుకు చేరుస్తోందని తెలిసింది. గవర్నర్‌గా తన బాధ్యతలు నిర్వర్తించడంలో రాష్ట్ర ప్రజలందరు సహకారం అందివ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరికి ధన్యవాదాలు అని తన సందేశం ముగింపులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

≫వచ్చారు.ఈ పథకంపై వచ్చే ప్రతి విమర్శను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు అందించారు. చిన్నారులకు అత్యంత శక్తివంతమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిఎం జగన్ ఇప్పటికే అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్ధులకు ప్రతి రోజు అన్ని రకాల కూరగాయలు,పౌష్టిక విలువలతో కూడిన సాంబారు/ పులుసు కూరలను అందించాలనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది.కార్యచరణకు రానున్న ఈ పథకానికి తోడుగా విద్యార్ధులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ఇక రాష్ట్రంలో గోరుముద్దకింద విద్యార్ధులకు వారంలో ఆరురోజులపాటు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను అందజేస్తున్నారు.ఈ గుడ్లను ఆయా పాఠశాలలకు 10రోజులకు ఒక పర్యాయం అందజేస్తున్నారు. దీంతో గుడ్లు ఎక్కువరోజులు నిల్వ ఉండటం వలన, వాటిని భద్రపరిచే చర్యలు లేకపోవడంతో కుళ్లిపోతున్నాయనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఘటనలపై సీఎం జగన్ తీవ్ర అసహనం ప్రకటించారు. గోరుముద్దలో నాణ్యత లేకపోతే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.దీంతో సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏ వారానికి ఆ వారం గుడ్లు కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.అందుకు అనుగుణంగా వారానికొక సారి గుడ్లు సరఫరా చేయాలని అధికారులు కోడిగుడ్ల సప్లయిదారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రతి వారం వచ్చే గుడ్లకు నాలుగు రంగుల స్టాంప్ వేస్తారు.గుడ్ల సరఫరాలో అక్రమాలకు తావులేకుండా, మొదటి వారం నీలం,రెండో వారం గులాబీ,మూడో వారం ఆకుపచ్చ, నాలుగవవారం వంగపువ్వురంగులతో గుడ్లపై స్టాంపింగ్‌చేయనున్నారు.

దీంతో పాటుగా మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రుల కమిటీలు, గ్రామ/వార్డు సచివాలయ సంక్షేమ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కోడి గుడ్ల సరఫరాకు అనుమతి పొందిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజు, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు,స్టాంపింగ్ లేని గుడ్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్న నిబంధన విధించారు.ఇదే సందర్భంలో సంక్షేమ హాస్టళ్ళకు కొత్తరూపు, సమగ్రకార్యచరణకు సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంక్షేమ హాస్టళ్లపై తాను స్వయంగా పరిశీలన చేయించానన్నారు.వీటి నిర్వహణ ప్రస్తుత స్థితిగతులపై తన దగ్గర మంచి ఫీడ్‌బ్యాక్ ఉందన్నారు.అక్కడి పరిస్థితుల్లో మార్పుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటిలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటుగా మంచి నాణ్యతత్తో కూడిన ఆహారం అందాల్సివుందన్నారు. హాస్టల్ల అభివృద్ధి పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. ఏ మాత్రం హాస్టళ్ళ పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్ధులున్నారని అధికారులు ఇచ్చిన నివేదికలే చెబుతున్నాయని సీఎం జగన్ ప్రస్తావించారు.వీటిలో. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయన్నారు.భవనాలు లేని హాస్టళ్ళకు శాశ్వత భవనాలతో పాటుగా నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఇప్పుడున్న హాస్టళ్ళ రూపురేఖలు మార్చాలని సీఎం జగన్ ఆదేశించారు.సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు.బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.బిసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హాస్టల్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్ళను అభివృద్ధి చేయాలనుకుంటుంది.ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితులను విద్యా.సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ ,చేస్తున్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారులను ఆదేశించారు. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్ళకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు.అక్కడ మంచి వాతావరణం,మంచినీటి వసతి,టాయిలెట్స్,మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏదిచెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.విద్యార్దులు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు.పూర్తి బాధ్యతతో హాస్టళ్ల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.



శనివారం రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

≫ అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని, అందరి కలల సాకారం కోసం పని చేస్తుందని సోనియా అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని బిజెపి దేశంలో విద్వేషాగ్నిని రగిలిస్తోందని ఆమెఆరోపించారు. రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని ఆమె విమర్శించారు. ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించే లక్ష్యంతో పని చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సోనియాగాంధీ పిలుపునిచ్చారు.

**క్రియాశీలక రాజకీయాలకు గుడ్‌బై కాదు: ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా**

కాంగ్రెస్ ప్లీనరీలో మాట్లాడుతూ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ శ్రేణుల్ని గందరగోళానికి గురి చేయడంతో వివరణ ఇచ్చేందుకు ఆ పార్టీ నేతలు యత్నించారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం ఎంతో సంతోషంగా ఉన్నదన్న సోనియా వ్యాఖ్యల అర్థం క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికి సంబంధించి కాదని ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారని సెల్జా పేర్కొన్నారు. ప్లీనరీలో సోనియా తన ప్రసంగంలో రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర గురించి ప్రస్తావించినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

శనివారం జరిగిన ప్లీనరీలో సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ సాధించిన విజయాలపై ఓ వీడియోను ప్రదర్శించారు. 1998లో సోనియా పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిననాటి నుంచి పార్టీలో జరిగిన కీలక మార్పుల గురించి కూడా అందులో ప్రస్తావించారు. ఆ వీడియో చూసిన తర్వాత సోనియా మాట్లాడుత్తూ..'ఈ వీడియోను చూస్తే నేను ఎంత ముసలిదాన్ని అయిపోయానో అర్థమవుతోంది. అందుకే మల్లికార్జునఖర్గే నేతృత్వంలో యువత ముందుకు రావాలి' అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షస్థానాన్ని చేపట్టిన ఖర్గేను ఆమె అభి నందించారు. సోనియాగాంధీ 1998 నుంచి 2017 వరకు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేశారు. ఆ తర్వాత ఆ బాధ్యతలను తన తనయుడు రాహుల్‌గాంధీకి అప్పగించారు. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆశించిన స్థానాలు రాకపోవడంతో అధ్యక్షపదవికి రాహుల్ రాజీనామా చేశారు. దాంతో, మరోసారి తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా బాధ్యతలు చేపట్టాల్సివచ్చింది. గతేడాది కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో తన కుటుంబసభ్యులను పోటీ చేయకుండా సోనియా సూచించారు. దాంతో, సోనియాకు అనుకూలమైన వ్యక్తిగా పేరున్న ఖర్గే అధ్యక్ష స్థానానికి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:25/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 259479
2nd Prize Rs.7000/- 93620
3rd Prize Rs.3500/-
07876 09142 15799 18627 25860
38684 48268 52475 77108 86320
4th Prize Rs.200/-
0087 0170 1322 3441 4952 6537 7105
8664 8728 8993
5th Prize Rs.100/-
0987 1313 1636 3688 4961 6194 6539
7352 8857 9100
6th Prize Rs.50/-
0090 1625 2789 5196 6769 7856 9394
0156 1642 3054 5210 6829 7959 9430
0197 1718 3146 5325 6875 7971 9518
0334 1752 3161 5335 6895 8002 9579
0398 1801 3565 5537 7088 8065 9598
0506 1870 3578 5559 7146 8271 9659
0835 1931 3993 5563 7282 8420 9735
0836 1935 4463 5752 7333 8469 9746
0907 1968 4563 5842 7398 8488 9971
0920 1978 4865 5889 7514 8523 9980
1074 2244 4882 5985 7534 8740
1096 2269 4965 6167 7631 8832
1324 2312 4992 6258 7748 9041
1453 2362 5035 6553 7821 9253
1498 2630 5107 6568 7828 9319

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 375342
2nd Prize Rs.7000/- 37543
3rd Prize Rs.3500/-
20692 29809 32057 40672 65617
66657 73897 74225 83770 94974
4th Prize Rs.200/-
1657 2062 4436 4876 5343 6218 6466
7002 8391 9792
5th Prize Rs.100/-
1930 2335 4811 6896 7075 7877 8088
8308 8816 9784
6th Prize Rs.50/-
0134 1890 2991 4048 5799 7114 8878
0191 1919 3043 4230 5859 7250 9010
0203 1983 3137 4351 5887 7273 9111
0238 2071 3155 4484 6371 7671 9150
1265 2175 3183 4583 6390 7922 9492
1330 2221 3199 4633 6471 8013 9598
1488 2386 3285 4642 6577 8229 9604
1562 2481 3312 4701 6581 8300 9764
1611 2608 3540 4787 6651 8375 9808
1683 2625 3543 4882 6691 8568 9811
1716 2704 3704 4883 6791 8624
1787 2741 3821 4901 6833 8626
1792 2810 3918 5080 6880 8681
1814 2847 3932 5118 6978 8740
1859 2911 4030 5483 7050 8859

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:25/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 625457
2nd Prize Rs.7000/- 36782
3rd Prize Rs.3500/-
36358 42881 48150 52429 54670
64368 68573 81782 82987 96062
4th Prize Rs.200/-
0699 1943 2912 3320 5057 5911 5994
6747 8617 8958
5th Prize Rs.100/-
0476 0983 1025 1208 1368 1922 2414
2701 3815 4623
6th Prize Rs.50/-
0347 2042 3555 4807 6618 8072 9369
0406 2139 3601 5160 7038 8076 9447
0525 2162 3651 5228 7077 8240 9480
0966 2315 3667 5335 7099 8253 9529
1131 2445 3774 5581 7105 8283 9589
1168 2527 4173 5585 7134 8286 9663
1231 2574 4337 5676 7158 8541 9681
1244 2603 4360 5819 7168 8684 9746
1292 3058 4434 5902 7352 8689 9861
1439 3102 4486 6206 7453 8868 9978
1495 3111 4536 6220 7630 8877
1547 3166 4635 6409 7636 8926
1832 3245 4649 6431 7673 8930
1940 3270 4683 6513 7926 9008
2033 3503 4727 6560 7928 9022

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 689724
2nd Prize Rs.7000/- 11710
3rd Prize Rs.3500/-
05939 08402 14613 36845 50311
74027 81456 83624 93277 99120
4th Prize Rs.200/-
0517 1553 3208 3340 4652 4823 6726
7132 8009 8666
5th Prize Rs.100/-
0409 0699 1051 1848 3052 3082 3968
5253 7902 9687
6th Prize Rs.50/-
0034 1101 3139 5173 6619 7527 9125
0051 1393 3382 5280 6659 7691 9168
0136 1480 3387 5693 6682 7756 9258
0183 1741 3597 5720 6766 7829 9312
0222 1836 3779 5988 6902 7834 9351
0260 1897 3866 6081 7052 7846 9597
0267 2074 4028 6192 7066 8047 9700
0299 2107 4332 6270 7078 8323 9737
0476 2488 4374 6288 7142 8382 9822
0602 2498 4535 6415 7143 8463 9882
0618 2550 4594 6432 7220 8681
0678 2669 4809 6435 7309 8717
0716 2807 4898 6461 7382 8927
0858 3057 5006 6543 7384 9002
0861 3089 5113 6560 7506 9111

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:25/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 426598
2nd Prize Rs.7000/- 72441
3rd Prize Rs.3500/-
07824 20784 32341 41794 45404
73728 90045 90158 92189 99613
4th Prize Rs.200/-
0942 1541 2102 2885 3473 4484 6372
8707 9773 9979
5th Prize Rs.100/-
0560 0574 0830 1946 3452 4019 4316
5177 5695 7927
6th Prize Rs.50/-
0044 2825 3988 6031 6718 7729 8971
0471 2836 4056 6034 6911 7769 9033
0604 3114 4077 6155 6919 7804 9077
0803 3127 4250 6209 6988 7975 9102
1017 3154 4492 6269 7053 8076 9128
1104 3201 4752 6295 7187 8096 9207
1297 3345 4770 6307 7196 8100 9388
1518 3358 4915 6369 7243 8150 9390
1694 3382 5087 6376 7327 8230 9787
2010 3615 5402 6411 7417 8320 9801
2267 3724 5449 6493 7562 8425
2298 3788 5523 6525 7563 8561
2329 3791 5701 6551 7636 8744
2351 3811 5707 6689 7694 8857
2773 3964 5975 6693 7705 8907

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 867163
2nd Prize Rs.7000/- 45434
3rd Prize Rs.3500/-
05049 37294 48060 73354 80438
85966 89466 96653 97174 98305
4th Prize Rs.200/-
0884 2314 2906 2965 5317 5472 6993
8024 8803 8832
5th Prize Rs.100/-
1265 1552 3610 4167 4823 5733 8421
8604 8663 9985
6th Prize Rs.50/-
0103 1387 2757 4007 5414 6889 8329
0122 1540 2799 4015 5418 6916 8513
0246 1565 2805 4090 5444 6920 8872
0312 1619 2814 4157 5696 7097 8938
0372 1710 2843 4184 5779 7141 8978
0473 1750 2845 4263 5805 7406 9224
0494 1788 2868 4409 6085 7499 9555
0812 1799 3018 4568 6094 7504 9574
0829 1868 3251 4648 6100 7549 9864
0930 1961 3316 4747 6203 7751 9959
0944 2083 3322 4972 6205 7824
0982 2430 3523 5042 6219 8031
1130 2445 3618 5186 6373 8210
1131 2612 3627 5204 6423 8228
1165 2711 3724 5383 6627 8294

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:25/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 311149
2nd Prize Rs.7000/- 09187
3rd Prize Rs.3500/-
08412 09106 14726 18066 43502
47575 60838 73166 73915 86637
4th Prize Rs.200/-
1665 1738 2157 2312 2377 2973 6355
7505 8337 9459
5th Prize Rs.100/-
2955 3311 5112 5598 5946 6301 8349
9135 9738 9943
6th Prize Rs.50/-
0207 1089 2901 4087 5605 7134 9122
0323 1173 2924 4103 5638 7188 9141
0417 1282 2974 4158 5758 7349 9314
0435 1327 3238 4251 5983 7371 9399
0632 1353 3357 4261 6043 7396 9451
0657 1433 3409 4362 6088 7568 9466
0726 1472 3487 4368 6097 7748 9679
0771 1607 3591 4443 6335 7889 9684
0781 1810 3610 4446 6364 8390 9842
0792 2165 3612 4563 6460 8593 9851
0797 2216 3628 4643 6627 8620
0847 2444 3773 5014 6894 8628
0883 2527 3803 5172 6946 8824
0899 2649 3820 5465 6994 9004
1087 2788 3983 5491 7096 9015

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 499980
2nd Prize Rs.7000/- 60058
3rd Prize Rs.3500/-
02837 14811 33542 38185 58279
60817 64884 71025 79503 80709
4th Prize Rs.200/-
3668 4396 5130 5988 6379 6452 6493
7142 7695 8082
5th Prize Rs.100/-
0714 2290 2963 3478 4660 5481 6974
7664 9664 9931
6th Prize Rs.50/-
0020 1319 2765 3794 4817 6656 8460
0176 1357 2823 3838 4983 6714 8480
0253 1375 2909 4053 5049 6743 8603
0528 1482 3258 4112 5200 6762 8985
0562 1513 3270 4268 5250 6766 9112
0603 1538 3274 4337 5335 6774 9295
0609 1701 3318 4425 5512 6870 9447
0800 1786 3386 4497 5523 6904 9488
0829 1861 3475 4546 5609 7172 9866
0853 1888 3500 4552 5616 7368 9922
0968 2056 3577 4577 5754 7559
0985 2078 3711 4579 5927 7565
1108 2214 3744 4596 6019 7711
1113 2224 3745 4661 6474 7747
1169 2504 3763 4758 6626 7765

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:25/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 752371
2nd Prize Rs.7000/- 26135
3rd Prize Rs.3500/-
02207 05344 12524 15371 35437
55630 66727 75201 98132 99060
4th Prize Rs.200/-
0361 0372 1846 2146 2983 6042 6822
8857 9616 9753
5th Prize Rs.100/-
0434 0644 0757 0805 5087 5119 6448
7646 8161 9932
6th Prize Rs.50/-
0015 1230 2985 4886 6281 7952 9180
0032 1348 3043 4892 6285 8018 9200
0116 1682 3158 4914 6376 8338 9349
0154 1769 3188 5066 6589 8377 9374
0205 1853 3381 5234 6613 8403 9407
0247 1905 3432 5268 6677 8506 9664
0309 2044 3561 5285 6758 8602 9849
0412 2106 3754 5400 6834 8654 9865
0653 2219 3828 5496 6908 8679 9911
0765 2294 4047 5658 7186 8780 9966
0769 2473 4310 5783 7314 8787
0844 2554 4351 5896 7386 8831
0931 2580 4416 6034 7650 8977
1138 2803 4566 6097 7711 8979
1159 2928 4830 6173 7906 9046

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 145589
2nd Prize Rs.7000/- 68636
3rd Prize Rs.3500/-
09097 11190 20777 54114 63158
70460 77753 79479 92475 98114
4th Prize Rs.200/-
0087 1906 3330 3810 6336 6627 8052
8065 9050 9718
5th Prize Rs.100/-
1529 2714 2892 3103 4265 5278 5948
8010 8222 9241
6th Prize Rs.50/-
0004 1794 4055 5672 7154 7927 8941
0111 2318 4272 5813 7240 7972 9131
0236 2604 4329 5915 7339 8079 9146
0264 2633 4418 6018 7396 8125 9160
0406 2684 4518 6321 7421 8303 9257
0741 2698 4791 6322 7423 8353 9260
0899 2765 5067 6327 7492 8385 9373
0907 3148 5085 6380 7515 8469 9386
1208 3270 5148 6506 7532 8569 9749
1310 3376 5149 6876 7620 8606 9915
1478 3431 5216 6929 7653 8718
1534 3475 5360 6937 7701 8724
1657 3647 5489 6990 7756 8735
1687 3826 5612 7018 7776 8788
1793 4013 5621 7041 7854 8853

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:25/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 971711
2nd Prize Rs.7000/- 93239
3rd Prize Rs.3500/-
14515 25728 36349 47800 58417
69150 71206 71951 82290 82718
4th Prize Rs.200/-
2074 2823 3731 4449 5142 5680 7333
7793 7941 8579
5th Prize Rs.100/-
0572 0982 1400 3918 4564 7795 8824
9227 9463 9806
6th Prize Rs.50/-
0079 0956 2623 4228 5645 7676 9280
0093 1128 2722 4271 5757 7777 9301
0100 1138 2747 4318 5900 7839 9467
0157 1194 3198 4327 6027 7889 9511
0268 1335 3296 4434 6164 7909 9577
0286 1377 3413 4789 6202 7917 9676
0525 1433 3586 4852 6259 7958 9712
0551 1672 3591 4973 6340 8256 9816
0588 1760 3756 4983 6539 8297 9971
0627 2006 3865 5305 6680 8432 9977
0713 2180 4043 5314 6840 8521
0738 2210 4141 5342 6974 8534
0770 2237 4207 5390 7259 8884
0772 2280 4218 5517 7382 8929
0932 2565 4222 5587 7398 8940

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 513314
2nd Prize Rs.7000/- 46983
3rd Prize Rs.3500/-
13996 24448 35270 46361 57768
68344 68854 79374 81419 92634
4th Prize Rs.200/-
2261 3999 4853 5158 6577 6606 6934
9288 9395 9979
5th Prize Rs.100/-
1274 1868 3012 3408 3938 4917 7999
8242 9159 9461
6th Prize Rs.50/-
0218 2073 4458 5412 6943 8395 9405
0229 2181 4480 5610 6954 8437 9511
0346 2493 4587 5731 7101 8449 9656
0521 2500 4589 5869 7128 8477 9743
0561 2595 4667 5955 7140 8638 9749
0811 2754 4848 6041 7152 8786 9796
0861 2771 4868 6042 7487 8800 9879
1085 2973 4892 6230 7506 8836 9889
1113 3257 4895 6334 7649 8862 9906
1167 3293 4971 6349 7821 8937 9994
1304 3570 5183 6402 7873 8999
1434 3767 5292 6589 7985 9144
1697 4200 5308 6712 8093 9180
1733 4363 5358 6806 8212 9249
1846 4418 5405 6838 8345 9303

# శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్

**శ్రీశైలం ప్రాజెక్టు, ఫిబ్రవరి25 , ప్రభాతవార్త:** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంకు శనివారంనాడు రాత్రి 7 గంటలకు భారతదేశ సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై.చంద్రచూడ్,ఆయన సతిమణి కల్పనాదాస్ వార్లు శ్రీశైలం మల్లన్న దర్శనార్ధం చేరుకున్నారు.ఈక్రమంలో ప్రదాన న్యాయమూర్తి దంపతులకు దేవస్థానం భ్రమరాంబ అతిథి గృహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి,ఏపి రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, తెలంగాణా రాష్ట్ర రిజిస్ట్రార్ జనరల్ కె.సుజన,ఏపి దేవదాయశాఖ కమీషనర్ యం.హరిజవహర్‌లాల్,ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి,కర్నూలు ఎన్.శ్రీనివాసరావు,నంధ్యాల జిల్లా కలేక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్,జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి,జాయింట్ కలేక్టర్ టి.నిశాంతి,మండలి ఆధ్యక్షులు చక్రపాణిరెడ్డి,దేవస్థానం కార్యనిర్వహణాదాకారి ఎస్.లవన్నలు ఘనంగా పప్పుగచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.అదే విధంగా ప్రదాన న్యాయమూర్తి వెంట సుప్రింకోర్టు జడ్జి పిఎస్.నరసింహ ఆయన సతిమణి సత్యప్రభకు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# ఆలయాల అభివృద్ధికి చర్యలు

≫ ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు. డిజి స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు.వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షల అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్దరణ స్దితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# దాచేపల్లిలో దారుణహత్య

## గొడ్డలితో ముక్కలుగా నరికి దహనం

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తనకు అడ్డువస్తున్నాడనే అక్రోశంతో మానవతా విలువలను మంటగలిపి అతి కిరాతకంగా గరికపాటి కోటేశ్వరరావు (45)ను ముక్కలు ముక్కలుగా నరికి ఆనవాళ్లు లేకుండా మిర్చి తోటలో పెట్రోల్ పోసి దహనం చేసిన సంఘటన దాచేపల్లి ఏపి మోడల్ స్కూల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో వాటర్ సప్లయ్ ప్లంబర్‌గా గరికపాటి కోటేశ్వరావు పనిచేస్తున్నాడు,అదే కార్యాలయంలో బొంబోతుల సైదులు వాటర్ సప్లై మెన్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడని, కోటేశ్వరరావు తనకు అడ్డు వస్తున్నాడని అడ్డు తొలగించుకొనేందుకు పథకం ప్రకారం రెండు సంవత్సరాల నుండి పలకని సైదులు కోటేశ్వరరావుకి ఫోన్ చేయడం సమయానికి ఇంటికి వస్తానని రాకపోవడంతో కోటేశ్వరరావుకి ఫోన్ చేయగా స్విచ్చాఫ్ రావడంతో బొంబోతుల సైదులుకు ఫోన్ చేయగా స్విచ్చాఫ్ రావడంతో అనుమానంతో కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు వెతుకలాట ప్రారంభించారు.ఏపి మోడల్ స్కూల్ వద్ద భారీ మంటలు రావడంతో అటుగా వెళుతుండగా వారికి సైదులు సైదులు కుమారుడు ఎదురవ్వగా కోటేశ్వరరావు గురించి అడిగారు. అయితే తమకేం తెలియదు అని సమాధానం ఇవ్వడంతో మంటలు వస్తున్న పొలంలోకి వెళ్లగా అప్పటికే 80శాతం ముక్కలు ముక్కలుగా కాలిన శరీర భాగాలు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సైదులును,అతని కుమారుని మరొకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతుని బంధువులు, బిసి సంఘాలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ హంతకుడికి కఠిన శిక్ష పడాలంటూ అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.రాస్తారోకో చేస్తున్న బిసి సంఘ నాయకులతో మాట్లాడి మృతునికుటుంబానికి న్యాయం చేస్తామని హంతకునికి కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బిసి సంఘీయులు,మృతుని బంధువులు రాస్తారోకోను విరమించారు.

## వారం - వర్జ్యం

**26-2-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
సప్తమి తె.04-46; భరణి ఉ.08-11
వర్జ్యం రా.08-33 ల 10-11
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** సంతానం గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. సంతోషంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రతికూలతలు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు ఉంటాయి.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. బంధువులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** వ్యాపారులకు లాభదాయకం. పుణ్యకార్యాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మందుబాబుల్ని తాకట్టుపెట్టి అప్పుతెచ్చిన జగన్

## ఐదేళ్లలో ఐదువేల కోట్లు ఇసుకద్వారా ఆర్జిస్తున్నారు

## తిరుపతి యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్



**తిరుపతి,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవ్సరాలలో భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోల్పోయారని, జగన్ రెడ్డి పాలనలో బంగారు దొరుకుతుందేమో గానీ ఇసుక దొరకదని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక అక్రమరవాణా ద్వారా జగన్‌రెడ్డి 3కోట్లు సంపాదిస్తున్నారని, ఏడాదికి వెయ్యికోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు.
ఇసుకద్వారానే వైఎస్సార్సీ నేతలు కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వెయ్యిరూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ పాలనలో 5వేలు చేరిందన్నారు. సిమెంట్ ధరలు 60శాతం పెరిగాయని, సిమెంట్ బస్తాకు జగన్‌కివాటా వెళుతుందని ఆరోపించారు. యువగళంపాదయాత్ర శిబిరంలో శనివారం ఉదయం భవననిర్మాణ కార్మికులతో టిడిపి యువనేత నారాలోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఎక్కువ ఇబ్బంది పడింది భవన నిర్మాణ కార్మికులేనని అన్నారు. అద్భుతమైన ఇసుక విధానం తీసుకువస్తానని 60మంది భవన నిర్మాణ కార్మికులను జగన్ చంపేశాడని ఘాటువిమర్శలు చేశారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుద్వారా సేకరించిన సెస్ నిధులు కూడా జగన్ ప్రభుత్వం సుమారుగా వెయ్యికోట్లు రూపాయలు పక్కదారి పట్టించారని ఆరోపించారు. కార్మికుల ఆడపిల్లలకు పెళ్లయితే ఒక్కొక్కరికి 20వేల రూపాయలు లెక్కన బోర్డు అందించే పెళ్లికానుక రద్దుచేశారని మండిపడ్డారు. కార్మికులకు 5లక్షల రూపాయలు బీమా రద్దుచేశారని, ప్రమాదంలో గాయపడి, వికలాంగులుగా మిగిలిన వారికిచ్చే 5లక్షలు ఆర్థిక సాయం రద్దుచేశాడన్నారు. కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నీ జగన్‌రద్దుచేశాడన్నారు. కార్మికమంత్రి జయరామ్ ఎప్పుడైనా కార్మికుల సమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు.
నన్ను బూతులు తిట్టడం తప్ప మంత్రులు పీకింది ఏంటని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే మెరుగైన ఇసుక పాలసీని తీసుకువస్తామని, తక్కువధరకే ఇసుక అందిస్తామన్నారు. కోవిడ్ సమయంలో 10వేల రూపాయలు ఇస్తామని, జగన్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికులను మోసం చేశారన్నారు. చివరకు మందుబాబుల్ని తాకట్టుపెట్టి జగన్ అప్పులు తెచ్చుకున్న ఘనుడని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కార్మికుల సంక్షేమానికి పెద్దఎత్తున నిధులు ఏర్పాటు చేస్తామని, అన్నాక్యాంటీన్లు తెరచి నాణ్యమైన భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతికి ఇద్దరు ఎమ్మెల్యేలని, ఒకరు కరుణాకర్‌రెడ్డి, మరొకరు అభినయ్‌రెడ్డి అని లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
ఇళ్ల నిర్మాణాలకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు అనుమతులు ఇవ్వాలంటే లక్ష రూపాయల నుంచి 5లక్ష రూపాయలు వసూలుచేస్తున్నాని, ఈ డబ్బంతా సాయంత్రానికి అభినయ్‌రెడ్డికి చేరుతుందన్నారు. ఇళ్లలో బోరు వేయాలన్నా లక్షరూపాయలు పంపాల్సిందేనని, ఇలా అనుమతుల పేరున అభినయ్‌రెడ్డి 500 కోట్లు రూపాయలు దోచుకున్నారని లోకేష్ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి గంజాయిపై వ్యతిరేకంగా పోరాతున్నానని పైకి బిల్డప్‌ఇస్తున్నారని, ఆకస్మిక తనిఖీలంటూ రోడ్డుపైకి వచ్చి హడావిడి చేస్తున్నారన్నారు. నగరంలో డ్రగ్స్,గంజాయి ఇంతగా పెరిగే యువత పెడదోవ పట్టడానికి కారణమైంది ఈ ఎమ్మెల్యే కుమారుడా? కాదా అని దీనిపై విచారణ చేస్తే కరుణాకర్‌రెడ్డి కుమారుడే దోషి అని తెలుతుందన్నారు.
ఇంకా పలు ఆరోపణలు గుప్పించారు. అంతకుముందు భవననిర్మాణ కార్మికులు తమ సమస్యలు, భవనాల పనులు లేకపోవడంతో జీవనం కోల్పోయామని, తినడానికి తిండి లేకుండా ఉందని, కనీసం గుర్తింపుకార్డులుఇవ్వడంలేదని, బీమా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీనివాససేతు అందుబాటులోకి తేవాలి

## పాదచారులకు వీలుగా పేవ్‌మెంట్ నిర్మించాలి :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగరంలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు మూడవదశ పనులను మార్చి 15లోపు పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పనులు ఇప్పటికే 89శాతం దాదాపు పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరగా చేపట్టాలన్నారు. రేణిగుంట రోడ్డు, తిరుచానూరు మార్గంలో జరుగుతున్న శ్రీనివాససేతు పనులను శనివారం ఇఒ ధర్మారెడ్డి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్‌ఎసి ఎఒ బాలాజీ, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమఅంజలి, ఎస్ఇ మోహన్‌తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాససేతు మూడవదశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 6 స్టీల్ గర్డర్‌లను రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 15లోపు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 15లోపు శ్రీనివాససేతు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చూడాలన్నారు. పాదచారులు నడిచేందుకు వీలుగా ఫేవ్‌మెంట్లు, కాలువలను పూర్తిచేయాలన్నారు. శ్రీవారి భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు వీలుగా తిరుపతినగరంలో నిర్మాణంలో 'శ్రీనివాససేతు' రెండుదశలు యాత్రికులకు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. మూడవ దశ పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు ఉండవన్నారు.

# వివేకా హత్యకేసులో వాస్తవాలతో వైఎస్సార్సీలో గుబులు

## టిడిపి కార్యాలయాలపైదాడులు ఎంతవరకు సమంజసం: మాజీమంత్రి యనమల

**తిరుపతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి, కాంగ్రెస్ నాయకుడు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వాస్తవాలు వెలుగులోకి వస్తుండటంతో వైఎస్సార్సీ నాయకులు గుబులు పట్టుకుందని, ఏ సమయంలో ఏమి జరుగుతుందో, ఎవరిని ప్రశ్నిస్తారోనని భయంతో ప్రతిపక్షాలపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని టిడిపి మాజీ మంత్రి,పొలిట్‌బ్యూరోసభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. సిబిఐ విచారణ సాగుతుండటంతో వైఎస్సార్సీ భయంతో ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ దుర్మార్గపు పరిపాలనకు చరమగీతం పలకబోతున్నామని అన్నారు.లోకేష్ పాదయాత్రకు వైఎస్సార్సీ నాయకులు, వారి అండచూసుకుని పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ధర్మమేనా అని ప్రశ్నించారు. భారతదేశంలో జన్మించిన ప్రతి వ్యక్తి ఎవరైనా సరే పాదయాత్ర చేయవచ్చని, మానవహక్కులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఖ్యనాయకులపై సిబిఐ విచారణ చేస్తుండటంతో, ఫ్రస్టేషన్‌తో దాన్ని పక్కదారిపట్టించడానికి టిడిపి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. వివేకా హత్యలో అవినాష్ దొరికిపోయిన దొంగ అని ఆరోపించారు.
సంక్షేమ పథకాలు అమలుచూసి టిడిపి ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని వైఎస్సార్సీ మంత్రులు, నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందన్నారు. వైఎస్సార్సీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలుచేసినా 2024లో టిడిపి గెలుస్తుందని, ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని యనమల జోస్యం చెప్పారు.

# టిటిడిని వ్యాపార కేంద్రంగా మార్చేశారు!

## దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారు : మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ



**తిరుపతి, ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని వైఎస్సార్సీ నాయకులు,టిటిడి అధికారులు వ్యాపారకేంద్రంగా మార్చేశారని టిడిపి ఎమ్మెల్యే, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ ఆరోపించారు. దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారని మండిపడ్డారు. తిరుమల పవిత్రతను వైఎస్సార్సీ నాయకులు దెబ్బతీశారని, ఇష్టానుసారంగా దర్శన టిక్కెట్లు ధరలు పెంచేశారన్నారు. శ్రీవాణి దర్శన టిక్కెట్లుపై భార్యాభర్తలు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లాలంటే 20వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తోందన్నారు. తిరుమల దేవుడంటే జగన్‌కు నమ్మకం లేదని, ముఖ్యమంత్రి అయిన తరువాత కుటుంబసమేతంగా ఏ రోజు అయినా దర్శనానికి వచ్చావా?స్వామివారికి పట్టువస్త్రాలు కుటుంబ సమేతంగా బహుకరించావా అంటూ ప్రశ్నించారు. స్వామివారి ప్రతిష్టకు భంగం కలిగించేలా వైఎస్సార్సీ నాయకుల తీరు తయారైందన్నారు. తిరుమలలో శ్రీవెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్ ఏమైందో విజయసాయి రెడ్డి చెప్పాలని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు వైసిపి నాయకులు మాట్లాడిన మాటలకు ఇప్పుడు కట్టుబడి ఉన్నారా అని బోండా ఉమ డిమాండ్‌చేశారు. గతంలో బోర్డు సభ్యుడిగా తాను ఉన్నపుడు భక్తులకు ఇబ్బంది పెట్టేలా వ్యవహరించలేదని, దోచుకోవడమే పనిగా వైఎస్సార్సీ పెట్టుకుందన్నారు. వైఎస్సార్సీ నాయకులు సెటిల్‌మెంట్లు, భూ కబ్జాలు చేస్తుండటంతో తిరుపతి ప్రజలు భయపడుతున్నారన్నారు. శనివారం యువగళం వేదికపై మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మాటిచ్చిన జగన్ నాలుగేళ్ల అవుతున్నా ఎందుకు చేయలేదని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అవస్థలుపడుతున్నారని ధ్వజమెత్తారు.



# రామసుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల శాసన మండలి వైఎస్సార్సీ అభ్యర్థి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి రమణయ్య నామినేషన్ చెల్లకపోవడంతో రామ సుబ్బారెడ్డి ఎన్నిక లాంచనప్రాయమే అయింది. స్వతంత్ర అభ్యర్థి రమణయ్య ప్రతిపాదించిన ఆరుగురిలో ముగ్గురు తాము అభ్యర్థిని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయలేదంటూ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీంతో స్వతంత్ర అభ్యర్థిపై కేసు నమోదుచేసినట్లు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి రామసుబ్బారెడ్డి దాఖలు చేసిన మూడు సెట్ల నామపత్రాలు చెల్లుబాటు అయ్యాయని ప్రకటించడంతో రామ సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది.

# షార్‌లో సరికొత్త రాకెట్ అనుసంధాన భవనం సిద్ధం

## పిఐఎఫ్‌లోనే పిఎస్‌ఎల్‌వి-సి55 అనుసంధానం



**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో రాకెట్ అనుసంధాన భవనాన్ని సిద్ధం చేసింది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) లోనే ఇక కొన్ని రాకెట్లను అనుసంధానిస్తారు. పదేపదే రాకెట్ ప్రయోగాలకు ఈ అనుసంధాన భవనం ఉపయోగపడుతుంది. శ్రీహరికోటలో కొన్నేళ్లుగా దీని నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతానికి రాకెట్‌ను ఇందులోనే అనుసంధానించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అధికారికంగా ఈ పిఐఎఫ్‌ను ఇప్పటికే ప్రారంభించేశారు. మార్చి నెల చివరిలో షార్ నుంచి ప్రయోగించనున్న పిఎస్‌ఎల్‌వి-సి55 రాకెట్‌లోని అన్ని దశలను ఈ భవనంలోనే అనుసంధానం చేస్తారు. పూర్తిగా ఇంటిగ్రేషన్ అయిన తర్వాత లాంచ్ ప్యాడ్‌కు రాకెట్‌ను తరలించి ప్రయోగానికి సిద్ధం చేస్తారు. అనుసంధాన భవనంలోనే ద్రవ ఇంధన దశలను నింపుతారు.

**కోర్ అలాన్ తరహాలో పిఎస్‌ఎల్‌వి-సి55 రాకెట్**

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న పిఎస్‌ఎల్‌వి సి55 రాకెట్‌ను క్రింది భాగంలో స్ట్రాపాన్లు లేకుండా నిర్మిస్తున్నారు. ఈ తరహా పిఎస్‌ఎల్‌విని కోర్ అలాన్ అంటారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఘన ఇంధన స్ట్రాపాన్లు లేకుండా రాకెట్‌ను నిర్మిస్తారు. ప్రస్తుతం పిఎస్‌ఎల్‌వి-సి55 రాకెట్‌లో రెండు కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో టెలోస్-2 ఉపగ్రహం బరువు 745 కిలోలుగా ఉంది. మరో మినీ ఉపగ్రహంతో పాటు మరో 8 సూక్ష్మ పేలోడ్లను ప్రయోగిస్తున్నారు. ఈ పేలోడ్లు అంతరిక్షంలో నాల్గవ దశ ముగిసిన తర్వాత సోలార్ ప్యానళ్లు పనిచేసే విధానాన్ని భూకేంద్రాల నుంచి గుర్తిస్తారు. ఇది ఒక సరికొత్త ప్రయోగాత్మకమైన విధానంగా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ రాకెట్‌ను మార్చి నెలాఖరు ఏప్రిల్ మొదటి వారంలోగా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తున్నారు. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటిలో అనుసంధానం పనులు జరుగుతున్న కారణంగా ఈ ప్రయోగానికి ప్రాధాన్యత ఏర్పడింది.

# అప్పర్‌భద్రను ఆపాల్సిన బాధ్యత ఇద్దరు ముఖ్యమంత్రులదే

## అప్పరభద్ర నిర్మాణంతో రాయలసీమకు అన్యాయం

## తుంగభద్ర జలాలను కాపాడుకుందాం

## ఆర్‌సిఎస్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



శనివారం పాత్రికేయులతో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**మంత్రాలయం(కోసిగి),ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కర్ణాటక ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టును ఆపాల్సిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాలైన ఏపి,తెలంగాణ సిఎంలు జగన్‌మోహన్‌రెడ్డి,కెసిఆర్‌లపై ఉందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కోసిగి మండల పరిధిలో ఉన్న ఆర్‌డిఎస్ ఆనకట్టను పరిశీలించి, తుంగభద్ర జలాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టను ఆపాలని కోరుతూ ఆర్‌డిఎస్‌నుండి ఆదోని వరకు చేపట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే తుంగభద్ర నదిలో నీరులేక ఆదోని పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తుంగభద్రకు హక్కుగా ఉండే నికర జలాలైన ఆర్‌డిఎస్ కుడికాలువ,వేదావతి,గుండ్రేవుల నిర్మాణం చేపట్టకుండా పాలకులు ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.తక్షణమే పాలకులు చొరవ తీసుకొని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపి రాయలసీమ వాసులకు సాగు,తాగునీరు అందించాలని కోరారు.అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి సుమారు రూ.5300 కోట్లు నిధులు కేటాయించడం దారుణమన్నారు.తుంగభద్ర నికర జలాలు రాయలసీమ వాసులకు గుండెకాయ లాంటిదన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం రాయలసీమ వాసుల గొంతు కోయడమే అన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపితే ఎల్ఎల్‌సి, హెచ్‌ఎల్‌సి,కెసి కెనాల్‌లకు చుక్క నీరు కూడా రావని తెలిపారు.నాలుగురోజుల పాటు ఈ పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు.రాయలసీమ వాసులను నాయకులు కీలు బొమ్మలుగా చూస్తున్నారన్నారు.
ఇంత జరుగుతున్నా రాయల సీమ ఎంఎల్‌ఏలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణంతో రాయలసీమ వాసులతో పాటు తెలంగాణ,కర్ణాటకలోని బళ్ళారి జిల్లా వాసులు కూడా తీవ్రంగా నష్టపోతారన్నారు.ఈ పాదయాత్ర 25న ప్రారంభమై ఈ నెల 28వ తారీఖున ముగుస్తుందన్నారు.కాబట్టి ఇప్పటికైనా రాయలసీమ నాయకులు మేల్కొని ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు.

# శ్రీకాళహస్తిరూపురేఖలు మార్చేస్తాం

## సన్నిధివీధిలో 100 అడుగుల రోడ్డు

## దేవస్థానం సన్మాన సభలో ఎంఎల్ఏ



సన్మాన సభలోమాట్లాడుతున్న బియ్యపుమధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విశేషసేవలందించిన అధికారులకు శనివారం ధూర్జటి కళా ప్రాంగణంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేసారు. సభను ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సభలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి మూడేళ్లలో జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలకు సంబంధించి అభివృద్ధికి రాజీపడేది లేదన్నారు. ఆలయ అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తామన్నారు. శ్రీరామమందిరం నుంచి టూరిస్టు బస్టాండు వరకు 100 అడుగుల రోడ్డును నిర్మిస్తామని అక్రమణలను తొలగిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించారు. శ్రీకాళహస్తి రూపు రేఖలనుమార్చేటానికి శివా టు శివారోడ్డును త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు వివరించారు.

**నభూతో అన్నట్లు శివరాత్రి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ ఏడాది నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నభూతో అన్నట్లు నిర్వహించటానికి సహకరించిన ప్రతి ఒక్కరు అభినందనీయులే అన్నారు. ముఖ్యంగా మున్సిపల్, పోలీసు,ఇరిగేషన్, విద్యుత్ శాఖలతో దేవస్థానం ఉద్యోగులు సమన్వయంతో పని చేయటంతోనే శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. పట్టణాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుటకు బట్టర్ ఫ్లై లైట్లు ఏర్పాటు చేస్తామని ఇందులో ఓం నమఃశివాయః అనే విధంగా పంచాక్షరిని రూపొందిస్తుననట్లు ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి వివరించారు.
తాను మూడవ శివరాత్రి నిర్వహించామని ఏ ఏడాది కా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఇక గిరిప్రదక్షిణకు భక్తులు ఈ సారి తండోపతండాలుగా హాజరయ్యారని వివరించారు. తిరుణ్ణావమలై గిరిప్రదక్షిణ ఇంతగా గుర్తింపుకు రావటానికి నాడు సినీ నటుడు రజనీకాంత్ చొరవతో గుర్తింపు వచ్చిందని ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరుని గిరిప్రదక్షిణకు సుమారు 3లక్షల మంది హాజరయ్యారని వివరించారు.ఏడాది కాలంలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవచూపి పురాతన ఆలయాల్లో పనులు చేసి కుంభాభిషేకం జరిపించారని అభినందించారు. తల్లిదండ్రులను పూజించిన వారిని భోళా శంకరుడు కరుణిస్తాడని అష్టైశ్వర్యాలు అందిస్తాడని తల్లిదండ్రుల సేవలను విస్మరించరాదని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి వివరించారు.

**సహకరించిన అధికారులకు సత్కారం:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా 12 రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండ శ్రమించి సహకరించి విజయవంతం చేసిన ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్,శానిటరి, ఇరిగేషన్, అర్అండ్‌బి, మెడికల్,రెవెన్యూ,మున్సిపల్, అగ్నిమాపక శాఖ, ఆర్‌డిఓ, సిపిటిఓ, ఎంపిడిఓ, ట్రాఫిక్ పోలీసు, టెంపుల్ కాంట్రాక్టర్స్, ఉచిత సేవకులు, బ్రమరాంబ మహిళా ఉచిత సేవా సమితి మహిళలను సభలో సత్కరించారు. సభావేదికపై అతిధులతో పాటు ఇఓ సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు మున్నారాయల్,పసల సుమతి, కొండూరు సునీత,, రమాప్రభ,లక్ష్మీ, మహీధర్‌రెడ్డి,మల్లికారుజన్‌రెడ్డి,జూలుగంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి,శోభా,నీలా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారంలోకొచ్చేది బిజెపి..జనసేన ప్రభుత్వమే

## వారసత్వ రాజకీయాలకు మేం వ్యతిరేకం.. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిచూపి ఓట్లు అడుగుతాం: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు



శనివారం కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**కుప్పం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చేది భారతీయ జనతాపార్టీ, జనసేన ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. శనివారం రాత్రి కుప్పంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తాము జనసేనతోనే పొత్తు పెట్టుకుంటామని తాము వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో జనసేనతో కలసి పోటీ చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓట్లు అడుగుతామన్నారు. పార్టీని ఇబ్బంది పెట్టాలని చూసే వారి గురించి తాను స్పందించనని, గాలి మాటలు పట్టించుకోనని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే రాజధాని కట్టలేదని ఆయనది విపరీతమైన దోపిడీ అని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం జగన్‌కు మించిన లబ్దిదారులు ప్రధాని మోడీకి ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలను ఆకట్టుకోవడం, విదేశీ వ్యవహారాలు నడపడంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, ప్రధాని మోడీ పనితీరు అమోఘంగా ఉన్నాయన్నారు. జి 20 దేశాలకు నాయకత్వం వహించి 120 దేశాల సమస్యలు తీర్చేలా ప్రధాని మోడీ బాధ్యతలు తీసుకున్నారన్నారు. దేశంలో డిఫెన్స్ రంగంలో పరిశ్రమలు రావడం, హైడ్రోజన్ బస్సులు, లిథియం బ్యాటరీ పరిశ్రమలు రానుండడం గర్వకారణమన్నారు. జపాన్ దేశానికి మంచి భారత్‌లో ఫోర్ వీలర్లు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. దేశంలో పర్యావరణ రహిత వాహనాలు నడుస్తున్నాయన్నారు. కరోనాతో చైనా, ఆర్థికమాంద్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా భారతదేశం అన్ని విధాలా ముందుకు సాగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల అభివృద్ధే దేశాభివృద్ధి అని పేర్కొన్నారు. 8లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలో 59రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రధాని మోడీ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 90లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నామన్నారు. ఉచితబియ్యంకు సిఎం జగన్‌కుఎలాంటి సంబంధం లేదన్నారు. ఉచిత బియ్యాన్ని డిపోల్లోనే పంపిణీ చేయాలని అలాగే ప్రధాని మోడీ ఫోటో వేయాలన్నారు. ప్రధాని మోడీ విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్వశిక్ష అభియాన్ ద్వారా 32శాతం నిధులు కేంద్రం అందిస్తోందన్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలీకి ఏడాదికి రూ 2.25లక్షలు అందించడం జరుగుతోందన్నారు. దేశంలో ఫోర్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌వేస్ అన్నీ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కడప, కర్నూలుతో పాటు తిరుపతిలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టును సైతం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో పోటీ చేయడం జరుగుతోందని ఎన్నికల్లో విజయం సాధించేలా గట్టిప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.

# రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోంది

## యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. రాజధానిపై వైఎస్సార్సీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారన్నారు.గతంలో పాదయాత్రలను అడ్డుకున్న చరిత్ర ఎక్కడాలేదని, పాదయాత్రలను అడ్డుకోవడం జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవచేశారు.నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే మైకులు లాక్కుంటారు.స్టూల్ తీసేస్తారని మండి పడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలు వైఎస్సార్సీకి పట్టవా? ప్రజల్ని చైతన్యవంతులను చేసే ప్రయత్నాన్ని అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. విమర్శలకు సమాధానం చెప్పాలిగానీ..ఎదురుదాడిచేస్తారా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికే వైఎస్సార్సీ ప్రభుత్వంపై అనేకవిమర్శలు వచ్చాయి. ప్రతిపక్షాలను అణచివేసి లాభం పొందాలనుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో లిక్కర్‌పై వచ్చే సంపదంతా ఎటుపోతోంది? ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.కోట్ల విలువైన మైనింగ్,ఇసుక దోచేస్తున్నారని,రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని యనమల రామకృష్ణుడు విమర్శించారు.

కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపు తున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియా ల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటు వేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధి స్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పో తున్నాయి. ఇక



గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యో గులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం.

# వీధి కుక్కల నియంత్రణ అంతంతే!

**తిరుమలరావు**

రాష్ట్ర వ్యాప్తంగా వీధి కుక్కల నియంత్రణ విషయంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చేతులెత్తేసాయి. వీటి నియంత్రణ, వీటి సంరక్షణకు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో నిధులు సరిపోవడం లేదు. మరోవైపు కేటాయించిన నిధులలో భారీగా అవినీతి చోటు చేసుకోవడంతో కుక్కల నియంత్రణ, సంరక్షణ అటకెక్కింది. కుక్కల కారణంగా పేద, మధ్య కుటుంబాలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కకాటు వల్ల మృత్యువాత పడుతున్నారు. మరోవైపు కుక్కలను నియంత్రించేందుకు వెటర్నరీ విభాగంలో పూర్తిస్థాయిలో కూరుకుపోయింది. వీటి నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకుంటే రాష్ట్రంలో వీధికుక్కల సంఖ్య ఇంత పెరిగే అవ కాశం ఉండదు. కానీ అలా చేయడం లేదు. వీధి కుక్కలను ఒకచోట నుంచి పట్టుకుపోయి మరొక చోట వదులుతున్నారు. అక్కడి నుంచి ఫిర్యాదు చేస్తే మరొక చోట వదిలేయడం చేస్తున్నారు. అంతేతప్ప వాటి నియంత్రణ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకున్న దాఖలు లేవు. దీంతో వీటి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లెక్కల్లో కుక్కల నియంత్రణ, ఇతరాల ఖర్చు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఫలితాలు మాత్రం శూన్యం అని చెప్పొచ్చు. ఇక హైదరాబాద్ నగర వాసులకు ఎటువైపు నుంచి ఏ రూపంలో మృత్యువు తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చేది డౌటే అంటున్నారు. రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు రహదారులు బాగా లేక ప్రమాదాలు, ఓపెన్‌నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో నాలాల్లో పడిపోవడం, కొట్టుకుపోవడం జరు గుతున్నాయి. హోర్డింగ్‌లు కుప్పకూలిపోవడం ఇలాంటి సంఘ టనలు షరామామూలే అని చెప్పవచ్చు. ఏ శాఖను పరిశీలిం చినా అధికారుల నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. వీధికుక్కల విషయంలో గత కొంత కాలంగా అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అంబర్‌పేటలో నాలుగు సంవత్సరాల ప్రదీప్ మృతి అందరి హృదయాలను కలిచివేసింది. బయటకు వెళ్లిన చిన్నారిని కుక్కలు దాడి చేసి చంపేసిన హృదయ విదారకర సంఘటన చూస్తే అధికారుల తీరుపై ఎవరికైనా ఆగ్రహం తెప్పించకమానదు. హైదరాబాద్ నగరాన్ని అలా తీర్చిదిద్దుతాము, ఇలా తీర్చిదిద్దుతామంటూ ప్రకటన చేస్తున్న నాయకులు ఈ సంఘటనపై నోరుమెదపడం లేదు. నగరంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఓ నాలుగు రోజులు హడావుడి చేయడం, సమీక్షలు నిర్వహించడం, ఆ



తరువాత మరిచిపోవడం బల్దియాకు మామూలే. హల్‌చల్ చేయడం తప్ప చేసేదే ఏమీ ఉండదు. ఇక నగరంలో కుక్క కాట్లు ప్రతి సంవత్సరం 60 నుంచి 70వేలకు పైగా ఉంటు న్నాయి. కుక్కకాట్ల విషయంలో సరైన చర్యలు లేకపోవడం, కుక్కల నియంత్రణ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోక పోవడంతో జనాలు ఒక్కొక్కసారి రోడ్ల మీదకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల అవినీతి, సంవత్సరాల తరబడి పాతుకుపోవడం, అన్ని కలిసి ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం జిహెచ్ఎంసి పరిధిలో పెద్ద యంత్రాంగమే ఉంది. కానీ ఈ యంత్రాంగం పనిచేసిన దాఖలాలు కనిపించవు. కుక్కల నియంత్రణకు సంబంధించి ప్రతిసంవత్సరం పాతికకోట్ల రూపాయల మేర ఖర్చు అవుతుందని లెక్కలు చెప్తున్నాయి. ఉద్యోగుల జీత భత్యాలు మొదలు, కుక్కల నిర్వహణ, వాటికి సంబంధించిన ఆహారం, వాహనాలు, ఇతరాలు అన్ని కలిసి భారీ వ్యయం అవుతున్నాయి. కానీ ఫలితం మాత్రం కనిపిం చడం లేదు. నగరంలో సర్కిల్‌కు ఒకటి చొప్పున ఉన్న డాగ్ స్క్వాడ్‌లోని రెండు బృందాలు ప్రత్యేకంగా కుక్కలు నియం త్రణ కోసం చర్యలు చేపట్టాల్సి ఉంది. పకడ్బందీగా చర్యలు చేపట్టేందుకు ఏజెన్సీలను నియామకం చేసింది. కానీ ఏజెన్సీ ప్రతినెల బల్దియా ఖజానా నుంచి డ్రా చేస్తుం ది. కానీ కుక్కల నియంత్రణ విష యంలో ఫెయిల్ అయింది. నగ రంలో రోజు జరు గుతున్నకుక్కకాట్ల లెక్కలు చూస్తే అధికారుల తీరు స్పష్టంగా తెలిసి పోతుంది. అయితే ఈ ఏజెన్సీలు పలువురు అధికారులకు సంబంధించినవే కావడంతో చర్యలు తీసుకోవడం లో వెనకంజ వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటువేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధి స్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పో తున్నాయి. ఇక గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈ ఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం. నగరంలో కుక్కలు స్వైర విహారం చేసే కుక్కలను యానిమల్ కేర్ సెంటర్‌లకు పంపించాల్సి ఉంటుంది. దీని కోసం ఐదు యానిమల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యానిమల్ కేర్ సెంటర్ లకు తరలించి మొదట వాటిని పరీక్షిం చాలి. స్టెరిలైజేషన్ ఆపరేషన్ జరిగిందా? లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకుని, ఒకవేళ జరగకపోతే వెంటనే స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించిన తరువాత వాటిని కేర్‌లో సెంటర్‌లో కొద్ది రోజులు ఉంచిన తరువాత వాటిని పంపించాల్సి ఉం టుంది. అయితే వాటికి యానిమల్ కేర్ సెంటర్‌లో ఉన్నప్పు డు మంచి ఆహారాన్ని అందించాల్సి ఉంటుంది. కానీ అధికా రులకు కుక్కలు పెట్టే ఆహారంలో సైతం కక్కుర్తిపడుతున్నారు. దీంతో అవి బయటకు వచ్చి చెత్తాచెదారం తింటున్నాయి. ఇలా కుక్కల ఆహారం విషయంలో కక్కుర్తి పడుతున్నారు. మరోవైపు కింది స్థాయి ఉద్యోగుల విషయంలో అదే పరిస్థితి నెలకొంది. ఇలా అడుగడుగునా కుక్కల నిధులను బొక్కేస్తుండ డంతో కుక్కల నియంత్రణ కష్టతరంగా మారి, ప్రజల ప్రాణా లపైకి తెస్తుంది. ఈ విషయంలో ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాల్లో సమీక్ష నిర్వహించకుండా క్షేత్రస్థాయిలో పర్య టన చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా వీధి కుక్కల నియంత్రణ విషయంలో చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ప్రాణసంకటంగా మారే ప్రమాదం ఉంది. ●

మహారాష్ట్ర

# మారిన గురి!

**ఎ.వి.వి ప్రసాద్**

శివసేనలో వర్గపోరు పరాకాష్ఠకు చేరుకొంది. మహారాష్ట్రలో అసలైన శివసేన ఏది?అనే తర్జనభర్జనలో అటు నాయకులు, ఇటు కార్యకర్తలు తలలు పట్టుకొంటున్న దశలో షిండేకు అనుకూలంగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా పెద్ద సంచలనాన్నే సృష్టించింది. బాలా సాహెబ్ థాకరే నాయకత్వంలో అయిదున్నర దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన శివసేన అస్తిత్వాన్ని కోల్పోయే దశకు చేరుకోవడం, చీలిక రావడం శివసైనికుల ఆత్మస్థైర్యాన్ని చాలావరకు దెబ్బ తీశాయి. అటువంటి తరుణంలో పార్టీ మరొకరి పరం కావడం ఉద్ధవ్‌థాకరేకు మింగుడుపడని వ్యవహారంలా మారింది. గత సంవత్సరం జూన్‌లో సంభవించిన పరిణామం శివసేనలో మౌలిక మార్పును తెస్తే గత శుక్రవారం (17,ఫిబ్రవరి) ఎన్నికలసంఘం ఇచ్చిన తీర్పు ఆ పార్టీ చరిత్రనే కొత్త మలుపు తిప్పింది. పార్టీకి చెందిన 55 మంది ఎమ్మెల్యేలలో 40 మంది ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించడం గత సంవత్సరంలో పార్టీకి పెద్ద దెబ్బఅనుకుంటే, పార్టీ పేరు, ఎన్నికల గుర్తు అయిన 'విల్లు-బాణం' ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని చీలికవర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తీర్పుఇవ్వడం మరింత పెద్ద దెబ్బేనని చెప్పాలి. తిరుగుబాటు నేత షిండేకు మూడు వంతుల మంది పార్టీఎమ్మెల్యేల మద్దతు లభించడంతో ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని మహావికాస్‌ఆఘాడీ ప్రభుత్వం కూలిపోయింది. ఆతర్వాత బిజెపి ఎమ్మెల్యేల మద్దతుతో షిండే ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు కోసం రెండు వర్గాలు ఉధృతమైన పోరాటాన్నే సాగించాయి. చివరికి షిండేకు అనుకూలంగా ఇసి తీర్పునిచ్చింది. అయితే సమస్యకు అది పరిష్కారం చూపలేకపోయిందనే చెప్పాలి. ఆ తర్వాత నుంచి పోరుమరింత ఉధృతమైంది. ఒక్కమాటలో చెప్పాలంటే మహారాష్ట్రలో రాజకీయంగా పూర్తి అశాంతి వాతావరణం నెలకొంది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఉద్ధవ్‌థాకరే సుప్రీం కోర్టులో సవాల్ చేశారు కానీ ప్రజారంగంలో ఎంత వరకు మద్దతు సాధించగలిగారన్నది ఇప్పటికీ సందేహమే. పార్టీని జనబాహుళ్యంలోకి తీసుకువెళ్లడంలో ఉద్ధవ్ సఫలీకృతులు కాలేదనే విమర్శలు ఉన్నాయి. నిజమైన శివసేన తనదేనని ప్రకటించాలని కోరుతూ ఆరు నెలలక్రితం షిండే ఇసికి ఒక పిటిషన్ సమర్పించారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది ఆయనకు అనుకూలించే విషయం. బాలాసాహెబ్ కుమారునిగా ఉద్ధవ్‌థాకరే వారసత్వాన్నిప్రకటించుకోగలిగారు కానీ పార్టీపై తనదైన ముద్ర వేయలేకపోతున్నా రు. ఈ రోజున శివసేన ఇంతటి సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రధాన కారణం అదే.



విల్లు-బాణం

బాలాసాహెబ్ థాకరే 2012 నవంబర్‌లో మరణించిన తరువాత శివసేనలో వారసత్వ పోరు మొదలైనా, ఉద్ధవ్ అధికారంలోకి రావడంతో కొంతవరకు సద్దుమణిగింది. బిజెపితో పొత్తుకుదుర్చుకుని ముందు కు నడిచినథాకరే తరువాత ఆ పార్టీతో విభేదించడం, తరువాతి పరిణామాలలో శివసేనలో చీలికరావడం, చివరికి పార్టీపేరు, ఎన్నికలగుర్తు ఉద్ధవ్ చేతుల్లోంచి జారిపోవడం జరిగాయి. కాంగ్రెస్‌తోశివసేన చేతులు కలపడం సహజంగానే బిజెపి ఆగ్రహానికి కారణమైంది. అప్పటిదాకా షిండే ఎవరనేది కూడా పెద్దగా ఎవరికీ తెలియదనే చెప్పాలి. ఆయన మంత్రి అయింది కూడా ఉద్ధవ్ చలువవల్లనే. అటువంటి పరిస్థితిలో ఆయన నాయకత్వంలో ఏర్పడిన చీలిక వర్గానికే శివసేనపేరు, ఎన్నికల గుర్తు లభింపచేయడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. లెజిస్లేచర్ పార్టీలో షిండేకు మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది కనిపిస్తూనే ఉంది. అయితే అదే మద్దతు ఆయనకు పార్టీలో కూడా ఉన్నదని చెప్పడానికివీలులేదు. చీలిక వర్గం సాధారణంగా కొత్తపేరు పెట్టుకుంటుంది. లేదా అసలు పేరుకు అదనంగా మరో అక్షరం చేర్చుతుంది. కానీ షిండే చీలికవర్గానికే శివసేన పార్టీపేరు, ఎన్నికల గుర్తుపై పూర్తి హక్కు లభింపచేయడం ఒకకొత్త సంప్రదాయమనే చెప్పాలి. శివసేనలో చీలికఎలావచ్చిందో, ఎందుకు వచ్చిందో బహిరంగ రహస్యమే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనకు కొండంతఅండ అని షిండే తరచుగా అనడాన్నిబట్టి ఆయనకు ఎవరి అభయముద్ర ఉన్నదో స్పష్టంగా తెలుస్తుంది. అంతమాత్రంచేత సహజ న్యాయానికి విరుద్ధంగానిర్ణయాలు వెలువడడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. ఉద్ధవ్‌వర్గం 21వ తేదీన సుప్రీం కోర్టులో మరో పిటిషన్ వేసింది. షిండే గ్రూపులో ఉన్న ఎమ్మెల్యేలపై పెండింగ్‌లోఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌కు సంబంధించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఉద్ధవ్‌వర్గం సుప్రీంకోర్టునుకోరింది. షిండే, ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌పై నిర్ణయం తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలని కూడా ఉద్ధవ్‌వర్గం కోరింది. షిండే వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం పెండింగ్‌లో ఉండగానే, షిండే చేత సిఎంగా ప్రమాణం చేయించడానికి గత సంవత్సరం అప్పటిగవర్నర్ బిఎస్ కోశ్యారీముందుకు వచ్చారు. ఇది ఎంతవరకు సమంజసమో న్యాయనిపుణులే తేల్చాలి. గవర్నర్ చర్యే వివాదాస్పదమైనప్పుడు ఈలోగా ఇసి కూడా అటువంటి నిర్ణయమే తీసుకోవడంతో అది కూడా ఇప్పుడు వివాదాస్పదంగామారింది. సమస్య వచ్చిన ప్రతిసారి ఉద్ధవ్‌వర్గంవేసే ఎత్తుగడలు బలమైనవి కాకపోవడంవల్లనే పార్టీఆయన చేతిలోంచి జారిపోవడానికి ప్రధాన కారణమనిపిస్తుంది. సుప్రీం కోర్టు చివరికి ఏంతేల్చినా, ఈలోగా జరగవలసినపరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంటులోని శివసేన ఆఫీసు కూడా షిండే వర్గం చేతుల్లోకి వెళ్లిపోయింది. షిండేకు బిజెపి మద్దతు సడలితే అప్పుడుఎలాంటి పరిణామాలు సంభవిస్తాయోమరి! శివసేనపై తనకు వారసత్వంగావచ్చిన హక్కును నిలబెట్టుకోవడానికి ఉద్ధవ్ఎలాంటి వ్యూహాలు రూపొందిస్తారో చూడాలి. ఏదిఏమైనా శివసేన భవిష్యత్తు అగమ్యగోచరమే! అనిపిస్తుంది. ●

అమెరికా

# ప్రపంచ బ్యాంకు వేదికపై తొలిభారతీయుడు!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని అత్యున్నతస్థాయి వ్యవస్థల్లో భారతీయులు లేదా భారత మూలాలున్న ప్రముఖులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం అమెరికా పాలనలో ఇపుడు భారతీయులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గూగుల్ సుందర్‌పిచాయ్, మైక్రోసాఫ్ట్ సత్యనాదెళ్ల ఇలా చెప్పుకుంటూపోతే ప్రపంచదేశాల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్న భారతీయుల సంఖ్య వందల్లోనే ఉంది. అమెరికాలో ప్రత్యేకించి డెమొక్రాట్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవాస భారతీయులకు పదవులు పెరిగాయి. సాక్షాత్తూ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రానున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగుతున్న నిక్కీ హేలీ వంటి వారు భారతీయ మూలాలున్నవారే. ఇపుడు అత్యున్నత స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ప్రపంచ బ్యాంకుకు ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యక్షుడు డేవిడ్‌మల్పాస్ స్థానంలో ప్రవాసభారతీయుడినే అగ్రరాజ్యం ఎంపిక చేసింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడుగా మాస్టర్ కార్డ్ సిఇఒగా పనిచేసిన అజయ్‌పాల్‌సింగ్ బంగాను నామినేట్ చేస్తున్నట్లు బైడెన్ స్వయంగా ప్రకటించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన బంగా అంచలంచెలుగా ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మాస్టర్ కార్డ్ సిఇఒగా ఎదిగారు. పూణె స్వస్థలం అయినప్పటికీ బంగా తండ్రి హర్భజన్‌సింగ్ ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్ హోదాలో పనిచేసారు. పలుచోట్లకు బదలీల కారణంగా బంగా కూడా విద్యాభ్యాసం ఆ విధంగానే కొనసాగించారు. ప్రపంచబ్యాంకులో అత్యధిక నిధుల వాటా ఉన్న అమెరికాకు ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేసే అధికారం ఉంది. అయితే ఈ పదవి నియామ కానికి ముందు డైరెక్టర్లబోర్డు ఆమోదించాల్సి ఉంది. మార్చి నెలాఖరు నాటికి బంగా నామినేషన్ అధికారికంగా వెలువడుతుందని అంచనా. ప్రపంచ బ్యాంకు పాలకవర్గ అధ్యక్షునిగా ఆర్థికరంగంలో అత్యంత అనుభవం ఉన్న బంగా తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ఇదొక వేదిక అవుతుందనే చెప్పాలి. జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్న బంగా మాస్టర్‌కార్డ్ సిఇఒగా ప్రపంచం దృష్టిలో పడ్డారు. ఐదేళ్ల క్రితమే భారతప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. మూడు దశాబ్దాలపాటు బహుళజాతి సంస్థలను నడిపించిన బంగాకు ఆర్థికరంగపరంగా విశేష అనుభవం ఉంది. నెస్లే, సిటీ గ్రూప్ వంటి అంతర్జాతీయ సంస్థలను నడిపించిన సామర్థ్యం ఉంది. ఈ నమ్మకంతోనే అమెరికా అధ్యక్షుడు స్వయంగా బైడెన్‌పేరును పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.




అజయ్‌పాల్‌సింగ్ బంగా

పర్యావరణ మార్పుల అంశంతోసహా ప్రపంచం ముందున్న ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని అంతర్జాతీయ ఆర్థికసంస్థను బంగా ముందుకు నడిపించగలరన్న విశ్వాసం అమెరికా పాలకుల్లో ఉంది. మాస్టర్‌కార్డు, జనరల్ అట్లాంటిక్ వంటి సంస్థల్లో పనిచేసిన బంగా వాతావరణ మార్పులను అధిగమించడం, హరిత పరివర్తనను శక్తివంతం చేయడంలో ప్రైవేటు మూలధనాన్ని సమీకరించేందుకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారని, ఇవే ప్రపంచ బ్యాంకులో రానున్న కాలంలో అతడి సామర్థ్యం నిరూపించగలవని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే ప్రపంచ బ్యాంకులో నామినీలుగా మహిళలను కూడా ప్రోత్సహించేందుకు ప్రస్తుత పాలకవర్గం కసరత్తులు చేస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యల్లెన్ గతంలో ఆదేశ సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు. ఆమె సైతం బంగా నియామకాన్ని సమర్థించారు. అమెరికా పౌరుడైన బంగా తన వృత్తి నైపుణ్యంతో ఎదిగినందున ప్రస్తుత సవాళ్లకు అనుగుణంగా పనిచేయగలరన్న నమ్మకం వ్యక్తం చేసారు. అయితే బ్యాంకు అధ్యక్షుడిగా ఎవరు ముందుకు వచ్చినా అల్పాదాయ దేశాల ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చగలిగే వారయి ఉండాలని అల్ప, మధ్యాదాయ దేశాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు రుణభారంతో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో ముందు పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలు ఎక్కువ ఉన్నాయి. ఈ దిశగా కొత్త అధ్యక్షుడు పని చేయాలని ఆదేశాలు నమ్మకంతో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు పదవి నుంచి ముందే దిపోవడానికి కారణాలు కూడా ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. వాతావరణ మార్పులను పరిష్కరించడం కోసం బ్యాంక్ వనరులకు సరైన దిశానిర్దేశం చేయలేకపోయారని ఆ రంగంలో ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ నెమ్మదించారని వైట్‌హౌస్ భావించింది. శిలాజ ఇంధనాలు వాతా వరణ మార్పులపై ప్రభావం చూపిస్తున్నాయో లేదో కూడా తనకు తెలిదని డేవిడ్ మల్పాస్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారాయి. ఆయనను శ్వేతసౌధం బహిరంగంగానే మందలించింది. ఆపై డేవిడ్ మల్పాస్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అదీ కాకుండా మల్పాస్ ను గత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేసారు. సహజంగానే రాజకీయ వ్యూహాల చట్రంలో ఇలాంటి ప్రముఖులకు ప్రతికూలత ఎక్కువ ఎదురవుతుంది. లోటుపాట్లను ఎత్తిచూపి స్థానభ్రంశం చేసేందుకు ఇవే దోహదం చేస్తాయి. ఆదిశగానే ఇపుడు డేవిడ్ మల్పాస్ ఏడాదిన్నర పదవీకాలం ఉండగానే తాను దిగిపోతున్నట్లు ప్రకటించారంటే శ్వేతసౌధం ఒత్తిడి లేకపోలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో భారతీయులు ప్రకాశిస్తున్న విధంగానే ఇపుడు ప్రపంచ బ్యాంకును కూడా నడిపించే సామర్థ్యం ఒక ప్రవాస భారతీయుడికి లభించిందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# మానవ అంతరంగంలో అపశ్రుతులు- ఒక విశ్లేషణ

**సుంకవల్లి సత్తిరాజు**

ఎన్నో కోరికల చుట్టూ మానవ జీవితం అనునిత్యం పరిభ్రమిస్తున్నది. ఈ కోరికల సాధనలో కొంత మంది సఫలీకృతులై ఆనందంగా జీవించే అరుదైన అవకాశాలు కలగవచ్చు. అయితే ఎలాంటి ఆశలు లేకుండా ఇత రుల కోసమే తమ జీవితమన్నట్టు అలాంటి జీవితంలోనే ఆనం దాన్ని అన్వేషించుకుని బతికే వారెంతో మంది ఉన్నారు. ఎంతో మంది తమ జీవితాలను సమస్తం త్యాగం చేసి, తుదకు ఆర్థికం గాను, ఆరోగ్యపరంగాను కష్టాలు ఎదురైతే ఎవరి వద్దా ఆసరా దొరకక, భద్రత లేక, అప్పటివరకు ఎవరికోసమైతే తమ జీవితా లను పణంగా పెట్టి, సర్వసుఖాలను త్యజించారో, వారంతా తప్పించుకు తిరిగే ధోరణి కనబరిస్తే సలహాలతో సరిపెడితే అవసరం లేనది వదిలేస్తే, ఆ పరిస్థితుల్లో బాధిత హృదయాల్లో చెలరేగే మానసిక సంఘర్షణ ఒక్కసారి ఊహించుకోవాలి. ఆ పరిస్థితి ఎంత భయానకమైన క్రుంగుబాటుకు కారణమవుతుందో వర్ణింప నలవికాదు. జీవించడానికి ఎలాంటి ఆధారం లేక, ఒంటరితనం ఆవహించి, చివరికి తినడానికి తిండిపెట్టే వారే కరవైతే చేసిన త్యాగాలు, బరువైతే దిక్కుతోచని దైన్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు ఉచితసలహాలు, ఖాళీ కంచాలు కడుపు నింపగలవా?తమ త్యాగాలు అర్థం లేనివై, తమ తలరాత లు తిరగబడి, తామునెత్తికెక్కించుకున్న వారే గతం మరిచి నరకా నికి నిచ్చెనవేస్తుంటే, అలాంటి పరిస్థితులను తట్టుకోలేక, వారిలో చెలరేగిన మానసిక సంక్షోభం, సంఘర్షణ అల్లకల్లోల సాగరంలో చెలరేగిన బలమైన తుఫానులా మనసును ఆవహిస్తే కన్నీటి అలలు కకావికలం చేస్తుంటే, తట్టుకోలేక, ఏమాత్రం జీవించే మార్గం లేక, అనివార్యమైన పరిస్థితుల్లో తనువు చాలించే ఒక తీవ్రమైన మానసిక దౌర్బల్యం ఆత్మహత్య రూపంలో బహిర్గతం కావడం నడుస్తున్న చరిత్రలో జరుగుతున్న ఒక అవాంఛనీయ పరిణామం. నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా బరువైన సమయంలో బలవంతంగా అంతిమ శ్వాస వదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహసించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతోమంది జీవితాలను బలితీసుకుంటున్నాయి. సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు అవమానభారంతో మరికొం దరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతు న్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనో క్లేశాలు సంభ వించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయ నీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంతరంగా తుదిశ్వాస విడిచే తీవ్రమైన మాన సిక రుగ్మతను క్లుప్తంగా ఆత్మహత్య అని నిర్వచించ వచ్చు. ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరు గుతుంటాయి. జీవితమంటే సుఖదుఃఖాల సమ్మేళనం. కష్టాలు కన్నీళ్లు, మన వెంటే నీడలా అనుసరిస్తాయి. ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నం తవరకే. మనమున్నంతవరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణం పోయిన తర్వాత ఏంజరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మనశరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసి నంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవిం చిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగు కాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకా రంతో ఆధిక్యతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు, ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశ హర్మ్యాల్లో విహరించినా, పట్టుపరుపులపై పవళించినా, పూరి గుడిసెలో కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్లకట్టల మధ్య, బంగారు ఆభరణాల మధ్య ఆడంబరంగా, దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్నుమూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంతరంగ మథనం సాగాలి.



ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో, ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి. విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపు తిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటుమానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలకు సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంతమైన జీవితం గడుపుతూ కరెన్సీ పాన్పులమీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం. పలు రోగాలతో ప్రతినిత్యం చస్తూ బతుకుతూ, బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవాల్లా బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే. ఏదో సాధించాలని ఆరాటమే. తినడానికి తిండి లేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీ ఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్నిపోరాటాలు చేసినా తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరోగ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవించినా, అనా రోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి. ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం, కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతు న్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధిం చుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించ దమెందుకు?గాలిలో దీపాల్లా ఎప్పుడు ఆరిపో తామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు? డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్ట కొట్టడం దేనికి? అహంకారంతో విర్రవిగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి వారి స్వేచ్ఛను హరించి, మనోవేదనకు గురిచేసి, ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికి సంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వల్ల, మంచి చెడుల మధ్య విచక్షణ గుర్తించకపోవడం వల్ల ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు కారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. కొంత మంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి మనోవ్యాకులతకు గురవుతున్నారు. అమాయకులను ప్రేమపాశంలో బంధించి చల్లగా జారుకుంటూ, తప్పించుకునే వారిని చూస్తున్నాం. ఎన్నో ప్రేమ బంధాలు కృత్రిమ ప్రేమ బంధాలని తెలుసుకుని, మనసు వికలమై, తీరని ఆవేదనతో తల్లడిల్లిన హృదయాలకు నచ్చచెప్పుకునే స్థాయి దాటిపోయి, భరించలేని హృదయ భారంతో ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారెందరో? ఆయువు తీరకుండానే అర్థాంతరంగా ఊపిరి తీసుకునే పరిస్థితులు ఎందుకు దాపురిస్తున్నాయి? మనిషికి మనిషి ఎందుకు బరువైపోతున్నాడు? మానవత్వం ఎందుకు కరవైపోతున్నది? ఆర్థిక సంబంధాలకు తప్ప మానవ సంబంధాలకు విలువ లేకుండాపోతున్నది. బతికున్నంత కాలం మనిషిని వేధించుకు తిని, అందులోనే పైశాచికానందంపొందుతూ విగత జీవిగా మారిన తర్వాత బతకడం చేతగాకపోయాడంటూ పోయిన వ్యక్తులపై కూడా రాళ్లేసే రాక్షసత్వం ప్రబలిపోయింది. ఆర్థికపరమైన వేధింపులు, మానసిక పరమైన ఒత్తిళ్లు, జీవించలేని దుర్భర పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యలకు ఒడిగట్టే అసహాయుల ఆవేదనలు వినాలి. ఆత్మహత్యలపై అన్ని కోణాల్లో కూలంకషమైన అధ్యయనం జరగాలి. అర్థవంతమైన జీవితాలను అర్థాంతరంగా ముగించాలని ఏ వ్యక్తి కోరుకోడు. బతుకు బరువై, భద్రత కరవై, జీవించడానికి కడవరకూ పోరాటం చేసే గత్యంతరం లేని పరిస్థితుల్లో తనువు చాలించాలని నిర్ణయించుకునే నిస్సహాయ వ్యక్తుల గురించి కూలంకుషంగా తెలుసుకోవాలి. వారి అంతరంగంలో చెలరేగిన అపశృతులను, అల్లకల్లోల పరిస్థితులను అర్థం చేసుకుని, అండగా నిలబడితే ఆత్మహత్యలను నివారించడం సాధ్యపడుతుంది. ఎలాంటి భద్రత, భరోసా కల్పించకుండా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం వలన ప్రయోజనం శూన్యం. కాలే కడుపుకు అన్నంకావాలి కానీ ఉచిత సలహాల వలన కడుపు నిండదు. అలాగే బరువెక్కిన హృదయాలకు స్వాంతన కావాలి. ఆత్మహత్యలకు గల కారణాలపై కూలంకషంగా అధ్యయనం జరగాలి. ప్రాణం చాలావిలువైనది. అలాంటి ప్రాణాలను అతి సునాయాసంగా త్యజించడం దేనికి సంకేతం? ఇకనైనా మారాలి. ఇతరుల ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో బలిగొంటున్న వారి నైజంమారాలి. మానవీయ కోణంలో ఆలోచించి ఆత్మహత్యల నిరోధానికి కుటుంబాలు, సమాజం, ప్రభుత్వాలు ధీటైన పరిష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఏర్పడింది. ●



## డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, ఎంపి కోటా శాసనమండలి వైసీపీ అభ్యర్థి కోల గురువులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖపట్నానికి చెందిన మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్ కోల గురువులను శాసనమండలి ఎమ్మెల్యే, ఎంపి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆయనను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపాదించారు. ఈ సందర్భంగా తారువలోని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కోల గురువులుకు ఎమ్మెల్సీ పదవి రావడంపై డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రామన్న పాత్రుడు పాల్గొన్నారు.

## ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు

### -పరిశ్రమలకు అనువైన పరిస్థితులు కల్పించడంలో ముందున్న జగన్ ప్రభుత్వం : ఎంపీ వి.విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సువిశాల సముద్ర తీరం పుష్కలమైన వనరులు నైపుణ్యత కల్గిన మానవ వనరులు, వ్యాపారులకు ప్రభుత్వ తోడ్పాటు తదితర అంశాలు పెట్టుబడుదారులకు సానుకూలంగా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పారిశ్రామికవేత్తలకు స్థలం మాత్రమే కాకుండా సగటున 12 రోజుల్లో అనుమతులు కూడా లభిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల కోసం 48వేల ఎకరాలకు పైగా స్థలం సిద్ధంగా వుందని ఇప్పటికే ప్రభుత్వం తెలిపిందన్నారు. వేసవిలో విద్యుత్ కొరత రాకూడదని, డిమాండ్‌కు సరిపడా విద్యుత్ ను సమకూర్చుకోవడానికి అన్ని విధాలుగా సిద్ధంకావలని ఇంధన శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారని విజయసాయరెడ్డి తెలిపారు. రైతుల కనెక్షన్న మంజూరులో జాప్యం జరగకుడదని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3000 దేవాలయాలు అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని ఒక్కో దేవాలయం 10 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ నిధులు దేవాలయాలకు అవసరమైన అన్ని బద్రతా చర్యలతో పాటు యాత్రికులకు మెరుగైన సౌకర్యాలను అందించనున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధి ద్వారా మతపరమైన పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖ పోర్టును సందర్శించిన కేంద్ర పోర్టులు

# నౌక, జలరవాణా శాఖ కార్యదర్శి సుధాన్స్‌పంత్






విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పోర్టు చైర్మన్ కె.రామమోహానరావు సెక్రటరీ షిప్పింగ్‌కు సాదర స్వాగతం పలికారు. చైర్మన్ వెంట పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ ఉన్నారు. పోర్టు సిఐఎస్ఎఫ్ యూనిట్ సెక్రటరీ షిప్పింగ్‌కు గాడ్ ఆఫ్ హానర్ ఇచ్చింది. అనంతరం పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలను పోర్టు చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెక్రటరీ షిప్పింగ్‌కు వివరించారు. పోర్టు పరిపాలన భవనంలోని బోర్డు రూములో పోర్టులో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై పోర్టు ఉన్నతాధికారులతో సెక్రటరీ షిప్పింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిపిపి బెర్త్‌ల కార్యకలాపాలు, సరుకు రవాణా, ఆర్థిక స్థితి, ఓఆర్ 1, 2 బెర్త్‌ల అభివృద్ధి యా ంత్రీకరణ, ఫై ఓవర్ల నిర్మాణపనులు, ట్రక్ పార్కింగ్ టెర్మినల కవర్డ్ స్టోరేజ్ సెడ్‌ల నిర్మాణం రైల్వే ట్రాక్‌ల విద్యుదీకరణ, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ పనులు వంటి అంశాలపై ఆయన పోర్టు అధికారులతో సవివరంగా సమీక్షించారు. పిపిపి, బిఒటి ఆపరేటర్లతో సెక్రటరీ షిప్పింగ్ సమీక్షను నిర్వహించారు. వారి ఆలోచన విధానాన్ని ప్రసంసించారు. అనంతరం పోర్టు యూనియన్ నేతలు వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సెక్రటరీ షిప్పింగ్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. పోర్టులో చేపడుతున్న అభివృద్ధి పనులపై సెక్రటరీ షిప్పింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేటు పోర్టులతో పోటీ పడుతూ అనేక సవాళ్లు ఆటుపోట్లను తట్టుకుని పోర్టును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చైర్మన్, సిబ్బందిని అభినందించారు. సరుకు రవాణాను మరింత పెంచేందుకు సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. దేశాన్ని తాము పని చేస్తున్న సంస్థను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత క్రమశిక్షణతో కష్టించి పని చేయాలని సూచించారు.

## అప్పన్న ధ్వజస్తంభానికి బంగారు పూత



సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి ప్రధాన ఆలయ ధ్వజస్తంబానికి 24 క్యారెట్స్ బంగారు పూత వేసేందుకు సిఎంఆర్ సంస్థ ముందుకు వచ్చిందని ఈఓ త్రినాధ్‌రావు తెలిపారు. గతంలో ఈ ప్రతిపాదన ఇదే సంస్థ తీసుకుంది. ధ్వజస్తంబం పొడవు 51 అడుగుల (361 చదరపు అడుగులు) ఒక చదరపు అడుగుకు 3 గ్రాముల బంగారం పడుతుంది. అంటే మొత్తం 1080 గ్రాముల బంగారం పడుతుంది.

## రౌడీషీటర్ ఆత్మహత్య

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ఓ రౌడీ షీటర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి తిక్కవానిపాలెం, వాడపేటకు చెందిన తిక్కాడా శ్యామ్ (31) శనివారం సుమారు 9 గంటల సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకొన్న కంచరపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడు రౌడీషీటర్ శ్యామ్‌పై దొంగతనం, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. కాగా గంజాయి కేసులో శ్యామ్ జైలు శిక్ష అనుభవిస్తూ ఇటీవలే బెయిల్‌పై బయటకొచ్చాడు. ఈ నేపథ్యంలో శ్యామ్‌కు కోర్టు నుండి వారెంట్ రావడంతో దీనిని జీర్ణించుకోలేక మనస్థాపం చెందిన శ్యామ్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కంచరపాలెం సీఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పోలీసులు తప్పుడు కేసులు పెట్టడం వల్లే శ్యామ్ మృతి చెందాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం

### మన జగనన్నకు అండగా నిలుద్దాం..

### ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



7లో

## భద్రతపై అవగాహనను పెంచిన ఆర్ఐఎన్ఎల్

### వారం రోజుల పాటు భద్రత వేడుకలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లోని సెంట్రల్ మెయింటెన్స్ మెకానికల్ (సిఎంఎం) విభాగం ఈనెల 20 నుంచి 25 వరకు నిర్వహించిన భద్రతా అవగాహన వారోత్సవం ముగింపు కార్యక్రమం శనివారం విశాఖ స్టీల్‌ప్లాంట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా వర్క్స్‌సిజిఎం బి కె మొహంతి హాజరయ్యారు, మెకానికల సిజిఎం పి కె సారంగి ఉత్తమ్ బ్రహ్మ జిఎం ఎన్ కె రౌత్, హెచ్ఓడి సేఫ్టీ ఇంజనీరింగ్ విభాగం గణేష్‌కుమార్ హుద్ సిఎంఎం అధ్యక్షత వహించారు. బి కె మొహంతి రినిల్ ఉద్యోగులను ఉద్దేశించి 1/సి మాట్లాడుతూ భద్రతా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడంలో సిఎంఎం విభాగం తీసుకున్న ప్రయత్నాలను ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ అభివృద్ధిలో భద్రత





పాత్రను నొక్కి చెపుతూ ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. సిఎంఎం ఉద్యోగులచే ప్రదర్శింపబడిన భద్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే సేఫ్టీ స్కిట్‌ను ముఖ్యఅతిధి, కార్యక్రమానికి హాజరైన సభ్యులందరూ బాగా అభినందించారు. భద్రతా అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల సారాంశాన్ని ప్రదర్శించే వీడియోను కూడా ప్రదర్శించారు. అనంతరం వారం రోజులపాటు నిర్వహించిన సేఫ్టీ డిబేట్, ఎస్సే రైటింగ్, సేఫ్టీ స్లోగన్‌లు క్విజ్ సేఫ్టీ హౌస్‌కీపింగ్ తదితర పోటీల విజేతలకు ముఖ్య అతిధి ఇతర ప్రముఖులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు సంఘాల నాయకులు పాల్గొన్నారు. రినిల్ సిబ్బందిలో భద్రతా అవగాహనను పెంపొందించడంలో సిఎంఎం విభాగం సిబ్బంది చేపట్టిన చొరవను వారు ప్రశంసించారు.

## ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాలను జయప్రదం చేద్దాం

### - భక్తులకు స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పిలుపు



7లో

## ఉపమాక ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



7లో

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలి





### ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సిద్ధార్ధ్ జైన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

వచ్చేనెల 16వ తేదీన నిర్వహించబోవు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లలో ఎటువంటి లోటు పాట్లు జరగకుండా చూడాలని అధికారులను ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులు సిద్ధార్ధ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంను ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులు సిద్ధార్ధ్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్ట్రాంగ్ రూమ్‌లను, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా రిసెప్షన్ కౌంటర్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సమయంలో చేపడుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు హుసేన్ సాహేబ్, భాస్కర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీతమ్మధార తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్, జివిఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు సాయిబాబాను అభినందించిన ఎంపీ సత్యవతి : చిక్కాల రామారావు

పాయకరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సిపి పబ్లిక్‌వింగ్ అధ్యక్షుడుగా కాపు సామాజిక వర్గానికి చెందిన పాయకరావుపేట వైసీపి పట్టణశాఖ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా నియమితులైన సంగతి తెలిసిందే. సాయిబాబా నియామకంపై అన కాపల్లిఎంపీ సత్యవతి హర్షంవ్యక్తచేస్తూ సాయి బాబాకు శాలువాకప్పి అభినందించారు. పార్టీపట్ల చిత్తశుద్ధితో పనిచేయాలనిఎంపీసత్యవతి సాయి బాబాతో అన్నారు. ఈ సంధర్భంగా ఉమ్మడిజిల్లాల వ్యవసాయఅభివృద్ధిమండలిచైర్మన్ చిక్కాలరా మారావు ఆధ్వర్యంలో వైసీపినాయకులు కార్యకర్తలు శాలువాకప్పిపుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ పదవి రావడానికి ప్రధానకారణమైన చిక్కాల రామారావును కూడా సాయిబాబా అనుచరవర్గం అభినందించారు. ఈ సంధర్భంగాచిక్కాల రామారావు మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడిపనిచేసిన ప్రతివ్యక్తిని పార్టీ అధిష్టానంఎప్పుడూ గుర్తిస్తుందని ఇందులో భాగంగానే దగ్గుపల్లిసాయిబాబాని గుర్తించి అనకాపల్లిజిల్లాపబ్లిక్ వింగ్అధ్యక్షునిగా నియమించడం జరిగిందన్నారు. సాయిబాబా పార్టీకోసం మరి ంతకష్టపడి భవిష్యత్‌లో మరింత ఉన్నతపదవులు అధిరోహించాలని రామారావు ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపి పార్టీ మద్దత్తుతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న సుధాకర్‌ను త్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సాయిబాబా మాట్లాడుతూ పార్టీఅధిష్టానం తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పార్టీకోసం కష్టపడి పనిచేస్థాననిఅన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపి గెలుపేలక్ష్యంగా కార్యకర్తలు నాయకులు అందరినీ కలుపుకునిపనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపినాయకులు జొన్నకూటి సూరిబాబు, అచ్చిలు. కొప్పిశెట్టిమోహన్, తుమ్మల పల్లిసతీష్, నెలప ర్తినాగరాజు, అంబటి సీతారాం, పిరాదిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయండి

### హౌసింగ్ పిడి కూర్మినాయుడు ఆదేశాలు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



జగనన్న కాలనీలో పనులు వేగవంతంగా పూర్తిచేయాలని హౌసింగ్ పిడి కూర్మినాయుడు సంబందిత అధికారులను ఆదేశించారు. పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో జరుగుతున్నజగనన్న కాలనీ పనులను శనివారం పిడికూర్మినాయుడు పర్యవేక్షించారు. పనులు త్వరితగతినపూర్తి చేయాలన్నారు. సౌకర్యాలు లేవని విద్యుత్‌దీపాలు, రోడ్లు వేయాలని ఆదేశించారుజగనన్న కాలనీలో మౌళికసదుపాయాలు కల్పించాలని జెడ్పీటీసి లంకసూరిబాబు సమస్యలనుపిడికూర్మినాయుడుకు వివరించారు. జగనన్న కాలనీని సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

## వీనులవిందుగా గరుడసేవ

సింహాచలం, ప్రభాతవార్త



సింహగిరిపై కొలువుతీరివున్న వరహాలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం గరుడసేవ ఉత్సవంను భక్తులు వైభవంగా జరిపించారు. స్వామికి సుప్రభాతసేవ, అభిషేకం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పింగారు. గోవిందరాజు సన్నిధిలోని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గరుడాళ్వార్ మండపంలోని వేదికపై దేవతామూర్తులను అధిష్టింపజేశారు. సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పుణ్యాహావచనం పూజలు చేవారు. వేదమంత్రాలతో స్వామి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. తర్వాత గరుడ వాహనంపై స్వామి ఉత్సవమూర్తిని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేడు జెడ్డంగిలో ఉచిత కంటి వైద్యశిబిరం : సర్పంచ్ కొంగర మురళీకృష్ణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ తెలిపారు. కాకినాడ గైగోలుపాడు ప్రాంతంలో ఉన్న అంజు కంటి ఆసుపత్రి వారు ఈవైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నారని, ఆపరేషన్ అవసరమైన వారు ఆరోగ్యశ్రీకార్డు, ఆధార్ కార్డు, పాత మెడికల్ రిపోర్టులు వెంట తీసుకుని రావాలన్నారు.

## ఎపిఆర్ కళాశాల విద్యార్థినులకు గుడ్‌టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ ఆర్.విజయ్‌మోహన్‌రావు అద్యక్షతన రాజవొమ్మంగి ఎస్‌ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆద్వర్యంలో విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై సచివాలయ మహిళా కానిస్టేబుల్ విజయకుమారి అవగాహన కల్పించారు. మగవారు ఆడవారితో ఏవిధంగా ఎలా ప్రవర్తించాలనే అంశంపై విజయకుమారి వివరించారు. పోక్సో చట్టంపై ఎస్‌ఐ గోపి నరేంద్రప్రసాద్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మైనర్ బాలికలు జరిగే నేరాలుపై పరిశీలన జరిపిన పిదప పోక్సో చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్‌ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, ఎఎస్‌ఐ చిన్నబ్బాయిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ మోహన్‌రావు, వైస్‌ప్రిన్సిపాల్ సంతోషికుమారి, మేఘమాల, పార్వతి, జయశ్రీ, హైమ,అమ్మాజీ, కోమలి, దుర్గాభవాని, గంగాభవాని, సిబ్బంది కనిగిరి దుర్గాప్రసాద్, గణపతి పాల్గొన్నారు. అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాద్యాయురాలు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి అద్యక్షతన జెడ్డంగి ఎస్‌ఐ కె.షరీఫ్ ఆద్వర్యంలో విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై మహిళా కానిస్టేబుల్ యం.శివరామలింగేశ్వరి అవగాహన కల్పించారు. పోక్సోచట్టంపై ఎస్‌ఐ వివరించారు. కానిస్టేబుల్ లు ప్రసాద్‌రెడ్డి, దుర్గారావు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మండలానికి గుర్తింపు తేవాలి

### ఎపిఆర్ ప్రిన్సిపాల్ విజయ్ మోహన్‌రావు





రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఈనెల 17 తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో అత్యున్నత మార్కులను సాదించి మండలానికి మంచిపేరు తేవాలని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ మోహన్‌రావు విద్యార్థినులకు సూచించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలను వ్రాయనున్న 149 విద్యార్థినులకు మొదటి సంవత్సర విద్యార్థినులు అభినందనల (వీడ్కోలు) కార్యక్రమంలో విద్యార్థినులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చేసారు. ఆత్మీయ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ సంతోషికుమారి, పార్వతి, జయశ్రీ, హైమ అమ్మాజీ, కోమలి, దుర్గాభవాని, గంగాభవాని, సిబ్బంది కనిగిరి దుర్గాప్రసాద్, గణపతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే 'పోక్సో' కింద చర్యలు

### రావణాపల్లి బాలికల పాఠశాలలో కొయ్యూరు సిఐ అవగాహన

కొయ్యూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



బాలికలపట్ల అసభ్యంగా ప్రవర్తించినా,లేక అసభ్యకరమైన దృశ్యాలు చూపించినా, తాకరానిచోట తాకిన సెక్షన్67(బి) ఐటియాక్ట్ మరియు పోక్సోచట్టం సెక్షన్14 ప్రకారం నిందితులపై కఠినచర్యలు తీసుకుంటామని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు హెచ్చరించారు. శనివారం మండలంలోని రావణాపల్లి గిరిజనసంక్షేమ బాలికల ఆశ్రమోన్నతపాఠశాల విద్యార్థినులకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు కొన్ని విషయాలను వివరించడం జరిగింది. విద్యార్థినులు సమాజంలో మంచి,చెడులపై అవగాహన కలిగియుండాలన్నారు. చెడుగా ప్రవర్తించేవ్యక్తులకు దూరంగా ఉండేందుకు ప్రయత్నించారు. ఎవరివల్లనైనా ఇబ్బందులు ఎదురైతే నిస్సిగ్గుగా తమకు తమకు ఎదురైన ఇబ్బందికర, అసభ్యకరసంఘటనను ఉపాధ్యాయులద్వారా తమకు తెలియజేయాలని, నిందితులపై చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మృధుభాషిణి, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 'మాటు'వేసి.. వేచి చూసి..ఆపై 'వేటు'వేసి..

### గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

కొయ్యూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ముందస్తు సమాచారంతో మాటువేసి, కొద్దిసేపు వేచిచూసిన పోలీసులు ఆపై చాకచక్యంగా వ్యవహరించి గంజాయినిందితులను పట్టుకున్న సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. ముందస్తుసమాచారంమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు, మంప ఎస్‌ఐలు రాజారావు, లోకేష్‌కుమార్, ఇతరసిబ్బంది శనివారం మండలంలోని చీడిపాలెంశివారులో మాటువేసే ఉద్ధేశ్యంతో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా చింతపల్లి నుండి కాకరపాడు మీదుగా ఏలేశ్వరంవైపు రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురువ్యక్తులు వస్తూ, అప్పటికే చీడిపాలెంశివారులో వాహనతనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులనుచూసి బైక్‌లను వెనక్కిమళ్లించి పారిపోవడానికి ప్రయత్నించగా, కొయ్యూరు, మంప ఎస్‌ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి వారిని వెంబడించి పట్టుకుని తనిఖీ చేయగా వారివద్దనున్న రెండులగేజి బ్యాగుల్లో 8 కిలోలగంజాయి ప్రత్యక్షమైంది. దీనితో అక్రమంగా గంజాయి రవాణా తరలిస్తున్నారని గుర్తించి వారివద్దనుండి గంజాయితో పాటు ఒకపల్సర్,ఒక హోండాలివో, ఒక మొబైల్‌ఫోన్ స్వాధీనంచేసుకుని వారిపై కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. కాగా వారిలో ఇద్దరు మైనర్‌లు ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా వారు కోనసీమజిల్లా, ముమ్మిడివరం మండలానికి చెందిన అన్నంనేడిరవిచంద్ర, మట్టాఆకాష్‌రెడ్డి, ములగాటినాగేంద్ర, దొమ్మేటిఅభినవ్‌గా గుర్తించినట్టు పోలీసులు వివరించారు.

## ఎందరోదాతలు.. వారందరికీ అగ్నిబాధితుల 'వందనాలు'

### 'మేమున్నాం'అంటూ సాయమందించిన ఎంవివి, అనిశెట్టి చిరంజీవి

కొయ్యూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఆపదలో ఆదుకున్న ఎందరోదాతలు, వారందరికీ వందనాలు అంటూ మండలంలోని అంతాడపంచాయితీ, తాటిమానుపాలెంగ్రామ అగ్నిబాధితులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 22న తాటిమానుపాలెంలో గ్యాస్‌లీకేజి కారణంగా నాలుగుపూరిళ్లు దగ్ధమై, ఏడుకుటుంబాలు కట్టుబట్టలతో వీధిపడ్డ విచారకరసంఘటన తెలిసిందే. దీనితో ఎంతోమంది దాతలు గ్రామానికివెళ్లి తమకు తోచిన సాయాన్ని అగ్నిబాధితులకు అందిస్తూ తమ మానవత్వాన్ని సేవాగుణాన్ని చాటుకుంటున్నారు. ఇందులోభాగంగా శనివారం మేమున్నాము టీం గౌరవఅధ్యక్షులు, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, అధ్యక్షులు అనిశెట్టిచిరంజీవి నేతృత్వంలో నేతలు సర్పంచ్ సుర్లచంద్రరావు, కాకూరుచంద్రరావు, పాంగిరాజుబాబు, జగిలెబాలరాజు, కయ్యంరాజు, ఉల్లిగంగరాజు, సుర్లదేముడురాజు, మాదల జగదీష్ కలిసి అగ్నిబాధితులకు రూ.10వేల ఆర్థికసాయంతోపాటు 350కిలోల బియ్యం, నిత్యావసరసరుకులు, రూ.10వేల విలువచేసే నూతనవస్త్రములు పంపిణీచేసారు. కాగా మేముఉన్నాముటీం నిర్వహించిన ఈ సేవాకార్యక్రమానికి పెదపాటిసత్తిరాజు, గంగిశెట్టిరామకృష్ణ, మాకాడనాని, దిబ్బానాని, సురబోయినశ్రావణ్‌కుమార్, మూలపర్తిదారబాబు తమవంతు ఆర్థికసహకారంమందించారు. వారందరికీ మేమున్నాముటీం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. కాగా దాతలసహకారంతో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్టు టీంఅధ్యక్షుడు అనిశెట్టిచిరంజీవి తెలిపారు.

## సారాబట్టీపై పోలీసులు దాడి : 50 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

### 15 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడు అటవీ ప్రాంతం సారాబట్టీపై శనివారం జెడ్డంగి ఎస్‌ఐ కె.షరీఫ్ సిబ్బందితో కలిసి దాడులను చేసారు. సారాతయారీకి సిద్ధం చేసిన 50 లీటర్ల బెల్లం ఊటను ద్వంసం చేసి 15 లీటర్ల సారాతో ఓవ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్‌ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐ కె.షరీఫ్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, దుర్గారావు, ఎపియస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టా సాధించిన గిరిజన విద్యార్థిని ఉజ్వలారాణి

### పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్న బాలిక

కొయ్యూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఏజన్సీలోని మారుమూలగల ఓ గిరిజనవిద్యార్థిని దేశరాజధాని న్యూఢిల్లీలో ప్రముఖుల చేతుల మీదుగా పిహెచ్‌డిపట్టా అందుకోవడంతో పలువురు ఆ విద్యార్థినిని అభినందనలతో ముంచెత్తుతున్నారు. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికిచెందిన గిరిజనుపాధ్యాయులు సీదరి సన్యాసిరావు, సుజ్ఞానరత్నం దంపతుల కుమార్తె సీదరి ఉజ్వలారాణి ఈనెల 24న న్యూఢిల్లీలోని 61వ కాన్వకేషన్ ఐఎఆర్‌ఐలో ఐకార్ డైరెక్టర్‌జనరల్ నుండి పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. ఈమె న్యూఢిల్లీ 53వ ఐఎఆర్‌ఆర్‌కాన్వకేషన్ నుండి గతంలో ఎంఎస్‌సి(అగ్రికల్చర్) డిగ్రీ కూడా అందుకున్నారు. అంతేగాక ఈమె ఐకార్ జెఆర్‌ఎఫ్ అందించిన ఫెలోషిప్ ద్వారా పిహెచ్‌డిలో విద్యాభ్యాసంచేసింది. ఈమె ప్రస్తుతం 2017నుండి ఆంగ్రావులో అగ్రికల్చర్ ఎకనామిక్స్ విభాగంలో అసిస్టెంటుప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా తాను డాక్టర్ అవ్వాలని, దేశానికి సేవచేయాలని చిన్నతనంలో కలలు కనేదాననని దురదృష్టవుశాత్తూ తనకు మెడిసిన్‌సీటు దక్కలేదని పిహెచ్‌డి పట్టాదారుదారురాలు సీదరి ఉజ్వలారాణి వాపోయారు. ఈమె నిరంతరకృషి, పట్టుదలతో అగ్రకల్చర్ ఎకనామిక్స్‌లో అత్యున్నతడిగ్రీ సాధించడంపై పలువురు అభినందిస్తున్నారు.

## తాణాంలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

పరవాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గ్రామ దేవత పరదేశిమాంబ అమ్మవారి పండుగ సంభరాల్లో భాగంగా మండల స్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ కన్నూరు దేవి అద్వర్యంలో కన్నూరు యువసేన పిజెఆర్ యువసేన సభ్యుల సహాయసహకారాలతో నిర్వహిస్తున్నారు. తాణంలో జరిగే ఈ పోటీల్లో 34 టీంలు పాల్గొంటున్నాయని సర్పంచ్ కన్నూరు వెంకటరమణదేవి తెలిపారు. గ్రామంలో ఈ ఏడాది పరదేశిమాంబ అమ్మవారి పండుగను వైభవంగా నిర్వహించడానికి గ్రామ కమిటి అద్వర్యంలో అనేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొనే వారికి గ్రామంలో కొందరి ఆర్థిక సహాయంతో నగదును బహుమతిగా అందజేయనున్నామని తెలిపారు. క్రికెట్ పోటీలను మాజి జెడ్‌పిటిసిపైల జగన్నాధరావు, అనకాపల్లి మార్కెట్ కమిటి మాజి వైస్ ఛైర్‌మేన్ టిడిపి నాయకులు కన్నూరు వెంకట రమణ,వసంతరావు, వెంకటరమణ,ఆర్ సన్యాసిరావు తదితరులు సందర్శించి ఆట ప్రదేశంలో వారికి కావల్సిన సౌకర్యాలు కల్పించారు.

## మండలంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

### టిడిపి మండల సమావేశంలో మాజీ మంత్రి బండారు

పరవాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి సమిష్ట కృషి ఉండాలని మాజి మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం మండల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ సమావేశం అద్యక్షులు వియ్యపు చిన్నా అద్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజి మంత్రి బండారు మాట్లాడుతు ఏన్నికల్లో తెలుగుదేశం అభ్యర్ధి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు పనిచేయాలని అందరు ఐకమత్యంగా ఉంటే తమ పార్టీ అభ్యర్థి గెలుపును దేశ పార్టీ అద్యక్షులు చంద్రబాబుకు కానుకగా ఇవ్వవచ్చని అన్నారు.ఈ సమావేశంలో మాజి ఎంపిపిలు పైల జగన్నాధరావు, మాసవరపుఅప్పలనాయుడు, నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, రాయవరపు దేముడు,గొర్లిశ్రీనువాసరావు,గొర్లి కనకారావు,మండల తెలుగుమహిళా అద్యక్షురాలు వరలక్ష్మి,మండల తెలుగుయువత అద్యక్షులు పైల అక్కునాయుడు,బాలాజి నాయుడు, అభినాయుడు,వర్రి చంద్రశేఖర్,పైల బుజ్జి,ముత్యాలురావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి : చుక్కా వరలక్ష్మి

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం 58వ వార్డు పిలకవానిపాలెంలో శనివారం జరిగింది. విశాఖ మార్కెట్ కమిటీ డైరక్టర్ చుక్కా వరలక్ష్మి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ అభ్యర్దించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులవిందల కృష్ణ, కన్వీనర్ సూర్యప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మద్దతు ఇవ్వండి

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన వైసీపీ పట్టభద్రుల శాసనమండలి సభ్యత్వానికి పోటీ చేయనున్న పారిశ్రామిక ముద్దు బిడ్డ, ప్రజాసమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు, విద్యావేత్త సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా కోరమండల్ గ్రౌండ్లో వాకర్స్ క్లబ్ సభ్యులు, శ్రీహరిపురం ఎంఐజీ పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి మార్చి 13వ తేదీన జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కార్యక్రమంలో నైస్ వాకర్స్ కమిటీ సభ్యులు రామకృష్ణ, టెలికామ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ కె.సంతోష్, సచివాలయ కన్వీనర్లు లక్ష్మీనారాయణ, రాంజీ, పుల్లేటికుర్తి సూర్యారావు, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## పరీక్షల పట్ల భయం, అవగాహన లోపమే ఓటమికి కారణం : సతీష్‌మాకేనా

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



పరిక్షల పట్ల భయం, అవగాహన లోపమే ఓటమికి కారణం అవుతుందని, ప్రముఖ వ్యక్తిత్వ నిపుణులు సతీష్‌మాకేనా వ్యాఖ్యానించారు. గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేటు పాఠశాలల(జిప్సా) అధ్యక్షుడు పాలవలస భాస్కర్‌రావు ఆధ్వర్యంలో టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో 10వ తరగతి విద్యార్దులకు పరిక్షలలో ఉత్తీర్ణత ఎలా సాధించాలో అవగాహన కల్పించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరుకు మోటివేషనల్ తరగతులను అనంతరం మాథ్స్, ఫిజికల్ సైన్స్, నాచురల్ సైన్స్, సోషల్ వంటి సబ్జెక్టులలో విద్యార్దులకు ప్రత్యేక శిక్షణను డిప్యూటీ ఈవో గౌరీశంకర్‌రావు అందించారు. ఈ సందర్బంగా డిప్యూటీ ఈవో మాట్లాడుతూ మారిన నూతన పరిక్షా విధానంలో ఎటువంటి భయాందోళనలకు గురివాద్దని సూచించారు. సాయి గణపతి పాలిటెక్నిక్ కాలేజ్ సౌజన్యంతో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయి ప్రారంభించారు. కార్యక్రమంలో జిప్సా కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, రాము, మురళీ, జగన్, బాబూరావు సుమారు 50ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు, సుమారు వెయ్యి మంది విద్యార్దులు పాల్గొన్నారు.

## సంస్కార్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



సంస్కార్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం ప్రారంభమయింది. ముఖ్య అతిధులుగా బిజెపి నాయకులు, ఎన్ఎఫ్‌డీబీ మెంబర్ సిరసపల్లి నూకరాజు, జనసేన నాయకులు రౌతు గోవిందరావు విచ్చేసి ప్రారంభించారు. విద్యార్దులు వారి కాన్సెప్టులను చక్కగా వివరించారు. ఈ సందర్బంగా అతిధులు మాట్లాడుతూ విద్యార్దుల్లో ప్రతిభ ఇటువంటి ఎగ్జిబిషన్‌ల ద్వారా తెలుస్తుందని కొత్త విషయాలను కూడా తెలుసుకోగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధినేత శ్రీనివాసరావు, టీచర్లు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గొరుసు కుటుంభానికి అండగా వంశీరెడ్డి

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



గంగవరం పోర్టులో గొరుసు సత్యారావు చనిపోవడం చాలా బాధాకరమని ఆయన కుటుంభానికి అండగా తాను ఉంటానని 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి హామీ ఇచ్చారు. శనివారం సత్యారావు పెదకర్మ సందర్బంగా ఆయన కుటుంభాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వంశీరెడ్డి మాట్లాడుతూ సత్యారావు ఇటీవల లారీ యాక్సిడెంట్‌లో చనిపోయారని అన్నారు. ఏ కుటుంభంలోనైనా పెద్ద దిక్కు కోల్పోతే ఆ లోటు ఎవరూ తీర్చలేనిదని అన్నారు. తన వంతు సహాయంగా 50వేల రుపాయలను అందించడమే కాకుండా బాధిత కుటుంభానికి ఏ అవసరం వచ్చిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో గొరుసు సత్యారావు నాయుడు, గొరుసు గురునాధ్‌రెడ్డి, గొరుసు చినఅప్పారావు, గొరుసు సత్యం, గొందేశి తోట, సత్యారావు, అప్పారావు, జి.సతీష్, జి.సత్తిరెడ్డి, భద్ర, ఆనంద్, ప్రసాద్, గొందేశి అప్పలరెడ్డి, హరిబాబు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలంటూ ఎమ్మెల్యే ప్రచారం

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేటు స్కూల్ సంఘం(జిప్సా)సభ్యులందరికీ మార్చి 13వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థి సుధాకర్ అని, ఆయన గెలిస్తే ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, ఎన్నెటి రమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు, సంపంగి ఈశ్వరరావు, వానపల్లి ప్రసాద్, గంగులూరి రోజారాణి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడే వారికి తప్పక గుర్తింపు లభిస్తుంది: ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



వైసీపీలో కష్టపడే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని అర్హత ఉన్న వారందరికీ పదవులు లభిస్తాయని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఇటీవల జిల్లా మహిళ అధ్యక్షురాలుగా నియమితులైన కృపాజ్యోతి, సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన రాధా, ఐటి వింగ్ అధ్యక్షుడుగా నియమితులైన బొండా ఉమామహేష్‌లను గాజువాక మహిళ నాయకురాలు గంగులూరి రోజారాణి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మార్దుపూడి పరదేశి, ఎన్నెటి రమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, గొందేశి శ్రీనివాసరెడ్డి, సంపంగి ఈశ్వరరావు, ఇసుకపట్ల మీరా, ములకలపల్లి వెంకటేష్, ధనాల ఉమా, కాకినాడ పెంటారావు, వానపాల ప్రసాద్, పాము రామశాస్త్రీ, ములకలపల్లి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న శీలంశెట్టి విశ్వేశ్వరరావు

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఏషియా వేదిక్ రీసర్చ్ యూనివర్సిటీ(హోసూర్, తమిల్‌నాడు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ సేవకుల విభాగంలో గాజువాక నియోజకవర్గం అక్కిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన శీలంశెట్టి విశ్వేశ్వరరావు డాక్టరేట్‌ను అందుకున్నారు. షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో గత 25ఏళ్లగా శ్రీమణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం కోశాధికారిగా ఉంటూ ఎన్నో సంఘ సేవలను చేసి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్బంగా శనివారం బెంగుళూరులో సంస్థ అధ్యక్షుడు బీఆర్ బసవరాజ్ చేతుల మీదుగా విశ్వేశ్వరరావు డాక్టరేట్‌ను తీసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ డాక్టరేట్‌తో తనపై మరింత బాధ్యతలు పెరిగాయని మరిన్ని సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటానని అన్నారు. ఇన్నేళ్లగా తనకు సహకరించిన తోటి సేవా సంఘ ప్రతినిధులకు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేపాడ చిరంజీవిని గెలిపించండి: తోటరత్నం

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించండి అంటూ విశాఖ పశ్చిమనియోజకవర్గం 63వ వార్డులో శనివారం విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం ప్రచారం చేశారు. ప్రతీ ఇంటికి వెళ్లి చిరంజీవికి మొదటి ఓటు ప్రాధా న్యత ఇవ్వాలని అధికార పార్టీ చేసిన అన్యాయాలను ప్రతీ రోజు ప్రత్యక్షంగా చూస్తున్నామని కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తులసి, భవాని, శ్రీవాణి, భారతి, శ్యామల, గాయత్రి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటును వైసీపీ అభ్యర్థి సుధాకర్‌కు వేసి గెలిపించాలి

గాజువాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మొదటి ప్రాధాన్యత ఓటును వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 72వ వార్డు వైసీపీ అధ్యక్షులు సిరట్ల శ్రీనివాస్(వాసు) అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సచివాలయ కన్వీనర్ రాజాన వెంకటరావు, విజయ, ఆదిలక్ష్మి, నాగమణి, వాసవి నాయుడు, మధు, దీప్తి, భవాని, వరలక్ష్మి, జగన్, సచివాలయ గృహసారధులు పాల్గొన్నారు.

## హిందీ ఉపాధ్యాయులకు పరీక్షణపై శిక్షణ



భీమునిపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భారతీయ శిక్షణ సంస్థాన్, మైసూర్ (సి.ఐ.ఐ.ఎల్) ముఖ్య కార్యాలయంలో భారతదేశంలోని దక్షిణ భారత రాష్ట్రం లోని హిందీ ఉపాధ్యాయులకు పరీక్షణ, మూల్యాంకనం, ఐటెం రైటింగ్‌పై శిక్షణ జరిగినదని తాటితూరు పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు టీ.ఎస్.వి.ప్రసాద్‌రావు తెలిపారు. ఈ కళశాలలో ప్రస్తుతం అమలవుతున్న పరీక్షలు అనగా సిబిఐ, ఫార్మేటివ్, సమ్మె టు అసెస్మెంట్‌పై విస్తృత చర్చ జరిగినదని, ఆరు నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు సంవత్సరంలో ఎన్నిసార్లు పరీక్షలో నిర్వహించాలి. ప్రశ్న పత్రంలోని ప్రశ్నలను కామ టెన్సిల వారీగా ఏ విధంగా తయారు చేయాలి అనే విషయాలపై విస్తృత చర్చ జరిగినదని, ఈ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్‌లోని జరుగుతున్న పరీక్షల ప్రశ్నాపత్రం నిర్మాణానికి ఎంతో ఉపయోగపడతున్నదని తెలిపారు. ఈ కార్యశాలకు ఆంధ్రప్రదేశ్ నుంచి హిందీ విభాగంలో ఎస్సీఈఆర్టీ వారు కేవలం ఇద్దరిని మాత్రమే సెలెక్ట్ చేశారని దానిలో విశాఖ జిల్లా నుండి తాను ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మొదటగా ఈ కార్యక్రమానికి ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాపరెడ్డికి, హిందీ కో–ఆర్డినేటర్ మేరీకి, విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న నూతన ఎడ్యుకేషన్ పాలసీ 2020 గురించి సమగ్ర సమాచారం, ప్రశ్నల నిధిని, సబ్మిట్ చేసినందుకు తనకు సర్టిఫికెట్‌ను సీఐఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ పంకజ్ దివేది ప్రధానం చేశారని తెలిపారు. ప్రసాదరావు మైసూర్లో సర్టిఫికేట్స్ అందుకున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, సర్పంచ్ శిరిగిడి సంతోషి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ప్రసాదరావుకు అభినందనలు తెలిపారు.

## వాహనాలకు బహిరంగ వేలం

భీమునిపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భీమునిపట్నం ఎస్.ఇ.బి. స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 8 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు, ఒక కారు (టాటా ఇండికా 2000 మోడల్) మొత్తం 11 వాహనాలను 27వతేదీ సోమవారం సాయంత్రం 4గంటలకు భీమునిపట్నం ఎస్.ఇ.బి. స్టేషన్ ఆవరణలో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరెంటెండెంట్ వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయబడును. కావున బహిరంగ వేలంలో పాల్గొనేవారు ముందుగా ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవాలసిందిగా కోరుచున్నామని వేలంలో హెచ్చు పాటదారుడు పాటలో పాడిన సొమ్ము, 18% జి.ఎస్.టి. కలిపి వెంటనే చెల్లించవలెనని ఇన్‌స్పెక్టర్, ఎస్.ఇ.బి. స్టేషన్, భీమునిపట్నం తెలిపారు.

## గురుస్వామి గాడు తాతినాయుడుకు ఆసియా వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం



భీమునిపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భీమునిపట్నం రూరల్ మండలం లక్ష్మీపురం శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త, ఆధ్యాత్మికవేత్త గురుస్వామి గాడు తాతినాయుడుకు ఆసియా వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ మేరకు శనివారం ఆసియా వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ తమిళనాడు రాష్ట్రంలో గల హొసూర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గురుస్వామి, ఆధ్యాత్మిక వేత్త గాడుతాతినాయుడుకు సామాజిక సేవారంగంలో కృషి చేస్తున్నందుకు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. తాతినాయుడు సామాజిక సేవా రంగంలోను, ఆధ్యాత్మికవేత్తగాను ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ శాశనసభ్యులు డా.కె.ఏ మనోకరన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్.కృష్ణ, మద్రాస్ హైకోర్టు న్యాయవాది డా.ప్రవీణ్ పాల్ రిటైర్ జడ్జ్ డా.జె.హరిదాస్, వివిఎస్ యూనివర్శిటీ హెచ్‌ఓడీ డా.తలారి మాల కొండయ్య తదితరులు పాల్గొని సామాజిక సేవా, క్రీడా, కళా రంగంలోను, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రాముఖ్యత కలిగిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ఉపాధ్యక్షులు డా.పైల అధిమోహన్ రెడ్డి, విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం ఛైర్మన్ భీమునిపట్నం జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, భీమునిపట్నం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు బోని బంగారు నాయుడు, విశాఖపట్నం జిల్లా నాగవంశము సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు శ్రీను, సింగనబంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, కృష్ణంరాజుపేట శ్రీ రామ ఆలయం ఛైర్మన్ గుద్దాల ఎల్లయ్య, ఉపాధ్యాయులు కనకల సన్యాసినాయుడు, మజ్జిపేట గ్రామ మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు, శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం గురుస్వాములు కరుభుక్త అప్పలనారాయణ, నీలాపు సూర్యనారాయణ, కంరుభుక్త వెంకన్న, బమ్మిడి బంగారునాయుడు, తమిళనాడు రాష్ట్రంలో గల హొసూరు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని గురుస్వామి, ఆధ్యాత్మిక వేత్త గాడు తాతినాయుడును అభినందించి, పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు. గురుస్వామి తాతినాయుడు భీమునిపట్నం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠంను నిర్మించి గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ అయ్యప్పస్వామి వారి నిత్యాన్నదాన కార్యక్రమంను అన్నదాతలు సహాయ సహకారాలతో కార్తీకమాసంలో వేలాదిమంది మాలాధారణ కలిగిన దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ, శ్రీ అయ్యప్ప స్వామి వారి పూజా కార్యక్రమాలను శబరిమలై ఆలయ ప్రధాన మేల్ శాంతులు, తంత్రిలును సైతం గ్రామీణ ప్రాంతాలకు తీసుకు వచ్చి అనేక ఆధ్యాత్మిక పడి పూజా కార్యక్రమాలు చేపట్టారు. గురుస్వామి తాతినాయుడుకు గౌరవ డాక్టరేట్ రావడంతో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లాన హరిప్రసాద్, పైల అధిమోహన్ రెడ్డి గురుస్వామి, భక్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపు టిడిపిదే


### -భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ



భీమునిపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ వేదిక, ఎన్నికల కార్యచరణ రూపకల్పనకై నియోజకవర్గ నాయకులను సమావేశపరిచారు. ఈ కార్యక్రమంలో ఉత్త రాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని ఉద్దేశిస్తూ గీతం విద్యాసంస్థల అధినేత, విశాఖ పార్లమెంట్ అభ్యరి మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అనేది చాలా ప్రతి ష్టాత్మకమైన కీలకమైన పదవి అని ఇప్పుడు రాష్ట్రంలో పట్టభద్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీ అవగా హన కలిగిన వ్యక్తి అని అలాగే ఆయన కూడా వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు కావడం వల్ల పట్టభద్రుల సమస్యలపై స్పష్టత కలిగి ఉపాధ్యాయ యూనియన్లలో సత్సంబంధాలు కలిగిన వాడు కావడం మన తెలుగుదేశం పార్టీ తరపున ఈ ఎన్నికలో విజయం సాధిస్తారని తెలిపారు. అలాగే భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు మాట్లాడుతూ ఈ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మన రాష్ట్రానికి చాలా ప్రతిష్టాత్మకమైన తీర్పు ఇచ్చే విధంగా ఇప్పుడు ఉన్న వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వానికి సరైన హెచ్చరిక చేసే విధంగా అందరి సమిష్టి కృషితో విజయాన్ని చేకూర్చి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకతను చాటి చెప్పాలని ఈ ఎన్నికల్లో ఘనవిజయం అని తెలిపారు. ఈ సమావేశంలో వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షు లు కసిరెడ్డి దామోదర్ రావు, విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి, భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర సెక్రెటరీ పిల్ల వెంకట రావు, రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ గొలగాని సన్యాసిరావు, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, 98 వార్డు కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహ, 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, విశాఖ పార్ల మెంట్ జనరల్ సెక్రెటరీ పాసర్ల ప్రసాద్, పద్మనాభం మండలం పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమణ, ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస 1,2,4,5,6,8,98వార్డ్ పార్టీ ప్రెసిడెంట్‌లు తమ్మిన సూరిబాబు బడి గంట నీలకంఠం, పాసి నర్సింగరావు, నాగోతి సత్యనారాయణ, దాసరి శ్రీనివాసరావు, చెట్టుపల్లి గోపి, పంచదారల శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు బోయ వెంకటరమణ, సెక్రెటరీ సోడిపిల్లి నారాయణరావు, పార్లమెంట్ కార్యదర్శి వాండ్రాస్ అప్పలరాజు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిట్ట సురేష్, మీసాల సత్యనారాయణ రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి వానపల్లి సత్య, రాష్ట్ర టిఎన్‌టియుసి జనరల్ సెక్రెటరీ నాగోతి శివాజీ, విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ బోడపూడి దొరబాబు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, ఉపాధ్యక్షురాలు వాసుపల్లి పోలమ్మ, నియోజకవర్గ యువత అధ్యక్షులు షినగం రామకృష్ణ, ఉపాధ్యక్షులు పాసి త్రినాధ్‌కుమార్, జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ, వాణిజ్య విభాగ అధ్యక్షులు తాత్రాజ్ అప్పారావు, జనరల్ సెక్రెటరీ గుండు గోవిందరావు (చిన్నబాబు), ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట్టియాడ రెడ్డి బాబు మామిడి లోవ సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి) వానపల్లి ముత్యాలరావు (ఈశ్వరరావు) తాళ వలస ఎంపీటీసీ పోరాట రమణ పద్మనాభం మండల యువత అధ్యక్షులు కాళ్ళ సత్యనారాయణ జగన్నాథం గణేష్ రెడ్డి మోటూరి కనకరత్నం, దేవుళ్ళు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతమ్మరాజు సుధాకర్‌ని గెలిపించాలి



గొలుగొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏటి గైరంపేట గ్రామపంచాయితీలో ఇంటింటికి తిరిగిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతమ్మరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ మండల సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతా రామ్ మాజీ ఎంపీటీసీ పాముదాజు మాజీ సర్పంచ్ అప్పల నాయుడు కోమిర సర్పంచ్ పాము రాజు సచివాలయ కన్వీనర్ సత్యవతి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ సుర్ల రమణ ప్రచారంలో పాల్గొన్నారు.

## వసతి గృహాలకు మరమ్మత్తు పనులు పూర్తి



భీమునిపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున సూచనలతో భీమునిపట్నం మండలం నందు 10 వసతి (హాస్టల్స్) గృహాలకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టుటకై దివీస్ లాబ్స్ సంస్థ వారు సమ్మతించి మొదటిగా ఐడబ్ల్యూహెచ్ సి హాస్టల్ ఫర్ గర్ల్స్ నందు రూ.59.17 లక్షలతో మరమ్మత్తులు పూర్తి చేశారు. వీటిలో భాగంగా భవనంపై కప్పు, గోడలు, ఫ్లోరింగ్‌లకు అవసరంగు సివిల్ మరమత్తులు, అన్ని గదులకు చెక్కతో చేసిన గుమ్మాలు, కిటికీలు తొలగించి కొత్త అల్యూమినియం ఫ్రేమ్‌లతో చేసిన వాటిని అమర్చడం, బాత్రూమ్‌లు నందు కావలసిన టైల్స్ వెయ్యడం, అన్ని లెవరేటరీ కప్‌బోడ్స్ పూర్తిగా మార్చడం, ఫ్యాన్స్, లైట్స్, కావలసిన ఎలక్రికల్ పనులు, భవననానికి పూర్తీగా రంగులు, రోడ్ నుండి భవనం వరకూ సీసీ ఫ్లోరింగ్, కొత్త గేట్లు, ప్రహరీ గోడకు మరమ్మత్తులు మొదలగు అన్ని పనులూ పూర్తి చేశారు. శనివారం స్వయంగా ఈ భవనాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ సందర్శించి పనుల నాణ్యతను పరిశీలించి దివీస్ సేవలను ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ కోరిన మేరకు చేసినటువంటి అభివృద్ధి పనులను స్వయంగా కలెక్టర్ పరిశీలించడం అనేది తాను మొట్టమొదటి సారిగా చూస్తున్నానని దివీస్ డైరక్టర్ మధుసూదనరావు దివి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భీమిలీ ఆర్.డి.ఓ. భాస్కరరెడ్డి, మండల తహాశీల్దార్ వేణుగోపాల్, ఎమ్.డి.ఓ. వెంకటరమణ, జీవీఎంసీ జోనల్ కమీషనర్ బి.రాము, సోషల్ వెల్ఫేర్ జేడీ రమణమూర్తి, బీసీ వెల్ఫేర్ డి.డి శ్రీదేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులకు పద్మనాభ ఎంపీపీ కె రాంబాబు సన్మానం



పద్మనాభం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎం అప్పల నాయుడు జిల్లా రైతు విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పద్మనాభ మండలంలో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయంలో పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు ఘనంగా శాలువతో సత్కరించి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ రైతులు సమస్యలపై దృష్టి పెట్టి న్యాయం చేయాలని కోరారు. రైతు విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన ఎం.అప్పలనాయుడు మాట్లాడుతూ భీమిలి శాసనసభ్యులు ముత్యంశెట్టి శ్రీనివాసరావు సేవలను గుర్తించి నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి వన్నెతెస్తానని రైతు సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పద్మనాభ వైసిపి నాయకులు టి.నరసింహానాయుడు తలాడపద్దు జి.పద్మనాభ స్వామి రేవిడి ఎంపీటీసీ ఎస్ సూరప్పుడు రేవిడి సర్పంచ్ కోనరమణ పద్మ మండల క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు జాన్ అబ్రహం పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

ఆనందపురం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఆనందపురం మండలం సత్తరువు జంక్షన్ వద్ద గత నెల 30వ తేదీన అనారోగ్యంతో పడి ఉన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. సుమారు 60 సంవత్సరాల గల గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో సత్తరువు జంక్షన్ వద్ద పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈమేరకు వృద్ధుడిని చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అప్పటినుండి చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతుడు ఆచూకీ తెలిసినవారు స్థానిక సీఐ 7382296908, ఎస్సై 7382296911 సంప్రదించాలని కోరారు.

## చెట్టుపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సందడి



నర్సీపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు 94 తరగతి విద్యార్థులు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాఘవనాయుడు, పాఠశాల కమిటీ ఛైర్మన్ సముద్రాలు, రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ ఛైర్మన్ సముద్రాల మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల కమిటీ, తల్లిదండ్రుల సహకారం చాలా ముఖ్యమైందన్నారు. అదే విధంగా ఇక్కడ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటున్నారన్నారు. రాబోయే పదో తరగతి విద్యార్థులు కూడా పరీక్షల్లో బాగా రాయడం ద్వారా తమ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గజాల సూరిబాబు, ఇన్నం రమణ, యర్రంశెట్టి పాపారావు, పూడి చక్రవర్తి గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ గృహాలను పరిశీలించిన ఆర్డిఓ జయరాం



నర్సీపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీ పనులను శనివారం నర్సీపట్నం ఆర్డిఓ జయరాం పరిశీలించారు. వేగంగా గృహాలు పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. సర్పంచ్ కన్నయ్య నాయుడుతో మాట్లాడుతూ గృహాల నిర్మాణంలో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పోస్టర్లు తొలగింపు



నర్సీపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నంలో అనుమతులు లేని ఫ్లెక్సీలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం తొలగించారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు మోడ్ ఆఫ్ కాంటాక్ట్ కింద రాజకీయ పార్టీలు తమ ప్రచారానికి పన్నులు చెల్లించాలన్నారు. పన్ను చెల్లింపు చేయకుండా చేస్తున్న ప్రచారం అంటే ఫ్లెక్సీలు కట్టడం తదితర ప్రచారాన్ని అడ్డుకుంటామని తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నర్సీపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం వివేకానంద కళాశాలలో నేటి సమాజంలో మహిళల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే కరెంట్ ఎఫైర్స్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ కార్యదర్శి దేవాడ సత్యనారాయణ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని, మహిళలకు స్టార్ వనిత, పరిపూర్ణ మహిళ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విజేతలకు మార్చి 8వ తేదీన బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ తర్వాత పెరగనున్న భూములు ధరలు



నర్సీపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నర్సీపట్నంలో మెయిన్ రోడ్డు విస్తరణ తర్వాత భూముల ధరలు మరింత పెరుగుతాయని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు పేర్కొన్నారు మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ అప్రూవల్ తర్వాత రోడ్డు విస్తరణ కార్యక్రమం వేగంగా ఉంటుందని తెలిపారు. మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో అందరికీ ఆమోద యోగ్యమైన ప్లాన్ ఉంటుందన్నారు. కమిషనర్ కనకారావు, టిపిఓ వెంకటేష్ పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ నేపథ్యంలో అధికారుల కీలక సమావేశం

నర్సీపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణలో కీలక ఘట్టానికి శనివారం శ్రీకారం చుట్టారు. ఆర్డీవో హెచ్.వి.జయరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేష్, ఇన్‌చార్జ్ తహశీల్దార్ అన్నాజీ రావు, డివిజనల్ సర్వేయర్లు రమణ పాల్గొన్నారు. సోమవారం సూత్రప్రాయంగా మెయిన్ రోడ్డు సెంట్రల్ లైన్‌లను ప్రజలందరి సమక్షంలో ప్రారంభించాలని నిర్ణయించారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలన్నారు.

## 30 మంది ఆర్టీసీ డ్రైవర్లను పాడేరు డిపోకు బదిలీ చేయాలి

### ఐటీడీఏ పిఓకు వినతి



పాడేరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ ద్వారా ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల్లో 30 మంది 2016 ఆర్టీసీ డ్రైవర్లుగా ఎంపికయ్యారని ఆర్టీసీ ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ వెలిఫేర్ అసోషియేషన్ పాడేరు డిపో ప్రధాన కార్యదర్శి తురక గంగాధర రావు పేర్కొన్నారు. బ్యాక్ లాగ్ ద్వారా ఎంపికైన 30 మందికి 2018లో తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్లుగా నియమించారని ఆయన తెలిపారు. అయితే నాటి నుంచి నేటి వరకూ ఏజెన్సీకి చెందిన 30 మంది తూర్పుగోదావరిలో ఆర్టీసీ డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారని, వారిని పాడేరు డిపోకు బదిలీ చేయాలని కొరుతూ పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణకు పిఓ ఛాంబర్‌లో అందజేసినట్టు ఆర్టీసీ ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ అసోషియేషన్ పాడేరు డిపో ప్రధాన కార్యదర్శి తురక గంగాధరరావు తెలియజేశారు. ఈ ప్రాంతానికి చెందిన డ్రైవర్లు కావడంతో అక్కడ వాతావరణం పడక అనారోగ్యానికి గురవుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, కార్మికులు చికిత్సలు కోసం విశాఖ వెళ్ళవలసి వస్తుందని, మెడికల్ సర్టిఫికేట్ కోసం విశాఖపట్నం వెళ్లి రావడానికి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని గంగాధరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి న్యాయం జరిగేలా పాడేరు డిపోకు బదిలీలు చేయాలని ప్రధాన కార్యదర్శి తురక గంగాధరరావు విజ్ఞప్తి చేశారు. అలాగే కార్మికులకు న్యాయం చేయాలని ఆర్టీసీ ఈడి పాడేరు డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తురక గంగాధరరావు పేర్కొన్నారు.

## వృద్ధురాలికి ఇల్లు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



పాడేరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోపాలకృష్ణ రోణంకి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గంగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న లగిశపల్లి పంచాయితీ పార్వతీపురం కూడా చిన్నమ్మకి ట్రై సైకిల్ ఇచ్చిన సందర్భంలో కలెక్టర్ సుమిత్ కుమార్‌కి కూడా చిన్నమ్మ స్థితిగతులను, అలాగే చిన్నమికి కాళ్లు కూడా లేవని నివసించడానికి ఇల్లు కూడా లేదని గంగరాజు కలెక్టర్ వివరించగా కలెక్టర్ వెంటనే స్పందించి చిన్నమ్మికి కాళ్లు లేవని ఆమెకు నివసించుటకు ఇల్లు లేదని వివరించిన వెంటనే ఇల్లును నిర్మించుట కొరకు 1,50,000 కలెక్టర్ మంజూరు చేశారని ఇంతటి దయా హృదయం గల కలెక్టర్ సుమిత్ కుమార్‌కు గంగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి అభ్యర్థి సుధాకర్‌ని గెలిపించుకుందాం

### లగిసపల్లి, గుత్తులపుట్టు పంచాయితీల్లో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విస్తృత ప్రచారం



పాడేరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించుకుందామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. పాడేరు మండలం లగిసిపల్లి, గుత్తులపుట్టు పంచాయితీలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి సుధాకర్‌ని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్‌ను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు చేసిన మేలును వివరించే ప్రయత్నం చేశారు. ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలిస్తే చేకూరబోయే లబ్ధిని అందరికీ వివరించారు. సంక్షేమ సారథి జగన్‌మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని కోరారు. విద్యావంతుడు, మేధావి అయిన సీతంరాజు సుధాకర్ గెలుపు చాలా కీలకమని చెప్పారు. సుధాకర్‌ని గెలిపిస్తే జగన్మోహన్ రెడ్డిని గెలిపించినట్టు అవుతుందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉత్తమ సంక్షేమ పాలన అందించాలని అంటే ఈ ఎన్నికల్లో విజయం చాలా అవసరమని చెప్పారు.

## ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలను జయప్రదం చేద్దాం...

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా మార్చి మూడవ తేదీన ఉపమాక గ్రామం శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాలకు భక్తులు అందరూ రావలసిందిగా స్థానిక పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు కోరారు. శనివారం ఉదయం కొరుప్రోలు గ్రామంలో ఆయన ఇంటి వద్ద దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి పెండ్లి పత్రికను ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గొల్ల బాబురావు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణోత్సవాలకు సంబంధించి దేవాలయంలో చేపడుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం ఉచిత ప్రసాదాలు అందజేయాల్సిందిగా చెప్పారు. ఆలయంలో కళ్యాణోత్సవంలో చేపట్టే పనులకు సంబంధించి స్థానికంగా ఉన్నటువంటి వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సహకారం తీసుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. స్వామి వారి ఉత్సవ ఏర్పాటుకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులతో చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. కళ్యాణోత్సవం జరిగే మార్చి మూడో తేది శుక్రవారం స్వామివారి దర్శనానికి వస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపమాక ఎంపీటీసీ కొల్లాటి పార్వతి బుజ్జి, వైఎస్ఆర్సిపి నాయకులు శీరం నరసింహమూర్తి, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం...

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైకాపా ఎంపిక చేసిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించేందుకు పట్టభద్రులందరూ సహకరించాలని, పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్ల బాబురావు కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు దేవవరం, గుడిచెర్ల గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను కలిశారు. ఆ సందర్భంలో వారిని సుధాకర్‌కు ఏ విధంగా ఓటు వేయాలో వివరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రధానంగా సచివాలయం ఉద్యోగుల నియామకం తదితర విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించారని, ఇటువంటి ముఖ్యమంత్రిని చూడలేమని భవిష్యత్తు తరాలకు జగన్ లాంటి ముఖ్యమంత్రిని చూడాలంటే, ఉత్తరాంధ్రలో సుధాకర్‌ను గెలిపించుకొని సత్తాను చాటాలని ఎమ్మెల్యే కోరారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు లోడగల చంద్రరావు గొర్ల నరసింహమూర్తి, సీరం నరసింహమూర్తి, గొర్ల బాబురావు అల్లు రమణ, నల్లల రామకృష్ణ, యలమంచిలి సూరి సత్తిబాబు, సత్తిబాబు, పోతురాజు తదితరులు ఉన్నారు.

## ఉపమాక ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ


నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉపమాక వేంకటేశ్వరస్వామి క్షేత్రాన్ని శనివారం రాత్రి జిల్లా ఎస్పీ గౌతమీశాలి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్రను ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు ఎస్పీకి వివరించారు. ఇక్కడి ఆలయంలో జరిగే పలు విశిష్ట కార్యక్రమాల గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ కుటుంబసభ్యుల పేరుతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్టాత్మంగా జరిగే స్వామివారి కళ్యాణోత్సవాల్లో భాగంగా మార్చి 3న జరిగే ప్రత్యేక కార్యక్రమాలు, సేవల గురించి ప్రసాదాచార్యులు ఎస్పీకి వివరించారు. మాఢవీధుల్లో తిరువీధి సేవ, రథోత్సవం, కళ్యాణోత్సవానికి ఎంత సమయం పడుతుందని ఆమె అడిగారు. ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులు, ఆలయ అధికారులను ఆమె ఆదేశించారు. ఉత్సవాలకు సంబంధించిన బందోబస్తు వివరాలను నర్సీపట్నం డిఎస్పి ప్రేమ్‌కుమార్, సి.ఐ.జి. నారాయణరావు, ఎస్ఐ శిరీషలతో మాట్లాడారు.

## సీతంరాజు విజయానికి అహర్నిశలు కృషి చేయాలి

మాడుగుల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టబద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీతంరాజు సుధాకర్ విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ శనివారం సాయంత్రం చోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇటీవలే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు,జడ్పిటిసిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్లను ఎలా కలవాలి అనే విషయం మీద పలు సూచనలు చేసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతమ్‌రాజు సుధాకర్ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలికి ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక కాబడిన కోలా గురువులుని నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు జడ్పిటిసిలు శాలువలతో సత్కరించారు.



## గొల్లగూడెం నీటి పథకం పున:ప్రారంభం... తీరిన నీటి సమస్య



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

గొల్లగూడెం గ్రామానికి నీటి సరఫరా పున:ప్రారంభమైంది. సంబంధిత నీటి పథకం విద్యుత్ మోటార్ మరమత్తులకు గురవ్వటంతో గడిచిన అయిదు రోజులుగా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయి, స్థానిక ప్రజలు నీళ్ళ కోసం నానా అవస్థలు పడ్డారు. దీంతో సర్పంచ్ సరోజిని శనివారం యుద్ధ ప్రాదిపదికన అట్టి నీటి పథకం విద్యుత్ మోటార్ మరమత్తులు చేయించి, ప్రజలకు తాగునీరు సరఫరా చేపించారు సర్పంచ్ సరోజిని మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో నీటి పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎక్కడా నీళ్ళ కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు తదితరులున్నారు.

## ఏజెన్సీలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

రంపచోడవరం, ఫిబ్రవరి 25ప్రభాతవార్త



పీఎంపీలు, ఆర్ఎంపీలు ప్రభుత్వ అనుమతులు లేకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించిన ఎడల తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారి ఛాంబర్లో ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని మండలాల పరిధిలో గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా ఏ గ్రామంలోనైనా ఆర్ఎంపీ డాక్టర్లు పీఎంపీ డాక్టర్లు అనుమతులు లేకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించిన ఎడల తగుచర్యలు తీసుకొనుటకు అన్ని మండలాలకు సంబంధించిన తహశీల్దార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అదే విధంగా ఏజెన్సీలోని అన్ని మండలాలలో మెడికల్ అండ్ హెల్త్ శాఖ ద్వారా అనుమతి పత్రాలు ఉన్న వారు మాత్రమే వివిధ రకాలైన ల్యాబ్‌లు నిర్వహించాలని లేనియెడల అటువంటి వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. అదే విధంగా ఆర్ఎంపీలు, పిఎంపీలు మెడికల్ క్యాంపులు నిర్వహించకుండా అదేవిధంగా అనుమతులు లేకుండా ల్యాబ్‌లు నిర్వహిస్తున్న వాటిపై ఎప్పటికప్పుడు పరివేక్షించాలని రంపచోడవరం ఎడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అనూషను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు.

## జాతీయ స్థాయి క్యొరుగి, పూమ్‌సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

చోడవరం/ మధురవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఇటీవల అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన 5వ కేడేట్ క్యొరిగి, పూమ్ సే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలో రాష్ట్రం నుండి 30 మంది బంగారు పతకాలు సాధించారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ శనివారం తెలిపారు. వీరు ఈ నెల 25 తేది నుండి 27 తేదీ వరకు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, గచ్చిబౌలి, జిఎంసి బాలాయోగి ఇండోర్ స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యారనీ తెలిపారు. వీరిలో ఈ నెల 24న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీమ్ బయలుదేరింది. వివిధ జిల్లాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీమ్‌లో 12 సం.ల నుండి 14సం.ల వయసు గల కేడేట్ డివిజన్‌లో పూమ్‌సేలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి విద్యార్థు లు ఎం.పూజిత, ఎం.మోహన్, షేక్ వహీద బసీర్, డి.కృష్ణవేణి, డిఎస్ఎస్ అంజని ప్రియ ఉన్నారన్నారు. అలాగే క్యోరుగి, పూమ్‌సే డివిజన్‌లో విజయనగరం విద్యార్థులు, ఎస్.సాయి కిషోర్, ఎం.రేణుక శ్రీకరణి, కేవిఎన్‌జి వెంకటాద్రి, ఐ లక్ష్మిదర్‌లు, వి.హిమశ్రీ, టి.లాస్య, టి.వరుణ్, పివిఎన్ జేశ్వర్, రోహిత్, శ్రీకాకుళం విద్యార్థులు కెట తేజా అస్వని, డి.జోషిని, కృష్ణహరిక, ఎస్.లికిత్, ప్రకాషం విద్యార్థులు మేరీ స్టెల్లా, ఐ శ్రావ్య, బి.లక్ష్మి అక్షరశ్రీ, జాన్‌పాల్, జి.వరుణ్, వి.జాల్ క్రిష్పర్ కృష్ణ జిల్లా షణ్ముక ప్రియ, అనంతపూర్ జిల్లా నుంచి జి.ఎం.విశ్వతేజ్, ఈస్ట్ గోదావరి నుంచి ఎన్.చక్రి, నెల్లూరు జిల్లా నుంచి పి.రాకేష్‌వర్మలు బంగారు పతకాలు సాధించారని వివరించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా (చోడ వరం) విద్యార్థులు బీలా సరక్ష, ఎం.హేమశ్రీ, షేక్ జహీద, వి.జషిక రోజ్‌లు కాంస్య పతకాలు, డిడి దీప్యా, కొసిరెడ్డి లావణ్య, బి.సాయిప్రణయ్, వి.చరణ్, వి.లక్మణ్‌లు రజత పతకాలు సాధించారనీ తెలి పారు. వీరంతా 5వ క్యొరుగి, పూమ్‌సే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యారు. జాతీ యస్థాయి పోటీలకు ఆంధ్రపదేశ్ టీమ్ మేనేజర్‌గా ఎం.లక్ష్మి నారాయణ, రిఫరీలుగా ఎం.గౌతమ్, పి. అకిల్, కోచ్‌లుగా డివి రమేష్, రామాంజనేయులు, పి.రవిలు ఎంపిక అయ్యారని అన్నారు. క్రీడాకారులం దరిని తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.హర్ష వర్ధన్‌ప్రసాద్, సెక్రటరీ, టెక్నికల్ చైర్మన్‌లు తైక్వాండో శ్రీను, ఎల్‌టి చంద్రమౌళి, టెక్నికల్ ఇన్‌చార్జ్ డివి చారీ, సలామ్, రవిగన్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ పి.గణేష్ కుమార్, ఆర్గనైజింగ్ కన్వీనర్, ట్రెజరర్ చవల చంద్రశేఖర్‌లు అభినందించారని ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పల్లం మురళీ కృష్ణ తెలిపారు.

## శిల్పారామంలో నేడు శాస్త్రీయ నృత్య ప్రదర్శన

పీఎం పాలెం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

శిల్పారామం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 26న సాయంత్రం 6గం.కు శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదిర్శంప బడునని శిల్పారామం పరిపాలనాధికారి తెలిపారు.

## డిగ్రీ విద్యార్థుల్లో మోసాలపై అవగాహన

పాడేరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో సెమినార్ హాల్‌లో విద్యార్థులకు సైబర్ మ్యారేజ్ ఆన్‌లైన్ మోసాలు రోడ్డు సేఫ్టీ రాష్ డ్రైవింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ అండ్ సైబర్ క్రైమ్స్‌పై ఎంపీలు పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ అంశాల పట్ల బాగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా.వసుమ చిట్టిబాబు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా మీ గోల్‌ను నెరవేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్.రసూల్ ఎన్ఎస్ఎస్ పీఓస్ పి.రమేష్, జి.గౌరీ శంకరరావు, ధర్మారావు అర్జునరావు మత్స్యరాజు మణికుమార్ పీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

## కర్రి ప్రభాకర్ రావు, రత్నమణి కుమారుల కుల వివాదంపై జిల్లా కలెక్టర్ విచారణ వాయిదా

### ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర వెల్లడి

పాడేరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త

విశాఖపట్నం నివాసి బిసి-విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన కర్రి ప్రభాకర్ రావు ఎస్టీ వాల్మీకి ఉప తెగకు చెందిన శెట్టి రత్నమణి (రిటైర్డ్ ఎక్సైజ్ డిఎస్పి) దంపతులకు పుట్టిన పిల్లల కుల వివాదంపై శనివారం పాడేరు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరగవలసిన విచారణ వాయిదా వేసినట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర వెల్లడించారు. గిరిజనేతరుడైన కర్రి ప్రభాకర్ రావుకు గిరిజన స్త్రీ శెట్టి రత్నమణి (రిటైర్డ్ ఎక్సైజ్ డిఎస్పి)లకు పుట్టిన పిల్లలు కుల వారసత్వాలు విశ్వబ్రాహ్మిణ్ కులానికి చెందుతారని, వారి కుమారులు స్వరూప్ దయానంద్, వివేకానంద స్వరూప్, ఆత్మానంద స్వరూప్‌లకు ఎస్టీ హోదా ఇవ్వటమేమిటి అరకులోయ మండలం లోతేరు గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసి ఆ తీర్మానం కాపీని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు గ్రామసభ కార్యదర్శి కిల్లో నొళో అందజేశారని రామారావు దొర తెలిపారు. గ్రామసభ తీర్మానం ఆధారంగా అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ లోతేరు గ్రామసభ అధ్యక్షులు, గ్రామ పంచాయితీ సర్పంచ్ గుబాయి కొలాపతి, ఉపాధ్యక్షుడు పాంగి చిరంజీవి, కార్యదర్శి కిల్లో నొళోలపోతు అరకులోయ తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, లోతేరు కార్యదర్శి, డిడిఓ డి.గోపీనాథ్, గురుమూర్తులకు విచారణకు నోటీసులు జారీచేశారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేసినట్టు రామారావు దొర తెలిపారు. ఈ కార్యక్రమానికి అడ్వకేట్ వి.మోహన్‌రావు, జిఎస్ఎయు జిల్లా అధ్యక్షులు బుద్దే సుమన్, శెట్టి వెంకటరావు, గుబాయి శ్రీరాములు, శెట్టి అశోక్, పట్నాసి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఉద్యోగాలకు దరఖాస్తుకు ఆహ్వానం

పాడేరు ఫిబ్రవరి 25ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శిక్షణ శాఖ వారి సహకారంతో ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కొరకు దరఖాస్తులు కోరుతున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా, డి.ఎస్.డి.వో జి.ప్రశాంత్ కుమార్ శనివారం తెలిపారు. ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని చెప్పారు. డిప్లొమా పాస్ (సివిల్, అగ్రికల్చర్ మినహాయింపు), డిగ్రీ బిఎస్సీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు.

## సరుకులు సరఫరా పెండింగ్ లేకుండా చూడండి : డీఎస్ఓ శివ ప్రసాద్

పాడేరు, ఫిబ్రవరి 25ప్రభాతవార్త



ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకులు వెబ్‌సైట్లో పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్ ఆదేశించారు. శనివారం పాడేరు మండలం వంతాడపల్లి, పాడేరు ఒకటి, రెండు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్ఓ సరుకుల పంపిణీ జరుగుతున్నప్పటికీ వెబ్‌సైట్లో పెండింగ్ చూపిస్తుండటం పట్ల అసహనం వ్యక్తం పరిచారు. వారి వారి పరిధిలో వీఆర్ఓ, డిజిటల్ సహాయకులు ఎప్పటికప్పుడు లాగిన్ అయి సరుకుల పంపిణీ వివరాలు నమోదు చేసి పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలుంటే జిల్లా కో-ఆర్డినేటర్ సునీల్ లేదా శికుమార్‌ను సంప్రదించి సాంకేతిక సహాయం పొందాలని సూచించారు.

## డైరీ ఆవిష్కరణ



పాడేరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌తో ఏపీసీపీఎస్ఈఎ డైరీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్ఈఎ జిల్లా అధ్యక్షుడు మసాడా ఈశ్వర్ రాష్ట్ర నాయకులు జె.కూర్మరావు ఆర్థిక కారదర్శి సింగోయ్ లొహిత్ జిల్లా అడ్వైజర్ మోరి మోహన్ జిల్లా నాయకులు చింతర్ల మధుబాబు జిల్లా నాయకులు చపాలి యువరాజ్ జిల్లా యూ.ఉపాధ్యక్షుడు వి.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాటి కల తాత్కాలికంగా నెరవేరింది



మోతుగూడెం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఐదు సంవత్సరాల క్రితం చింతూరు ఐటిడిఏ పిఓగా పనిచేసిన జి.చినబాబు గిరిజనుల అభ్యున్నతి కోసం ముందస్తూ ఆలోచన స్ఫూర్తితో అంతరాష్ట్ర సరిహద్దు సీలెరు నదిపై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు కోసం శ్రమించిన భగీరధుడు. పరిసర గిరిజన గ్రామాల గిరిజన ప్రజల తరపున పలువురు మీడియా మిత్రులు బ్రిడ్జి సమస్యను ఆనాడు ఆయనకు విన్నవించటం జరిగింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే వనదేవత జాతరకు వేలాదిగా ఒడిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రా సరిహద్దులో వున్న పోల్లూరు జలపాతం వద్ద అమ్మవారికి జరిపించే మంగళ స్నానంనకు తరలివస్తారు. ఆ సమయంలో గిరిజనులు సీలేరు నదిపై పడవ దాటి రావాటానికి గంటల కొలది సమాయాన్ని వెచ్చించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టిమర్లపై (పడవలు) భయభ్రాంతులతో తీవ్ర ఇబ్బందులు పడి నది దాటి జలపాతం వద్దకు చేరేవారు. ఆ సమస్యకు పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణం చేస్తే బాగుంటుదని పరిసర ప్రజలు పలుమార్లు ప్రభుత్వాలకి విన్నవించుకున్నారు. భారీ బడ్జెట్‌తో బ్రిడ్జి నిర్మాణం చేయాలంటే ఆంధ్రాకు నిధులు కొరతతో కష్టసాధ్యమయ్యే పని అని భావించారు. తక్కవ బడ్జెట్‌తో పర్యాటక రంగానికి అనుగుణంగా వుండేలా రోప్ వే బ్రిడ్జి నిర్మాణం చేస్తే బాగుంటుందని ముఖ్యంగా ఒడిస్సా గిరిజనుల పండుగ ఆంధ్రా సరిహద్దుతో ముడిపడి వుండటంతో వారి అభివృద్ధికి మల్కనగిరి ఐటిడిఏ ఏటా కోట్లది రూపాయలు ఖర్చు చేస్తుండటంతో రోప్ వే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తే మంచిదని భావించారు. ఆయన ఆనాడు ఒడిస్సా ప్రభుత్వం మల్కనగిరి జల్లా అధికారులకు ఓ నివేదికను కూడా తయారు చేసి పంపించారు. జాతరకు వచ్చే జన ప్రవాహన్ని దృష్టిలో పెట్టుకున్న ఒడిస్సా ప్రభుత్వం శాశ్వత బ్రిడ్జి నిర్మాణం చేయుటకు నిధులు మంజురు చేసింది ప్రజల కోసం పాటుపడే నాయకుడైనా, అధికారి అయిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వుంటారు. అనటానికి నిదర్శనమే నాటి పిఓగా పనిచేసిన ఆయన పనితీరుకు ప్రతిఫలంగా ఒడిస్సా ప్రభుత్వం రూ.9కోట్లతో పర్మినెంట్ బ్రిడ్జిని నిర్మాణం చేసేలా బడ్జెట్‌ను మంజూరు చేసింది. రెండు సంవత్సరాల నుండి ఆ పనులు రెండు పిల్లర్లతో నిర్మాణం జరిగింది. వివిధ కారణాలతో జాప్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. 27న సోమవారం జరిగే మన్యం కొండ జాతర కోసం ప్లాటింగ్ జెట్ బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన ఒడిస్సా ప్రభుత్వం పూర్తిచేసింది. ఒడిస్సా ముఖ్యమంత్రి నవిన్ పట్నాయక్‌కు పలువు అభినందనలు తెలిపారు. ఎప్పుడు 10 వేల మంది భక్తులు వచ్చే ఈ జాతరకు అంత రాష్ట్ర సరిహద్దులను కలుపుతూ నడకదారిని సీలెరు నదిపై ఏర్పాటు చేయటం తో సుమారు 20 వేల మంది వరకు వచ్చే ఆస్కారం వుందని స్థానికులు అధికారులు అంచనా వేస్తున్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్.పి సతీష్ కుమార్ ఈ జాతరను విజయవంతంగా శాంతిభద్రతలతో భక్తులకు అసౌకర్యం కలుగకుండా జరిపించాలని సంయుక్త రాష్ట్రాల ప్రజలకు కమిటీ సభ్యులకు అధికారయంత్రంగానికి సూచించారు. గతం పదిరోజులుగా స్థానిక పోలిస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ వాసంశెట్టి సత్తిబాబు ఉన్నతాధికారుల సూచనలు మేరకు తన సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలను ఏర్పాట్లు, బారికేడ్లను ఏర్పాటు చెయ్యటంలో శ్రమిస్తూ మరో ప్రక్క స్వచ్ఛంద సంస్థలతో చర్చించి వచ్చిన భక్తులకు మంచినీరు మజ్జిగ ఆహరపోట్లాలు అందించుటలో స్థానిక యువతకు సహకరిస్తు శ్రీ ముత్యాలమ్మతల్లి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా విధి నిర్వహణ కొనసాగిస్తున్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కార్యదీక్షతో పనిచేసే నాటి పిఓ నుండి నేటి పోలీసు అధికారుల సైతం విధి నిర్వహణ చేసే అందరికి కృతజ్ఞతలు అంటూ స్థానిక పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించండి

### సబ్ కలెక్టర్‌ను కోరిన పెదలబుడు సర్పంచ్ దాసుబాబు



అరకులోయ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పెదలబుడు పంచాయితీ పరిధిలో ఎంతో కాలంగా పరిష్కారం కాని లింబగూడ, నువ్వుగూడ, కొత్త బిష్టంగుడ, గడుగుడ, డోలిగుడ గ్రామాల్లో భూ సమస్యను పరిష్క రించి అక్కడ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పించాలని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్‌ను పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు కోరారు. భూ సర్వే పరిశీలన నిమిత్తం శనివారం అరకు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన సబ్ కలెక్టర్ అభిషేక్‌ను దాసుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకుని నాన్ సెటిల్‌మెంట్ గ్రామాలుగా ఉన్న ఐదు గ్రామాల సమస్యను విన్నవించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈ పంచాయితీని దత్తత తీసుకున్నప్పుడు సర్వే పూర్తిస్థాయిలో అవకముందే ప్రభుత్వం మారడంతో సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తమ పంచాయితీ పరిధిలో ఉన్న లింబగూడ, నువ్వు గూడ, కొత్త బిష్టంగుడ, గడుగుడ, డోలిగుడ గ్రామాల్లో సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందజేయాలని కోరారు. ఆ తర్వాతే మిగిలిన గ్రామాల్లో సర్వే నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని 2017వ సంవ త్సరం నుంచి అధికారులకు విన్నవించుకుంటూనేఉన్నామని, కానీ సరైన స్పందన రాకపోవడంతో రైతులంతా ఇబ్బంది పడుతున్నా రని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేక రైతులకు రావాల్సినటు వంటి రాయితీలను గాని, రైతు భరోసా గాని, పాస్ పుస్తకాలపై వచ్చే ఇతర రుణాలను గాని పొందలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అధికారులు త్వరితగతిన సర్వే నిర్వహించి ఆ ఐదు గ్రామాల్లో ఉన్నటు వంటి రైతులకు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్‌ను సర్పంచ్ దాసు బాబు కోరారు. అదేవిధంగా పెదలబుడు పంచాయితీ పరిధిలో ఉన్న ఆక్రమణలు తొలగించి ఆ భూమిని పంచాయితీకి అప్పగించాలని కోరారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

అరకులోయ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకులోయ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించబోయే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. కళాశాల సైన్స్ అధ్యాపకులు ఆధ్వర్యంలో ఈ పోటీలను వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు జాతీయ సైన్స్ దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు.

## గంజాయి పంట ధ్వంసం



హుకుంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

హుకుంపేట మండలం మత్స్యాపురం పంచాయితీ బంగారం మెట్ట గ్రామ పరిసరాలలో శనివారం గంజాయి పంటను ధ్వంసం చేశామని హుకుంపేట ఎస్సై బి.సతీష్ తెలిపారు. ముందస్తు సమాచారం అందడంతో గంజాయి పంటను ధ్వంసం తెలిపారు. అయితే ఈ గంజాయి పంటపై ఏసీబీలో ఉందని ఆ భూమి ఎవరనేది ఎవరు సాగు చేశారనేది దర్యాప్తు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన రైతులందరూ ఈ గంజాయి సాగుకు దూరంగా ఉండాలని వాటి బదులు అధిక లాభాలు అర్పించే పంటలను పండించాలని కోరారు. ఏ గ్రామంలోనైనా గిరిజన రైతులు ఈ గంజాయి సాగుకు చేస్తున్నట్టు సమాచారం అందితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 1/70 చట్టానికి తూట్లు పొడిస్తే ఊరుకునేది లేదు

### గిరిజన ప్రాంతం తెలుగుదేశం హయంలోనే అభివృద్ధి -గిరిజన హక్కులు చట్టాల్ని భంగం కలిగిస్తానంటే ఊరుకునేది లేదు -గిరిజనుల పక్షాన ఏ పోరాటానికైనా నేను సిద్ధం -టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి -50 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరిక

జి మాడుగుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



గిరిజన ప్రాంత హక్కుల్ని చట్టాల్ని కాలరాస్తామంటే ఊరుకునేదే లేదని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. శనివారం వంతల, సొలభం పంచాయితీలలో మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అభివృద్ధి జరిగిందంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని గిరిజన ప్రాంతంలో రోడ్లు సిసిరేంపులు డ్రైనేజీలు తదితరివి వేసి అభివృద్ధి చేసుకున్నామన్నారు అలాగే గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ప్రత్యేకమైన హక్కులు చట్టాలు ఉంటాయని దాన్ని భంగం కలిగించడానికి ఎవరు ప్రయత్నించవద్దని ఆమె అన్నారు.

## పసుపు, మిరియాల పంట కోత .. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ



జి.మాడుగుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

జి మాడుగుల మండలంలో స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ సమావేశ మందిరంలో ప్రధాన ఉద్యానవన పంటలైన పసుపు, మిరియాలు పంట కోత అనంతరం తీసుకొవాల్సిన జాగ్రత్తలపై రైతుభరోసా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకుడు, గ్రామ ఉద్యానవన సహాయకుడు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి ఐటిడిఏ పాడేరు పరిధిలో విధులు నిర్వహిస్తున్న కాఫీ విస్తరణ అధికారి, గ్రామ స్థాయిలో కాఫీ పంటపై విధులు నిర్వహిస్తున్న కాఫీ లైసన్ వర్కర్‌లకు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి, గ్రామస్థాయిలో వీధులు నిర్వహిస్తున్న వ్యవసాయం, అనుబంధ రంగాల అధికారులకు తాగు సూచనలు ఇచ్చామని తెలిపారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ పంట కొత్త అనంతరం పసుపు, మిరియాలు ఉత్పతులను మార్కెట్ మంచి ధరకు విక్రయించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ పసుపు రైతులు పసుపు తవ్విన తర్వాత దుంపలు, కొమ్ములను విడిగా ఉడకబెట్టి తేమశాతం ఆరేంతవరకు పంటను ఆరబెట్టి ఉన్నతమైన ధరకు విక్రయించాల్సిందిగా సూచించారు. మిరియాలు పంట కోసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

జి.మాడుగుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం పరిధి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం జి.మాడుగుల, మాతా శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు నిర్వహిస్తున్న పాలకొండ, ఎం.నిట్టాపుట్టు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి.జమాల్ భాష తెలిపారు. ముందుగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం జి.మాడుగులను సందర్శించి పి.హెచ్.సి ద్వారా రోగులకు అందిస్తున్న వైద్యసేవల గూర్చి వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. మాతృ, శిశు మరణాల నివారణకై వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తీసుకోవాలసిన చర్యలను వివరించారు. గర్భిణులకు సకాలంలో గుర్తించి తనిఖీల నిర్వహించాలని, కాన్పునకు సిద్ధంగా ఉన్న గర్భిణులను బర్త్ వెయిటింగ్ హెూమ్‌లలో చేర్పించి సుఖప్రసవాలు జరుగునట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పి.హెచ్.సిలో రోజువారి జరుగుతున్న సుఖప్రసవాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారికి, వైద్య సిబ్బందికి ప్రశంసించారు. తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, తల్లి పాలు పట్టే విధానం గూర్చి అవగాహన కలిపించారు. అనంతరం గర్భిణిలకు, శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు నిర్వహిస్తున్న పాలకొండ, ఎం.నిట్టాపుట్టు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేసి గర్భిణులకు, శిశువులకు జరుపుతున్న వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. మాతృ, శిశు మరణాల నివారణకై వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ ద్వారా తీసుకోవలసిన చర్యలను వివరించారు. గుర్తించిన గర్భిణీలకు, శిశువులకు సకాలంలో వ్యాది నిరోధక టీకాలు అందించునట్లు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలింతలకు, శిశువులకు అందిస్తున్న పౌష్టికాహారం, వైద్య సేవల గూర్చి వైద్య సిబ్బందికి, అంగన్వాడీ, ఆశా కార్యాకర్తలకు అడిగి తెలుసుకున్నారు. కాన్పునకు సిద్ధంగా ఉన్న గర్భిణులను బర్త్ వెయిటింగ్ హెూమ్‌లలో చేర్పించి ఆసుపత్రిలో సుఖప్రసవాలు జరుగునట్లు అవగాహన కలిపించాలని తెలియజేశారు. హాజరైన గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, తల్లి పాలు పట్టే విధానం గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి అవగాహన కల్పించారు. వేసివి కాలం ప్రారంభం అవుచున్నందున నీటి ద్వారా సంక్రమించు వ్యాధులు అనగా డయేరియా, డిసెంట్రీ, టైఫాయిడ్, కామెర్లు మున్నగు వ్యాధులు ప్రబలే అవకాసం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిలువ ఉంచిన ఆహార పదార్ధాలు తినరాదని, వేడిగా ఉన్నప్పుడే ఆహారం భుజించాలని తెలియజేశారు. పరిశుభ్రమైన కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని విద్యార్థులకు త్రాగేనీటి గూర్చి అంటువ్యాధుల గూర్చి, పరిసరాల పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను బోధించారు. ఆన్మోల్ యాప్ ద్వారా, ఎ.ఎన్.ఏం ఎ.పి హెల్త్‌యాప్‌లో పొందుపరుస్తున్న రిపోర్టులను పరిశీలించారు. ఏం.ఎస్.ఎస్ యాప్ ద్వారా నమోదవుతున్న గర్భిణుల వివరాలను ప్రభుత్వం ద్వారా వారికి అందుతున్న పారితోషకాలను ఎ.ఎన్.ఏం ట్యాబ్‌లో పరిశీలించారు. ఎం.నిట్టాపుట్టులో 104 వాహనం ద్వారా నిర్వహించిన హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు. రోగులకు అందించిన చికిత్సలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులను రికారులను పరిశీలించడం జరిగింది. పి.హెచ్.సి జి.మాడుగుల వైద్యాధికారి డా.శశికాంత్, పి.హెచ్.సి గెమ్మెలి వైద్యాధికారి డా.ఎస్.విగ్నేష్, 104 వాహన వైద్యాధికారి డా.బాలమురళీకృష్ణ, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లెలి సింహాద్రి, పి.హెచ్.సి జి.మాడుగుల ఆరోగ్య విస్తరణ అధికారి ఎన్.ప్రకాశరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యాకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి ఐ.టి.ఐ.లో స్వల్పకార కోర్సు ఉచిత శిక్షణ



చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

చింతపల్లి ప్రభుత్వ ఐటిఐలో నిరుద్యోగ యువతకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం క్రింద మూడు నెలల పాటు స్వల్పకార కోర్సు (ఎలక్ట్రికల్ డొమెస్టిక్ సొల్యూషన్)లో ఉచిత శిక్షణ ఇస్తు న్నట్టు ప్రిన్సిపాల్ కే.రాజారావు తెలిపారు. 10వ తరగతి సర్టిఫికెట్, ఆధారకార్డుతో చింతపల్లి ఐటిఐలో ఈనెల 28వ తారీఖు లోపు సంప్రదించాలని, మార్చి ఒకటి నుండి శిక్షణ ప్రారంభిస్తున్నామని తెలిపారు. శిక్షణానంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్ ఇచ్చి స్వయం ఉపాధి లేదా వారి ఆసక్తిని బట్టి వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఐటిఐలో సంప్రదించాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెంబర్లు


చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని, రాయపూర్ లో జరుగుతున్నటువంటి 85వ జాతీయ కాంగ్రెస్ ప్లీనరీ సమావేశానికి అల్లూరు సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వంతల సుబ్బారావు, పిసిసి నెంబర్‌లు కంకపాటి వీరన్నపడాల్ కొర్ర సూరిబాబు హాజరయ్యారు. ఈ ప్లీనరీలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గేకు ఈ ప్రాంత సమస్యలు వివరిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తకు తెలిపారు.

## నేమ్ బోర్డు పేరిట రెండు కోట్లు స్వాహా అనే ఆరోపణ అవాస్తవం

### ఎన్ఆర్‌జిఎస్ ఏపీఓ కొండబాబు




చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నేమ్ బోర్డ్స్ పేరిట రెండు కోట్ల స్వాహ చేసినట్లు జడ్పిటిసి పోతురాజు బాలయ్య ప్రతికాముఖంగా ఆరోపణ చేస్తున్నటువంటిది వాస్తవం లేదని ఎన్ఆర్‌జిఎస్ ఎపిఒ కొండబాబు తెలిపారు. దీనికి సంబంధించి మండలంలో 2020 బి21, 2021-22, ఆర్థిక సంవత్సరాల గాను 17 గ్రామపంచాయితీలో 1927 సూచిక బోర్డులకు గాను 69 లక్షల 33వేల 675 రూపాయలు తమ ఖాతాలో జమ కావడం జరిగిందని ఆప్రకటనలో ఎపిఒ పేర్కొన్నారు. ఆ సొమ్మును పంచాయితీలు వారీగా సారపరాదారుని నియమించి ఆయా గ్రామపంచాయితీలో నిర్మాణాలు జరుగుతున్నాయిని తెలిపారు. 17 పంచాయితీలలో ఇప్పటి వరకు జరిగిన పని రికార్డు చేసి రూ.50 లక్షల వరకు చెల్లించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన పనిని పూర్తిస్థాయిలో పరిశీలించి మిగిలిన సరఫరాదారులకు నగదు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సూచిక బోర్డులు పూర్తి చేయకుండా ఏ ఒక్క సరఫరాదారుడుకు పూర్తి స్థాయిలో నగదు చెల్లించలేదన్నారు. జడ్పిటిసి పోతురాజు బాలయ్య సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారాన్ని 13 డిసెంబర్ 2022న ఆయన కార్యాలయంనకు పంపించామని ప్రకటనలో తెలిపారు. నిరాధార ఆరోపణలు చేయడం తగదని, మండలానికి 69 లక్షల 33 వేల 675 రూపాయలు మంజూరు అయితే రెండు కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడవద్దు : సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్

చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మహిళలు విద్యార్థులు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ రమేష్ అన్నారు. శనివారం చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంగింగ్‌కు దూరంగా ఉండాల ని, శతకోటి ఆశలతో కళాశాల ఆవరణలోకి అడుగుపెట్టిన విద్యార్థులు సోదరభావంతో మెలగాలని చదువుల్లో సహకరించుకోవాలన్నారు. ఇంటర్నెట్ సెల్లో ఫోటోలు పెట్టి లైంగికంగా వేధించే వారికి కఠిన శిక్ష ఉంటుందని అన్నారు. జైలుశిక్షతో పాటు, భారీ మొత్తంలో జరిమానా విధించడం జరుగుతుం దన్నారు. వేధింపులకు గురిచేసి ఆనందించడం నాగరికత అనిపించుకోదని చదువుకోవాల్సిన వయసు లో చదువుకోకపోవడం వలన వారు భవిష్యత్తులో ఇబ్బందులు పాలవుతారన్నారు. ఉన్నత లక్ష్యంతో విద్యా సంవత్సరం పూర్తి చేయాలని, మంచి నడవడిక కలిగి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 26 ఫిబ్రవరి 2023



# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తా

**– బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ అభ్యర్థి పి.వి.ఎన్.మాధవ్**

**విజయనగరం, ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త) :**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ అన్నారు. శనివారం ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 40 మంది పోటీ పడుతున్నారని, అందరి దృష్టి ఈ ఎన్నికలపై ఉందన్నారు. మండలి దండగ అన్న జగన్ ఇప్పుడు ఈ ఎన్నికల్లో అభ్యర్థిని పెడుతున్నారని, పెద్దల సభను అవమానించిన వైసిపి కౌన్సిల్ ఎన్నికల్లో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. 2017లో తాను ఇచ్చిన హామీలు నెరవేర్చానని గుర్తు చేశారు. మళ్లీ బిజెపి మద్దతుతో ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నానన్నారు. మీ ఆశీర్వాదం కావాలని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కేంద్రంలో పూర్తి సహకారం ఉందని, విశాఖ రైల్వే జోన్ తెగలిగామన్నారు. టీచర్స్ ఏకీకృత సర్వీస్ రూల్స్ డియాండ్ ప్రకారం గెజిట్ నోటిఫికేషన్ తేగలిగామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పెద్దల సహకారంతో సాధించగలిగామని గుర్తు చేశారు. జాతీయ రహదారులు అన్ని నగరాలకు అనుసంధానం చేయగలిగామని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు కలుపుకుని ఏడు జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ఉత్తరాంధ్రలో తాగునీరు, సాగునీరు ప్రాజెక్టుల పరిశీలన చేసామని, వీటి రిపోర్ట్స్ కేంద్రానికి వివరించడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి త్వరలో పూర్తి చేసేందుకు పోరాటం చేస్తామన్నారు. విజయనగరం జిల్లాలో ఆకర్షక జిల్లాగా గుర్తించి 100 శాతం నిధులు తెచ్చేందుకు కృషి చేసామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు రెడ్డ పావని, స్వచ్ఛ భారత్ కో-కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు, భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, బొబ్బిలి శ్రీను, పతివాడ రాజేష్, ఇమంది సుధీర్, అబ్దుల్ ఆదిల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను రైతులకు అందించాలి



**వేపాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా 75 శాతం రాయితీపై అందిస్తున్న టీమ్మార్ పశుదాన, పశుగ్రాస విత్తనాలను రైతులకు అందించి, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శృంగవరపు కోట పశు సహాయ సంచాలకులు బి.చలపతి రావు ఆదేశించారు. శనివారం వేపాడ పశు వైద్య కేంద్రంలో గోపాలమిత్రులు పశుసంవర్ధక శాఖ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రైతులకు సకాలంలో అందించినప్పుడే సిబ్బందికి మంచి గుర్తింపు వస్తుందని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. పశువులకు కాలానుగుణంగా చేయ వలసిన వ్యాధినిరోధక టీకాలను వేసి సకాలంలో ఆన్‌లైన్ చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఎహెచ్‌ఎలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాజరు వేయాల్సి ఉందని ఒక పూట వేయకపోయినా ఆ రోజంతా శెలవు రోజుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. కాగా దబ్బిరాజు పేట గ్రామంలో నిర్వహించిన గర్భ కోసవ్యాధుల చికిత్స శిబిరంలో 25 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి వెంట పశువైద్యాధికారి బి.సింహాచలంనాయుడు, ఎ.హెచ్.ఎలు,గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# కర్లాం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



**చీపురుపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

మండలంలోని కర్లాంలోని అంగన్వాడీ కేంద్రం 2ని ఎంపిడిఓ కె రామకృష్ణరాజు, విస్తరణ అధికారి అన్నపూర్ణ దేవి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. 17 మంది పిల్లలు వున్న కేంద్రంలో 16 మంది హాజరు వుండగా వారిలో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలు ఒక్కొక్కరు వున్నట్టు గుర్తించారు. అటువంటి వారిపై తగు జాగ్రత్తలు తీసుకో వలసిందిగా అంగన్వాడీ టీచర్‌కు ఆదేశించారు. అలాగే సచివాలయం రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఈ సేవలను అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. పిఎంజెఎవై కార్డులు నమోదు, సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.

# సీతంరాజు సుధాకర్‌ని గెలిపించండి



**రామభద్రపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

మండలంలోని వైఎస్సార్‌సిపి పార్టీ కార్యాలయంలో శనివారం బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు పార్టీ శ్రేణులతో సమా వేశం నిర్వహించారు. ప్రాంతీయ ఎమ్మెల్సీగా అధికార పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చొక్కాపు చిన్నంనాయుడు, రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, కర్ల చంద్రశేఖర్, కె.చిన్నారావు, చిన్నయ్యమాస్టర్ పాల్గొన్నారు.

# సిహెచ్‌సీని పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి



**కురుపాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కురుపాం సీహెచ్‌సీని జిల్లా మలేరియా అధికారి, డీటీసీఓ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్యామ్‌కుమార్, డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ గంటా వెంకట రమణ అకస్మాత్తుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్ పరిశీలించారు. మలేరియా రోగులు వివరాలు తెలుసుకుని వార్డులో మలేరియా రోగులు అందుతున్న సేవలను పరిశీలించారు. అలాగే బ్లడ్ బ్యాంక్, ఐసిటిసి పరిశీలించారు. ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ శోభారాణికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కురుపాం, శివన్నపేట సబ్‌సెంటర్‌ను పరిశీలించి ఇమ్యూనైజేషన్ల రికార్డులను పరిశీలించారు.

# అరాచకాలు పోవాలంటే టీడీపీ గెలవాలి



**గజపతినగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

అరచకాలు పోవాలంటే టీడీపీ పార్టీ గెలవాలని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. శనివారం గజపతినగరం మండలంలోని గంగచోళ్ళపెంట గ్రామంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని కోరారు. అనంతరం పట్టభద్రులను కలిసి టీడీపీ బలపరిచిన చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు, టీడీపీ నాయకులు వి.వి.ప్రదీప్‌కుమార్, వేమలి చైతన్యబాబు తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేపట్టాలి : సీఎస్‌డీటీ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

సక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేపట్టాలని మండల ఫౌరసరఫరాల శాఖాధి కారి వివిఎస్ మూర్తి తెలిపారు. శనివారం మండలంలోని కాపుసోంపురంలో కమల ఎంటర్ ప్రైజెస్ ఈఎస్ఆర్ పెట్రోల్ బంకును ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు స్టాక్ పాయింట్, క్వాలిటీ, క్వాంటిటీ, బంకువద్ద సదుపాయాలును పరిశీలించారు. ఈసందర్భంగా సీఎస్‌డీటీ మూర్తి మాట్లాడుతూ వినియోగదారులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, పరసరాల పరిశుభ్రత పాటించాలని బంకు యాజమాన్యంకు ఆయన సూచించారు. నిర్వహించిన తనిఖీల్లో బంకు వద్ద వినియోగదారులకు తగిన సౌకర్యాలును యాజమాన్యం కల్పించడంతో సీఎస్ డీటి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# పాల ట్యాంకర్ బోల్తా



**బొబ్బిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

పొగమంచు కారణంగా పాల ట్యాంకర్ బోల్తా పడింది. శనివారం మండలంలో చింతాడ గ్రామానికి సమీపంలో చెరువు వద్ద గత రాత్రి ఒంటి గంట సమయంలో విశాఖపట్నం నుంచి వస్తున్న పాలసేకరణ విశాఖ డెయిరీకు చెందిన ట్యాంకర్ చింతాడ గ్రామం వచ్చేసరికి పొగమంచు కమ్మడంతో దారి కనిపించకపోవడంతో పక్కనే ఉన్న ఖానాని ఢీ కొట్టి చెరువులో ఫల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. వెనుక నుంచి వస్తున్న ఒక వ్యాన్ డ్రైవర్ లారీలో ఉన్న డ్రైవర్‌ను బయటకి తీసి పక్కి ఆసుపత్రికి తీసుకెళ్ళి ప్రధమ చికిత్సను అందించారు. సంఘటన విశాఖ డెయిరీ ఆఫీసుకు తెలియజేయడంతో సమాచారం అందుకున్న సిబ్బంది వచ్చి ట్యాంకర్ క్రేన్‌తో బయటకు తీసారు. డ్రైవర్‌ను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.

# ఆరోగ్యనగరం స్థలానికి ఎసరు!

## కబ్జాదారుల విఫలయత్నం!! – అప్రమత్తమైన రెవెన్యూ అధికారులు !!!




**విజయనగరం, ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త) :**

కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. స్థలం కనిపిస్తే చాలు ముళ్ల కంచె చుట్టేస్తున్నారు. రాజకీయ అండదండలు లేకుండా ఇంత బహిరంగంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యే అవకాశమే లేదు. ప్రస్తుతం నగరం నడిబొడ్డున ఉన్న స్థలం విషయంలో ఆక్రమణ దారులు మళ్ళీ మళ్ళీ ప్రయత్నం చేస్తూనే ఉండటం పరిస్థితికి అద్దంపడుతోంది. ఎన్.సి.ఎస్ థియేటర్ వెనుక పంచముఖ ఆంజనేయస్వామి సమీపంలో ఉన్న సువిశాలమైన స్థలం విషయంలో అదే జరిగింది. ఆ స్థలం విషయంలో కబ్జా దారులు మళ్ళీ విఫలయత్నం చేశారు. ఒకప్పుడు అధికారుల జోక్యంతో వెనకడుగువేసిన కబ్జాదారులు మళ్ళీ అక్రమణకు అడుగు వేశారు. ప్రయత్నం ఫలించలేదు. కబ్జాదారుల అక్రమణ ప్రయత్నాలను మండల రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని ఎన్.సి.ఎస్ థియేటర్ వెనుక పంచముఖ ఆంజనేయస్వామి గుడి సమీపంలో హెల్త్‌సిటీ కోసం నాలుగున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంపై కబ్జాదారుల కన్నుపడింది. రాజకీయ అండదండలతో ఆ స్థలాన్ని ఆక్రమించారు. చుట్టూ ముళ్లకంచె వేసేందుకు యత్నించారు. వాస్తవానికి ఈ స్థలాన్ని ఆరోగ్యనగరం నిర్మించడం కోసం ప్రభుత్వం కేటాయించింది. నగరపాలక సంస్థ పరిధిలోని సంతపేట దక్షిణవార్డు సర్వే నెంబర్ 145లో నాలుగు ఎకరాల యాభై సెంట్ల ఈ భూమిని శ్రీకాకుళం ఎపిఐఐసి జోనల్ అధికారులు ఆరోగ్య నగరాన్ని నిర్మించేందుకు ప్రతిపాదించారు. దీనిపై విజయనగరం కార్పొరేషన్ సమావేశంలో ప్రత్యేక తీర్మానంతో ఆమోదం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈ స్థలం ఆక్రమణకు గురైంది. దరిమిలా వార్త ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. "కోట్ల విలువైన హెల్త్‌సిటీ స్థలం కబ్జాకు యత్నం" శీర్షికతో ప్రచురితమైన ఈ ఉదంతం అప్పట్లో సంచలనం రేకెత్తించింది. జాయింట్ కలెక్టర్, ఆర్డీఒ, మండల తహశీల్దార్‌లు అప్రమత్తమయ్యారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జిశ్రీనివాసరావు సైతం ఈ సంఘటనపై ఆరా తీశారు. రెవెన్యూ అధికారుల చొరవతో స్థలం కబ్జా కాకుండా కాపాడగలిగారు. అది అప్పటి మాట. కాలం గడిచింది. రోజులు నెలలు అయ్యాయి. మళ్ళీ ఆక్రమణ దారులు విజృంభించారు. ఆ స్థలానికి చేరుకున్నారు. చుట్టూ ముళ్ళకంచె వేసేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు. ఇది గమించిన స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. మండల తహశీల్దార్, విఆర్‌ఒలు అక్కడికి చేరుకున్నారు. ఆక్రమణదారులను హెచ్చరించారు. వారి ప్రయత్నాలను తిప్పికొట్టారు. కాగా స్థానిక రాజకీయ నాయకుడు చెప్పిన మీదటే ఆక్రమణకు వచ్చినట్లు కబ్జాదారులు చెప్పకనే చెప్పారు. ఏమైతేనేం మళ్ళీ కోట్లు ఖరీదైన ఆ స్థలం ఆక్రమణకు గురికాకుండా అధికారులు రక్షించుకోగలిగారు. ఇదిలా ఉండగా మొదటిసారి ఆక్రమణకు గురైన సందర్భంలోనే స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. కానీ అది అమలుకు నోచుకోలేదు. దీంతో మళ్ళీ కబ్జాదారులు ఒక ప్రయత్నం చేశారు. పట్టణం నడిబొడ్డున ఉండటం, సువిశాలమైన స్థలం కావడంతో సహజంగానే రాజకీయ నాయకుల కన్ను దీనిపై ఉంటోంది. కాగా నగరం, మండలం పరిధిలో ఖాళీస్థలాలు ప్రత్యేకించి ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఆక్రమించుకుంటున్నారు. ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిసినా కిమ్మనడం లేదు. ఎందుకిలా జరుగుతోందని ఆరా తీస్తే అసలు విషయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. స్థానిక రాజకీయ నాయకుడు ఒకరు ఆక్రమణలకు ప్రోత్సహిస్తున్నారని, దానివల్ల తామేమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి ఏర్పడిందని మండల తహశీల్దార్ చెప్పుకుని వాపోవడం గమనార్హం.



# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం సురక్షితం



**పార్వతీపురం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం సురక్షితమని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి అన్నారు. శనివారం స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో జోనల్ బృందం సభ్యులుకె.సుబ్రహ్మణ్యం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి కుటుంబ సభ్యులకు రక్తహీనతపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలు నూరుశాతం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారంలేక బరువు తక్కువ, పెరుగుదలలేని పిల్లల సంరక్షణ వారి ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రసవం అయిన గంటలో పుట్టిన పిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలలో ఉన్న పోషక విలువలు ఇతర పదార్థాలలో ఉండవని అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు అయ్యే వరకు బలమైన ఆహారం తీసుకుంటూ,డాక్టర్ సూచించిన మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, సూపరవైజర్‌లు, పోషణ అభియాన్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, జోనల్ స్థాయి టీమ్ ఇండికేటర్ల తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలి రేట్లు పెంచండి... వలసలు నివారించండి



**కురుపాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో కూలి రేట్లు పెంచి,వలస పోతున్న వ్యవసాయ కార్మికులను నివారించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండు చేశారు. శనివారం కురుపాం మండలం కొత్త మంత్రజోల గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను, చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారితో ఉపాధి పనుల తీరుతెన్నులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి పనులలో కూలిరేట్లు పెంచకపోవడంతో బతుకు తెరువు కోసం వ్యవసాయ కార్మికులు తండోపతండాలుగా వలసలు పోతున్నారని, తద్వారా గ్రామాలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయన్నారు. ఇవన్నీ జిల్లా ఉన్నతాధికారులకు పట్టనట్లు ఉందన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఉపాధి కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ఉపాధిహామీకూలీలకి కేంద్ర బడ్జెట్లో ఉపాధి పథకానికి గాను భారీగా కోత విధించారని దీనివల్ల భవిష్యత్తులో వ్యవసాయ కూలీలకు, ఉపాధి కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందనిన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి సంబంధించి 89 వేలు కోట్ల నుండి 30 వేల కోట్లు తగ్గించడం జరిగింది, ఏ ఉద్దేశంతో అయితే పోరాడి సాధించుకున్న చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రమేపి నీర్వీర్యం చేస్తుందన్నారు. బడ్జెట్ సమావేశాల్లో గ్రామీణ అభివృద్ధి, దేశ స్వావలంబన గూర్చి కరోనా కాలంలో ఇది కనిపించింది,ఇలాంటి చేదోడువాదోడుగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, డీఎహ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్. సింహాచలం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి పువ్వుల ప్రసాద్, జిల్లా నాయకులు తాడంగి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఇటుక బట్టీలు



**మక్కువ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

మండలంలో వెంకట భైరిపురం సమీపాన చినబోగిలి రహదారిని ఆనుకుని ఇటుక బట్టీలు ఉన్నాయి. దీనితో వాహనాల రాకపోకల సమ యంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. నిత్యం వాహనాలతో రద్దీగా ఉన్న రహదారి బట్టీల నుంచి వెలువడే పొగ, దుమ్ము, ధూళి వలన వాహన చోదకుడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో రహదారి పూర్తిగా కోతకు గురికావడంతో రహదారికి ఇరువైపులా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడంతో ఈ దుస్థితి ఏర్పడింది. వాహనదారులు తమ వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు కాలుష్య నియంత్రణ అధికారులు, అటవీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఎస్‌డబ్ల్యూ పిసి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇఓపిఆర్‌డి



**వేపాడ ,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

వేపాడ మండలంలో వల్లంపూడి గ్రామ సచివాలయం పరిధిలో నిర్మించిన చెత్త నుండి సంపద తయారీ (ఎస్‌డబ్ల్యూపిసి) మండల పరిషత్ పంచాయతీ విస్తరణ అధికారి సిహెచ్ సూర్యనారా యణ శనివారం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామాల్లోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుధ్య కార్మికుల వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికులకు రెండు జతలు జోలు రెండు జతలు బ్లౌజులు ముళ్లపారలు పంచాయతీ నిధుల నుండి వారికి తక్షణమే అందజేయాలని పంచాయతీ కార్యదర్శి కె.భాగ్యలక్ష్మిని ఆదేశించారు.

# గంజాయి స్వాధీనం.. యువకుడి అరెస్టు



**– ఇన్‌ఛార్జి సిఐ ధనుంజయరావు**

**సాలూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ఈ మధ్యన ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి జోరుగా రవాణా జరుగు తుండ డంతో పోలీసులు నిఘా పెంచారు. అందులో భాగంగా పట్టణ మామిడిపల్లి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా యువకుడి నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. శనివారం టౌన్ పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఇన్‌ఛార్జి సిఐ ధనుంజయరావు స్థానిక విలేకరులకు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రాం జైపూర్‌కు చెందిన షేక్ ముస్తాక్ (24) అనే యువకుడి బ్యాగులో గంజాయి ఉందని సిబ్బంది గుర్తించారని తెలిపారు. సుమారు 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని అతని పై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలిస్తామని తెలి యజేశారు. ఇందులో చాకచక్యంగా గంజాయిని గుర్తించిన సిబ్బందిని సీఐ అభినందించారు. పట్టణ ఎస్.ఐ. వి.పాపారావు, అదనపు ఎస్ఐ పి.నారాయణరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గులిరాగి సాగు విధానంతో అధిక దిగుబడులు



**పాచిపెంట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

రైతులు చొడి సాగు సాంప్రదాయ పద్ధతి కంటే గులిరాగి సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో కేసలి పరిధిలో గల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట 12 రోజులు వయస్సు ఉన్నప్పుడు నాటుకుని 40 రోజులు వ్యాధిలో మూడుసార్లు సైకిల్ వీడర్ సహాయంతో కలుపు తీసుకోవాలని మరియు మూడుసార్లు ద్రవ జీవామృతం ఎకరానికి 200 లీటర్ల చొప్పున వేసుకోవాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు సూచించారు. కేసలి గ్రామంలో ప్రకృతి సేద్య పద్ధతిలో గులి రాగి ని పండిస్తున్న రైతు మీసాల మోహన్ రావు చోడి పంట క్షేత్రాన్ని పరిశీలిస్తూ సాధారణంగా రైతులు చోడి పంటను తక్కువ విస్తీర్ణంలో వేస్తారని దీనికోసం కలుపు నివారణకు కలుపు మందులు వాడకుండా సైకిల్ వీడర్ సహాయంతో కలుపు నివారణ చేసుకున్నట్లయితే వేరు వ్యవస్థ దగ్గర గాలి ఆడటం వల్ల భూమి క్రింద ఉన్న వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందడమే కాకుండా భూమి పైన ఉన్న పిలకలకు పోషకాలు బాగా అందటం వలన దుబ్బు బాగా చేసి దిగుబడి పెరుగుతుందని ఆయన రైతులకు తెలిపారు. నాటిన 15 రోజులు 25 రోజులు 40 రోజులు లో మూడుసార్లు తప్పనిసరిగా కలుపు నివారణ చేపట్టాలని తేలికపాటి నేలలకు ఉంటుందని కలుపు మందులు వేస్తే కలుపుతో పాటు భూమి లోపల కలుపు అవశేషాలు చేరడం వలన జీవ వైవిధ్యం దెబ్బతిని కొద్ది సంవత్సరాలలో భూమి నిస్సారమవుతుందని కాబట్టి రైతులు సాధ్యమైనంత వరకు కలుపు మందులు వాడకుండా ఉండడమే మేలని తెలిపారు. చీడపీడల నివారణకు పేడ మూత్రం, ఇంగువ ద్రావణాన్ని పిచికారీ చేయవలసిందిగా రైతుకు సూచించారు. అనంతరం చోడి పంటకు కావలసిన జీవామృతం తయారీని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్‌కుమార్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## 84శాతం వికలాంగుడికి అమెజాన్‌లో ఉద్యోగం



**చీపురుపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** పట్టణంలో స్థానిక కస్పావీధి నివాసి అయిన ఎస్.వి.జి.శ్రీనివాసరావు, దీప కుమారుడు సూరు అమృత్ (84% దివ్యాంగుడు) తన తెలివితేటలతో అమెజాన్ కంపెనీలో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా అమృత్‌తో పాటు అతని తల్లి దండ్రులను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, చదువుకున్న పాఠశాల యాజమాన్యం, వైసీపీ నాయకులు శనివారం సత్కరించారు. అన్ని అవయవాలు సరిగా ఉన్న ఉద్యోగం సాధించిడం చాలా కష్టం అలాంటిది అమృత్ 84% వికలాంగత్వంతో మంచానికే పరిమితమైన అతను అమెజాన్ కంపెనీలో ఆన్‌లైన్ ద్వారా రూ. 3లక్షల ప్యాకేజి ఉద్యోగం పొందడం చాలా హర్షించదగ్గ విషయమని వక్తలు అన్నారు. కార్యక్రమంలో ఈ జడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, వైసీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, శ్రీను, సూరు కామేష్, కోరుకొండ దాలయ్య, టెలికాం డైరక్టర్ ఇప్పిలి తిరుమల, శివాలయం డైరక్టర్ ప్రభాత్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ సుంకరి చంద్రశేఖర్ గుప్త, వార్డు మెంబర్ గంట్యాడ విష్ణు, పాండ్రంకి వాసు, మొండేటి కిషోర్, పేకాపు ప్రసాద్, శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ మేనేజ్‌మెంటు వలిరెడ్డి పద్మ, కరస్పాండెంట్ కిల్లంశెట్టి గీత, ప్రధానోపాధ్యాయులు గవిడి భారతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండంపేటలో దాహం కేకలు?



**రాజాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొండంపేట గ్రామంలో మంచి నీరు సరఫరా లేకపోవడంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. రేగిడి, ఆముదాలవలసలో ఉన్న విద్యుత్ మోటార్లు మరమ్మతుకు గురి కావడంతో రోజు తప్పించి రోజు మంచినీరు సరఫరా జరుగుతోందని కమీషనర్ చెప్పడం జరిగింది. కొండంపేటలో మాత్రం మంచినీరు సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే మరమ్మతుకు గురైన విద్యుత్ మోటార్లను బాగు చేసి రోజు మాదిరిగా మంచినీటి సరఫరాను కొనసాగించాలని గ్రామస్తులు, మహిళలు కోరుతున్నారు.

## బైకు అదుపుతప్పి మహిళకు గాయాలు



**వంగర, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మండలంలో గత అర్ధరాత్రి రుషింగి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్యభర్తలు ఒక్క సారిగా వాహనం అదుపు తప్పడంతో కిందకు జారి పడి గాయాలయ్యాయి. దీంతో వారికి తీవ్ర రక్తస్రవం కావడంతో ఆ రోడ్డు మీదుగా వెళుతున్న కొంతమంది పాదచారులు అక్కడకు చేరుకుని వెంటనే సపర్యలు చేసి 108కు వాహనానికి ఫోన్ చేశారు. వెంటనే 108 రాగా రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన లక్ష్మీకు తీవ్ర గాయాలవ్వగా ఆమె భర్తకు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయ పుర్నార్మాణానికి 20 లక్షలు విరాళం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** తోటపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయ పుర్నార్మాణానికి కోసం వైజాగ్ స్టీల్ ప్లాంట్ దరి కూర్మన్నపాలెం వచ్చి వినాయకుడు, ఆంజనేయస్వామి ఏక శిలా విగ్రహాలతో పాటు, ఒక లారీ లోడు మార్బుల్, ఫ్లోరింగ్ టైల్స్, మరీ ముఖ్యంగా ధూప దీప నైవేద్యాలకు ఇరవై లక్షల రూపాయలు ఇవ్వడానికి ఒక దాత శనివారం ప్రకటించారు. తన తండ్రి స్వర్గీయ సుబ్రహ్మణ్యం రాజు ఆశయాలు మేరకు తోటపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయ పుర్నార్మాణానికి కోసం విరాళంగా ఇస్తున్నట్లు వారి కుమార్తె వైష్ణవి చెప్పారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని ఆమె ద్వారా చేయించిన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి,విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్. వీ.సుబ్రమణ్యం హృదయ పూర్వక కృతజ్ఞతలు ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎఎస్పీ ఎల్.వి. శ్రీనివాసరావు, మేనేజింగ్ ట్రస్టీ ద్వారపురెడ్డి ధనుంజయ్‌రావు, వారణాసి శ్రీహరి, శిల్పి సింహాచలం, ట్రస్టీ గోవింద నాయుడు, హిందూ పత్రిక సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకరరావు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి మాధవ్‌ను గెలిపించండి

**గరివిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ మద్దతు అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన పి.వి.ఎన్. మాధవ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు బీజేపీ నాయకత్వం పని చేయాలని బీజేపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త డి.శంకర్‌లాల్‌శర్మ పిలుపునిచ్చారు. సమర్థుడైన మాదవ్‌ని గెలిపించేందుకు కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలని ఆయన కోరారు. విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచన చేసి మాధవ్‌కి ఓటు వేయాలని ఆయన కోరారు. బీజేపీ మద్దతు అభ్యర్థి మాధవ్ గెలుపుతో ఉత్తరాంధ్ర సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే అవకాశం ఉందని శంకర్‌లాల్ అన్నారు.

## అంటిపేట, లచ్చయ్యపేట పాఠశాలల తనిఖీ





**సీతానగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** సీతానగరం మండలంలోని అంట ిపేట, లచ్చయ్యపేట గ్రామాల్లోని ప్రాథ మిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖా ధికారి డాక్టరు ఎస్ డి.వి రమణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ముఖహాజరు, లెస్సన్ ప్లాన్, టీచింగ్ డైరీ, టీచింగ్ నోట్స్, వర్క్ బుక్, మధ్యాహ్న భోజనపథకం తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపిఓ హరికిషోర్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎంఈఓ సూరి దేముడు, ఆయాపాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెనూలో లోపాలు ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్జి సబ్బవరపు వాణి



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** గిరిజన బాలికల వసతిగృహంపై పర్యవేక్షణ కరువు మెనూలోని లోపాలు,గిరిజన బాలికల విధ్యార్థులు అంటే అంతచులకనా ఇదేనా అధికారులు పనితీరు అని ఎస్ కోట జూనియర్ సివిల్ కోర్టుజడ్జి,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సబ్బవరపు వాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ఎస్ కోటలో గిరిజన బాలికల వసతి గృహన్ని జడ్జి వాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు వసతిగృహంలో అందుతున్న సదుపాయాలు గురించి ఆమె నేరుగా విధ్యార్థులుతో చర్చించారు. ఈసందర్భంగా విధ్యార్థులు అక్కడ చోటుచేసుకుంటున్న పలు సమస్యలును జడ్జి దృష్టికి తీసుకువెళ్లారు. వసతిగృహలో వంటగది, బాత్ రూమ్ లను ఆమె పరిశీలించారు. మెనూలో లోపాలను గుర్తించారు. ఇక తనిఖీ సమయంలో వసతిగృహం వార్డెన్ కె.కుసుమ లేకపోవడంతో మండిపడ్డారు. వసతి గృహంలో హజరు పట్టికలో లోపాలు ఉన్నాయని, వంటగది, బాత్ రూమ్ లు అధ్వాన్నంగా ఉన్నాయని, ప్రహరీ, మెయిన్ గేటు లేవని వసతిగృహం పూర్తిగా అపరిశుభ్రత నెలకొందని ఇలా అనేక విధాలుగా విధ్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 356 మంది విద్యార్థులు ఉన్న వసతి గృహంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ సంభందిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం సంభందిత అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా వసతిగృహల్లో సమస్యలు చోటుచేసుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. ఇటీవల కాలంలో చాలా వసతిగృహలలో ఆహారం కలుషితమై విధ్యార్థులు అనేక రోగాలకు గురికావడం చూస్తునే ఉన్నామని ఆమె గుర్తుచేశారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు మేరకు వసతి గృహలను ఎప్పటికప్పుడు సందర్శించి తగు సూచనలు అందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఎస్.కోట సబ్ జైలును సందర్శించారు. ఖైదీల సంక్షేమం గురించి వారికి అందుతున్న సదుపాయాలుపై ఆమె ఆరాతీశారు. కొసమెరుపు గతంలో బాలికల వసతిగృహంలో వసతులు కరువు అంటూ "ప్రభాతవార్త"లో ప్రచురించడం జరిగింది.



# నేటి నుంచి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర

### – మూడురోజుల్లో లక్షల మంది దర్శనం – ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు

**చీపురుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 25వ జాతర మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోనున్నారు. అందుకు అనుగుణంగా ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. చీపురుపల్లి పట్టణం అంతా అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు. అమ్మవారి జాతర మహోత్సవం మూడు రోజుల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున అమ్మవారికి నేత్రోత్సవం నిర్వహిస్తారు. అనంతరం పాలధారోత్సవం జరుగుతుంది. భక్తులు తెల్లవారు జమున నుంచే అమ్మవారి దర్శనం కోసం క్యూ కడతారు. ఇందు కోసం ఆలయ కమిటీ బారి బారికేడ్లుతో క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మంగళ వాయిద్యాలతో అమ్మవారి ప్రభ జాతర మహోత్సవం అమ్మవారి నిలయమైన అద్దురి వారి వీధి నుంచి కస్పావీధి, పిల్లపేట, చిలుకూరివీధి, గవిడివీధి మీదుగా పట్టణంలో వైభవంగా నిర్వహించి ఆలయానికి చేరుతారు. రెండవ రోజు కూడా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు మంగళవారం కనకమహాలక్ష్మీ అమ్మవారి అక్క చెల్లెళ్ళు అయిన అసిరితల్లి, కోటదుర్గ, భాగిరేదమ్మ తల్లి, సిర్లి యల్లమాంబ తల్లి, సంతనలక్ష్మి అమ్మవార్లకు మంగళవాయిద్యాలతో భారీ ఊరేగింపుగా భక్తులతో వెళ్లి పసుపు, కుంకుమలు చెల్లించుట జరుగుతుంది. మూడు రోజుల పాటు జరిగే యాత్రకు తరలి వచ్చే భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్టు ఆలయ కమిటీ, అధికారులు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**రూ.4 లక్షలతో ధ్వజస్తంభం ఆధునీకరణ :**

అమ్మవారి ఆలయంలోని ధ్వజస్తంభానికి సుమారు రూ.4 లక్షలతో ఆధునికీకరణ పనులు పూర్తి చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాల నాయుడు రూ.4 లక్షల ఆర్థిక సహకారంతో ఆధునికీకరణ పనులు పూర్తి చేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు :**

జాతర మహోత్సవానికి వచ్చే భక్తులను, యాత్రికులను అలరించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు అయిన ఆదివారం సాయంత్రం జగన్నాథరావు బృందంతో భామాకలాపం భాగవతం కార్యక్రమం, దుర్గ కళా నాట్యమండలిచే హరిచంద్ర నాటకం, అంధులచే సినీ సంగీత విభావరి స్వరాభిషేకం, రేలా రే రెలా, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు ప్రదర్శించనున్నారు. 27న సాయంత్రం ఆరు గంటలకు డాన్స్ కార్యక్రమాలు, రోషన్ లాల్ వారిచే ఆర్కేస్ట్రాతో ప్రేక్షకులను అలరించనున్నారు. చివరి రోజైన 28న డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు, శ్రీ రామంజనేయ యుద్ధం, సత్య హరశ్చంద్ర నాటకం, భారీ ఎత్తున భానాసంచా పేల్చడం అమ్మవారి జాతర మహోత్సవం ముగుస్తుంది.

## సార్వత్రిక టీకా కార్యక్రమంలో నిబంధనలు పాటించాలి



**పార్వతీపురం (సీతానగరం), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** సార్వత్రిక టీకా కార్యక్రమంలో నిర్దేశించిన నిబంధనలను వైద్య సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలో చిన బోగిల, కోటసీతారాంపురం గ్రామాలను సందర్శించి చిన్న పిల్లల టీకా నిర్వహణను ,నిబందలను ఏ మేరకు అనుసరిస్తున్నారు, ఇళ్ల వద్దకు వెళ్లి చిన్నారులకు సకాలంలో టీకా వేస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా వ్యాక్సిన్ క్యారియర్, వ్యాక్సిన్ వయల్స్ పై ఉపయోగించే సమయం, తేదీ, ఓపెన్ వయల్ పాలన, టీకా అర్హుల జాబితా టీకా కేంద్రంలో పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రతి బుధ,శని వారాల్లో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇటుక బట్టీ నిర్వాసితులను డిఐఒ సందర్శించి అర్హులైన పిల్లలందికీ వైద్య సిబ్బంది టీకా వేయడం జరిగింది. గ్రామాల పరిసరాల్లో సంచార, వలస కార్మికుల నిర్వాసితులను గుర్తించి అర్హులైన పిల్లలకు టీకా వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.ఆషాలత, సూపర్ వైజర్ భవాని, జయ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు రక్షణగా సఖీ కేంద్రాలు నిలవడం ముదావహం : వక్తలు



**గరివిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బాలికలకు అండగా సఖీ కేంద్రాలు నిలుస్తున్నాయని వక్తలు అన్నారు. పిహెచ్‌సీ, అంగన్వాడీ, మహిళా పోలీసు విభాగాల ప్రతినిధుల నేతృత్వంలో స్థానిక శివసాయి పాఠశాలలో శనివారం సఖీ కేంద్రాల సేవలపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్వతి, అంగన్వాడీ సూపర్ వైజర్లు లక్ష్మి, మహిళా పోలీస్ లావణ్య, శివసాయి, పాఠశాల డైరెక్టర్ వాండ్రంగి గణేశ్వరరావు, మానవ హక్కుల ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## పోలిపల్లి పైడితల్లమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు : సిఐ రవికుమార్



**రాజాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 112 మంది కానిస్టేబుళ్లు, 16 మంది మహిళ కానిస్టేబుళ్లు, 93 మంది హోంగార్డులు, 12 ఎస్.ఐలు, ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో సహా మొత్తం 320 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశామని పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని టౌన్ సిఐ కె. రవికుమార్ విలేకరులు సమావేశంలో చెప్పారు.

## సచివాలయ సిబ్బంది పనితీరు మారాలి

### – ఎంపీడీఓ శ్రీనివాసరావు



**వంగర, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కింజంగి గ్రామ వార్డు సచివాలయాన్ని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. సచివాలయ ఉద్యోగులు పనితీరు పట్ల ఆరా తీశారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు చేపట్టవలసిన అంశాలను వివరించారు. ఉద్యోగులు బాధ్యతతో పనిచేసి ఏఏ పనులు చేపట్టాలన్న వాటి పట్ల వివరించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉంగరాడలో వివాహిత అనుమానాస్పద మృతి



**రేగిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం ఉంగరాడ గ్రామంలో పెళ్లయిన ఆరునెలలకే ధనలక్ష్మి (23) అనే గర్భిణీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు పెద్ద ఎత్తున గ్రామానికి చేరుకున్నారు. అయితే అప్పటికే మృతురాలి భర్త, అత్తమామలు, పరారయ్యారు. విషయం తెలుసుకున్న రేగిడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తుచ చేస్తున్నారు.

## అధిక వేతనం ద్వారా ఆర్దిక పరిస్థితులకు అనుకూలం

### జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్



**పాలకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** ఉపాధి హామీ పథకంలో సరాసరి వేతనాన్ని ప్రతి వేతనదారుడు అందుకోవాలని, అధిక వేతనం ద్వారా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు అన కూలంగా వుంటాయని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శనివారం పాలకొండ మండలం అట్టలి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. వేతనదారులతో కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎంత కూలి కిట్టుబాటు అవుతుందని ప్రశ్నించారు. సరాసరి 229 రూపాయలు వస్తున్నాయన్నారు. అయితే వేతన 257 రూపాయలు అందుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. చిన్న గ్రూపులుగా ఏర్పడి పనులు చేయడం ద్వారా పనిలో నాణ్యత వేగ పెరుగుతుందన్నారు. బయటపనులకు వెళ్లడం ద్వారా వచ్చే వేతనానికి, ఉపాధిపనుల వేతనానికి వ్యత్యాసం వుంటుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి పనులకు మార్కింగ్ పక్కాగా ఇవ్వాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేవించారు. వేతనాలపై ఆరా తీయగా వారం రోజుల వేతనం బకాయి వుందని వేతనదారులు కలెక్టర దృష్టిక తెచ్చారు.

## తెదేపా బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలి



**విజయనగరం, ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త) :** తెదేపా బలపర్చిన ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వ్యాపాడ చిరంజీవి రావు విజయానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు సూచించారు. శనివారం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నియోజకవర్గాల తెదేపా ఇన్‌ఛార్జుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిరంజీవిరావును అఖండ విజయంతో గెలిపించాల్సిన బాధ్యత తెదేపా నాయకులు, కార్యకర్తలపై ఉందని చెప్పారు. వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ప్రతి పట్టభద్రుడు చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుజయ్ కృష్ణ రంగారావు, కిమిడి నాగార్జున, కోళ్ల లలిత కుమారి, కేప నాయుడు, చిరంజీవులు, తోయక జగదీశ్వరి, ఆర్.పి.భంజ్ దేవ్, కర్రోతు బంగార్రాజు, ఐవిపి రాజు, కరణం శివరామకృష్ణ, గొట్టాపు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన న్యాయమూర్తి కనకమహాలక్ష్మి



**గజపతినగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** గజపతినగరం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ బి.కనక లక్ష్మి శనివారం గజపతినగరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆమె తొలుత స్థానిక దిగువవీధిలోగల బాలల సదనంను పరిశీలించారు. ఇక్కడ విద్యార్థులకు అందిస్తున్న పోషకాహారాన్ని, మౌలిక సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. అలాగే మరుగుదొడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సమీపంలోని ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను కూడా సందర్శించి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నిర్వహణపై ఆరా తీశారు. ఇక్కడ నిర్వహణపై సంతృప్తి చెందారు. ఈ పాఠశాలలో బెంచీలు కొరత వంటి కొన్ని సమస్యలు విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ సూచనల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో న్యాయవాదులు పొట్నూరు శ్రీను, జెర్రిపోతుల జగదీష్,శ్రీర వాసు,ఆదినారాయణ, సాయిశేఖర్, సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..!

### – జెఎన్టీయు–గురజాడ విసి వెంకటసుబ్బయ్య



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జెఎన్టీయు–గురజాడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.వెంకట సుబ్బయ్య పిలుపు నిచ్చారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఇ.ఇ.ఇ. విభాగాధిపతి ఎ.పద్మజ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణ ఆవరణలో వి.సి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాధారమైన మొక్కలను విరివిగా నాటి, వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.శ్రీకుమార్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డా.వి.ఎస్.వకుళ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డా.సి.హెచ్ బిందుమాధవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.జి.అప్పలనాయుడు,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.ఎస్.నీలిమ దేవి ఆయా విభాగాల అధిపతులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం : డిఎంహెచ్ఓ



**విజయనగరం రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రమణకుమారి అన్నారు. ఇందుకోసం ఫ్యామిలీ పిజిషియన్ కార్యక్రమ ఉద్దేశమన్నారు.శనివారం విజయనగరం మండలం జొన్నవలసలో ఫ్యామిలీ ఫిజిషియన్‌లో భాగంగా జిల్లా వైద్యాధికారి రమణ కుమారి సందర్శించిరు,అక్కడ జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రజలు వివిధ రకాల వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది ఉంటారని, ప్రతీ ఒక్కరూ హాజరై వైద్య సేవలందించాలని నెలకు సరిపడే మందులు ఇచ్చి ప్రజలందరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో రాకోడు పిహెచ్‌సి వైద్యాధికారులు జగదీష్, శ్రావణి, సిహెచ్ఓ మాణిక్యం, ఎంపిహెచ్ ఇఒ రాజు, పిహెచ్ఎన్ రాముడమ్మ, సూపర వైజర్లు శ్రీరామ మూర్తి, శ్రీనివాసరావు, జయ, కళావతి, సత్యవతి, హెల్త్ అసిస్టెంట్‌లు చిన్నారావు, కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతంచేయడానికి సహకారాన్ని అందించండి



**సీతానగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** టీడీపి పార్టీ బలోపేతానికి సహకారాన్ని అందించాలని, 2024లో జరగనున్న ఎన్నికల్లో టీడీపీనీ గెలిపించాలని నియోజకవర్గ టీడీపినేత గర్భాపు ఉదయ భాను కోరారు.శనివారం మండలం లోని వెన్నెలబుచ్చంపేట, కోటసీతా రాంపురం, వెంకటాపురం గ్రామాల్లో ఉపాధిహామీ వేతనదారుల వద్దకు వెళ్లి వారిని కలుసుకున్నారు. మంచి రోజులు రావాలంటే చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు సహకారాన్ని అందించాలని కోరారు.

## అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వరిదేవి ఆలయం ప్రాంగణంలో ఉమా మహేశ్వరిదేవి ఉత్సవాలు పురుష్కరించుకున్న సందర్భంగా ప్రతిఏటా ఏర్పాటు చేసే అన్నసమారాధన కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. అనంతరం ఆయన అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకమాంబ ఆలయంలో మహా అన్నదానం



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

దొండపర్తిలోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి వేడుకలు, శ్రీ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు, మారువారం పండుగ నేపధ్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రుచికరమైన ఆహార పదార్థాలను వడ్డించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రుమాభాయి సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. శనివారం ఉదయం ఆమె అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే

### టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడు చిరంజీవిరావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే అని టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు అన్నారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ వైకాపా అవినీతి నిరుద్యోగులకు యువతకు వివరించండి జగన్‌రెడ్డి నిరంకుశపాలనకు ఎమ్మెల్సీ ఎన్నికల నుండే చరమగీతం పాడాలి. టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు గెలుపే ధ్యేయంగా పనిచేయాలి అనకాపల్లి మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీఒక్క ఓటు కీలకమే అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణమూర్తి అన్నారు. రాష్ట్రంలో వైకాపా అవినీతిని నిరుద్యోగులకు యువతకు వివరించి ఓట్లను అభ్యర్థించాలని కోరారు. జగన్‌రెడ్డి ఉద్యోగులకు హింసిస్తున్నారు అని అన్నారు. శనివారం అనకాపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర యువతకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా కళాశాల అధ్యాపకులకు నాక్‌పై అవగాహన సదస్సు



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నాక్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్‌గా ఐక్యూఏసి క్లస్టర్‌అడ్వైజర్, నాక్ పీర్ పీర్ టీం మెంబర్, అక్కినేని నాగేశ్వరరావు కాలేజ్ గుడివాడ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అడ్వైజర్ అయిన డాక్టర్ సిరిపురపు శంకర్ వ్యవహరించారు. ఈ అవగాహన సదస్సుకు కళాశాల నాక్ క్రైటియన్ కోఆర్డినేటర్స్, మెంబర్స్ పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ నాక్ అక్రిడేషన్‌కి వెళ్ళబోయే కళాశాలన్నీ ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో ప్రతి క్రైటేరియాలో బెంచ్ మార్క్ అనుగుణంగా రిపోర్ట్ ఏ విధంగా తయారు చేయాలి కళాశాలకు మంచి గ్రేడ్ పొందడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌బాబు మాట్లాడుతూ కళాశాలకు నాక్‌లో ఉన్నతమైన గ్రేడ్ సంపాదించడానికి కళాశాల సిబ్బంది అంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి జయ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. కె రవిబాబు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అపోలోలో ట్రాన్స్‌ప్లాంట్ సేవలు



ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గుండె, ఊపిరితిత్తుల మార్పిడిని క్రమం తప్పకుండా నిర్వహించే నోడల్ కేంద్రాల సహకారంతో టైర్ రెండు నగరాల్లో కూడా థొరాసిక్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సేవలు అపోలో ఆసుపత్రిలో అందు బాటులోకి తీసుకువచ్చినట్లు అపోలో వైద్యనిపుణులు తెలిపారు. ఈమేరకు శనివారం ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో గుండె, ఊపిరితిత్తుల మార్పిడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో వైద్యులు మాట్లాడుతూ అపోలోలో ట్రాన్స్‌ప్లాంట్ ఇమ్యునాలజీ, ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషాలిటీ, పల్మోనాలజీ, కార్డియాలజీ, ఇంటెన్సివ్ కేర్, ఎక్మో సర్వీసెస్, నర్సింగ్ కేర్ మరెన్నో అత్యుత్తమ సపోర్టింగ్ స్పెషాలిటీలు అందుబాటులో ఉన్నాయన్నారు. గుండె, ఊపిరితిత్తుల మార్పిడి కార్యక్రమం ఇప్పుడు కనీసం 5 ప్రధాన యూనిట్లలో అందుబాటులో ఉన్నాయని, మా పీటీలలో ఎక్కువ భాగం మార్పిడి కోసం జాబితా చేయబడిన మూడు నెలల్లోనే అవయవాన్ని పొందుతారన్నారు. మా ఆసుపత్రిలో గుండె మార్పిడి తర్వాత దాదాపు 10 నుండి 15 రోజులు ఊపిరితిత్తుల మార్పిడి తర్వాత ఉంటుందన్నారు. మార్పిడి రోగులను వారి ఇళ్లకు పంపిన తర్వాత వారి కోసం 24 బై7 ఫోన్ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో అపోలో వైద్యులు డా॥ పాణిగ్రహి, డా॥ చక్రధర్, డా॥ జైదీప్‌కుమార్ త్రివేది, డా॥ అచ్చుతరావు, డా॥ కె.వి. రావు పాల్గొన్నారు.

## నమ్మకానికి బ్రాండ్ జ్యువలరీ జోయలుక్కాస్

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

సిగ్నేచర్ ప్రపంచ స్థాయికి చెందిన డిజైన్ లతో వినియోగదారుల మనసును దోచుకునే ఆకర్షణీయమైన జువెలరీకి మారుపేరు జోయలుక్కాస్ అని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. ఈ మేరకు శనివారం సంపత్ వినాయక మందిరం వద్ద ఉన్న జోయలుక్కాస్ షోరూం పున ప్రారంభోత్సవ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పెట్టే విభిన్న డిజైన్‌లతో తయారు చేయబడిన బంగారు ఆభరణాలు జోయలుక్కాస్ సొంతమన్నారు. వినియాగదారులకు నాణ్యతలో వారు మెచ్చే విధంగా ప్రపంచవ్యాప్తంగా లభించే విలక్షణమైన డిజైన్ డైమండ్, బంగారు ఆభరణాలను జోయలుక్కాస్ అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీ మార్కెటింగ్ అనిష్, రిటైల్ మేనేజర్ రాజేష్, కృష్ణ, రీజనల్ మేనేజర్ రాగిష్ ఓష్, వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ కిరణ్ మాధ్యూ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఆడారి




విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మర్రి పాలెం వుడా లేఅవుట్ నందు విశాఖ పశ్చిమ నియోజక వర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గాదె మిలీనియం శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సమీక్ష సమావేశ కార్యక్రమం నిర్వహించారు. మార్చి 13న జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఓటర్‌లను గుర్తించి వారి ఫోన్ నెంబర్లను వారితో మమేకం అయి, మన పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం కరపత్రం ద్వారా ప్రచారం కార్యక్రమం నిర్వహణ కొరకు సమావేశం నందు చర్చించడం జరిగింది. వార్డుల వారీగా అబ్జర్వర్లు నియమించిన వారితో ఎమ్మెల్సీ ఓటర్లను గుర్తించి ప్రతి గడపకు వెళ్ళి వారికి వ్యక్తిగతంగా మనపార్టీ అభ్యర్థికి ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసే విధంగా చైతన్యం చేయాల్సిందిగా వార్డులో ఎన్నికల పరిశీలకులను వార్డు అధ్యక్షులును, కార్పొరేటర్లను సమిష్టిగా ఎన్నికల ప్రచారం చేసే విధంగా చైతన్యం చేయాల్సిందిగా ఆనంద్‌కుమార్ దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, వైఎస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, స్టాండింగ్ కమిటీ మెంబర్ పీవి సురేష్, కార్పొరేటర్లు ముర్రు వాణి, బల్ల లక్ష్మణరావు గుండపు నాగేశ్వరరావు, వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణారావు భీశెట్టి గణేష్, చుక్కా ప్రసాద్‌రెడ్డి, దొడ్డి కిరణ్, అయితంశెట్టి గోపి, గొర్లె అప్పలాస్వామినాయుడు, సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, దాడి సత్యనారాయణ, ఆళ్ల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.



## విశాఖకు తొమ్మిది ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ కియోస్కులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



విశాఖ నగర పరిశుభ్రతకు పర్యావరణ పరిరక్షణ నగరంలో ప్లాస్టిక్‌కు నిషేదించామని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు పేర్కొ న్నారు. జీవీఎంసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని ఆక్రమించిన ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయవలసిన అవసరం ఉందని అందుకు కఠిన నియమాలతో నగరంలో ప్లాస్టిక్‌ను నిషేదించామని నిషేధం తరువాత ప్రజలలో మార్పు వచ్చిందన్నారు. నగరంలో రోజుకు 10 టన్నుల ప్లాస్టిక్‌ను వినియోగించేవారిని ప్రస్తుతం అది 3 టన్నులు వస్తుందని ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. అందుకు కాగితపు చెక్క ఆకులతో చేసిన ప్రత్యామ్నాయ వస్తువులు వాడాలని తెలిపారు. పూర్ణామార్కెట్లో మొదట ప్లాస్టిక్ కియోస్కును ఇటీవల ప్రారంభించి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా నగరంలో తొమ్మిది కియోస్కులు గవర కంచరపాలెం, అనకాపల్లి, మెయిన్‌రోడ్డు, గాజువాక, మధురవాడ, తగరపువలస, వేపగుంట, ఎంవిపి కాలనీ, జగదాంబ జంక్షన్ సీతమ్మధార తదితర ఆ ప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్లాస్టిక్ కియోస్కుల ద్వారా నగరంలో గల వివిధ వాణిజయ వినియోగదారుల డిఆర్డిఓ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిచే ఆమోదించిన మొక్కజొన్న ముడిపదార్థాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులను అందుబాటులో ఉంటాయన్నారు. ఇవి 90 రోజులలో భూమిలో పూర్తిగా కలిసిపోయి ఎరువుగా మారుతాయని పేర్కొన్నారు. ఈ కియోస్కుల ద్వారా చెక్క, ఆకులు, పేపర్, స్టీల్, నారా తదితర వస్తువులు తక్కువ ధరలకే అందుబాటులో ఉంచుతామన్నారు. నగర ప్రజలు భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించేందుకు ప్లాస్టిక్ విడనాడాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్, వాణిజయరాం సేవలు చిరస్మరణీయం

### ఘనంగా స్వర నీరాజనం

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తెలుగునాట కళా తపస్వి స్వర్గీయ కె.విశ్వనాథ్, వాణిజయరాం అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. తెలుగు చలనచిత్ర రంగం ద్వారా ప్రజల గుండెల్లో వారు శాశ్వతంగా గుర్తిండిపోతారన్నారు. ఈమేరకు శనివారం రాత్రి డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కె.విశ్వనాథ్, వాణిజయరామ్‌ల పేరిట స్వరనీరాజనం కార్యక్రమం నిర్వహించారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యాక్షులు దాడి సత్యనారాయణ, సినీనటుడు ప్రసన్న కుమార్, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్లశ్రీనుబాబు, మహ్మద్‌ఖాన్, యాద్‌కుమార్, రవితేజ, సంఘం కార్యదర్శి కృష్ణ కిషోర్ తదితరులంతా విశ్వనాథ్, వాణిజయరామ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పైడా కృష్ణప్రసాద్, దాడి సత్యనారాయణలు మాట్లాడుతూ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నారు. ఎన్నో మంచి సినిమాలను తెలుగు ప్రజలకు అందించిన విశ్వనాథ్, సినీ ప్రపంచంలో వేలాది పాటలను ఆలపించి స్వర్గీయ ప్రముఖ గాయనీ వాణిజయరాం సభికుల మన్ననలు పొందారున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కిషోర్, ఆర్గనైజర్ అప్పారావు, విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జనార్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివజ్యోతి, రాథో గణేష్,రమేష్‌తో పాటు పెద్దఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థలో వృద్ధులకు అన్నదానం



జగదాంబ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రముఖ సంఘసేవకులు, వైఎస్సార్సీపి మైనార్టీ ముస్లిం నాయకులు ముజీఫ్ ఖాన్ కుమారుడు మహమ్మద్ అతిక్‌ఖాన్ పుట్టినరోజు సందర్భంను పురస్కరించుకుని శ్రీస్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముజీద్‌కాన్, ఆయన కుమారులు అతిక్‌ఖాన్ పాల్గొని వృద్ధులకు అన్నదానం చేశారు. వివేకానంద ఆశ్రమంలో తమ కుమారుడి పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తాము పాలుపంచుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

## విమ్స్‌లో హెపటైటిస్ బి డ్రైవ్



ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్)లో శనివారం హెపటైటిస్ బి డ్రైవ్ వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విమ్స్ డైరెక్టర్ డా॥ కె.రాంబాబు హాజరై డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెపటైటిస్ బి వైరస్ నుంచి రక్షణ కల్పించేందుకు ఈ వ్యాక్సినేషన్ విమ్స్ సిబ్బందికి వేయటం జరిగిందన్నారు. హాస్పటల్స్‌లో పనిచేసే సిబ్బందికి వేగంగా వైరస్ సోకే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని ఉద్దేశంతో కెజిహెచ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం సహకారంతో ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ డ్రైవ్‌లో నాలుగు వందల మంది సిబ్బందికి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ గ్యాస్ట్రోఎం ట్రోలజీ విభాగాధిపతి డా॥ గిరినాథ్, విమ్స్ ఆర్ఎంఓ డా॥ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నెక్సన్ ఈవీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భారతదేశ అగ్రగామి ఆటోమొబైల్ తయారీ సంస్థ భారతదేశ ఈవీ విప్లవంలో అగ్రగామి టాటా మోటర్స్ నేడిక్కడ శ్రీనగర్ నుంచి కన్యాకుమారి దాకా తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ నెక్సన్ ఈవీ ఛాలెంజింగ్ జర్నీని ప్రకటించింది. ఫిబ్రవరి 25న నెక్సన్ ఈవీ ప్రయాణం ప్రారంభం కానుంది. ఈవీ ప్రయాణంలో వేగవంతమైన కే 2 కే రికార్డు సృష్టించేందుకు ఈ ప్రయత్నం జరుగుతోంది. ఒత్తిడి లేనిఅనుభూతిని అందించేందుకు వీలుగా టాటా మోటర్స్ తన నెక్సన్ ఈవీ శ్రేణిని 453 కి.మీ కు మెరుగుపర్చింది. టాటా పవర్ దేశవ్యాప్తంగా హైవే చార్జింగ్ మౌలిక వసతులను మెరుగుపరుస్తోంది, ఈ ప్రయణంలో నెక్సన్ ఈవీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల గుండా, భారత ఉపఖండపు కష్టతరపు ఉపరి తలాల మీదుగా పయనించనుంది.

## ఉపాధే లక్ష్యంగా భిష్మా ఇనిస్టిట్యూట్

### - ఏవియేషన్ రంగంలో యువతకు అవకాశాలు

### - ఎయిర్ ఇండియాలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విద్యార్థులకు ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా విశాఖలో భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్స్ సంస్థ ముందుకు వెళ్తుంది. విద్యార్థులతో పాటు బయట సంస్థలలో ఏవియేషన్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఎయిర్ ఇండియా సంస్థల ఉద్యోగాల కోసం ఇనిస్టిట్యూట్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. భిష్మా సంస్థ మేనేజ్‌మెంట్ అండ్ సైన్స్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ సుగున్ మాట్లాడుతూ భవిష్యత్తులో దేశంలో మరెన్ని ఎయిర్ పోర్టులు రానున్న తరుణంలో ఎవివేషన్ కోర్సుకు ప్రాధాన్యత వుంటుందన్నారు. విద్యార్థులకు అవగాహన లేకపోవడం విద్యను పూర్తి చేసిన తర్వాత ఇంటికే పరిమితం అవుతున్నారని అంత వాటిని అధిగమించడానికి నూతన కోర్సులు తీసుకువచ్చాయని తెలిపారు. అనంతరం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ స్థాపించి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కోర్సులో అభ్యసించిన విద్యార్థులు త్వరగా ఉపాధి అవకాశాలు పొందుతారని అన్నారు. జనరల్ బీబీఏతో పాటు టూరిజం అండ హిస్పిటల్ ఏవియేషన్ డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వేగంగా స్థిరపడే కోర్సుల్లో జాయిన్ చేయాలని సూచించారు.

## టీడీపీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద



అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

టీడీపీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని అనకాపల్లి మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహంచారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ ఒక్క ఓటు కీలకమే అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ అన్నారు రాష్ట్రంలో వైకాపా అవినీతిని నిరుద్యోగులకు యువతకు వివరించి ఓట్లను అభ్యర్థించలని కోరారు. జగన్‌రెడ్డి ఉద్యోగులను హింసిస్తున్నారు అని అన్నారు. అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర యువతకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటిని బాలాజి కోణతాల శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పచ్చికుర రాము, నంబారి శ్రీను, రాష్ట్ర మహిళా నాయకులు సేనాపతి స్వరూపా, ఎంపీటీసీ తోటాడ విజయ్, అక్కిరెడ్డి రమణబాబు, చదరం కాశీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం నిర్వహించిన గ్రామాభ్యుదయ సంఘం



జగదాంబ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గ్రామ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో రాంజీ ఎస్టేట్‌లో శనివారం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు హాజరై ఆయన చేతుల మీదుగా అన్నదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నిదానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి చాలా గొప్పదన్నారు. రామ అభ్యుదయ సంఘం ప్రతినిధులు చేస్తున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమన్నారు. ప్రతినెల అందిస్తున్న అన్నసేవా కార్యక్రమం ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో రాంజీ సేవా సంఘం ప్రతినిధులు, దళిత సే సిటీ కన్వీనర్ గొల్మఆల మీనా, సిటీ సెక్రటరీ పట్నాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుల సహకారంతోనే ఎలయన్స్ ప్రగతి సాధ్యపడుతుంది




జగదాంబ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అసోసియేషన్ ఆఫ్ ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో ఎలయన్స్ అంతర్జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. ఎలయన్స్ అంతర్జాతీయ సదస్సు ఎలయన్స్ అంతర్జాతీయ స్థాయి అధ్యక్షులు వి.ఎం. రావు, గీతాంజలి దంపతులు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ సభ్యులందరి సహకారంతోనే ఎలయన్‌స సంస్థ ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. ప్రత సభ్యుడు ఎలయన్స్‌సంస్థ అభివృద్ధి జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు నిస్వార్థంగా సేవలు అందించాలన్నారు. ఎలయన్స్ అంతర్జాతీయ సా ్థయి పూర్వాధ్యక్షులు బి.తిరుపతిరాజు మాట్లాడుతూ విశాఖలో ఎలయన్స్ అంతర్జాతీయ సదస్సు మీ అందరి సహకారంతో విజయవంతమైందని, జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు వివిధ రాష్ట్రాల దేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ స్థాయిలలో వివిధ హోదాలలో చక్కని సేవలందించిన వారికి వార్డులను అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలయన్స్ అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు టిపి గాంధీ, డాక్టర్ పిశాంతమ్మ, అనూప్ మిట్ల్, కులదీప్ సింగ్, కె.రంగారావు, పంకజ్ శ్రీవాత్సవ, మాతివనన్, ఆర్కే శాక్స్న, డిస్ట్రిక్‌ట గవర్నర్ కే గాంధీ, మీడియా ఇన్‌చార్జి ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం వైఎంసిఏ నుండి కాళీమాత గుడి వరకు సమైక్యతాభావంతో సమైఖ్యతకు నిదర్శనంగా శోభాయాత్ర నిర్వహిస్తున్నట్టు బి.తిరుపతిరాజు తెలిపారు. అనంతరం యధావిధిగా వుడాచిల్డ్రన్స్ ఎరీనాలో ముగింపు సభ జరుగుతుందన్నారు.

## మార్చి 2 నుంచి ఫర్నిచర్ ఎక్స్ పో

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గ్రేటర్ నోయిడా ఢిల్లీలోని ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో మార్చి 2 నుంచి 5 వరకు ఢిల్లీ వుడ్ ప్రదర్శన షో జరగనుంది. రాబోయే ఢిల్లీ వుడ్ 7వ ఎడిషన్‌లో చెక్క పని ఫర్నిచర్ తయారీ పరిశ్రమకు చెందిన వాటాదారుల అనేక జాతీయ అంతర్జాతీ నిర్ణయాధికారులు పాల్గొననున్నారు. ప్రదర్శనలో లేటెస్ట్ ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీస్ వుడ్ వర్కింగ్ మెషినరీ టూల్స్ ఫిట్టింగ్స్ యాక్సెసరీస్ రామెటీరియల్స్ ప్రొడక్ట్స్ మొదలైనవి ఉంటాయి. నాలెడ్జ్ షేరింగ్ ఫోరమ్‌గా ఢిల్లీలో పరిశ్రమల సంఘాలు నిర్వహించే తాజా పోకడలు ఆవిష్కరణపై బహుళ సెమినార్‌లు అలాగే ఫర్నీచర్ ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. ఇండియా మ్యాట్రెస్‌ఎక్ ప్లస్ ఆప్‌హోల్డ్‌ర్ సప్లైనరీ ప్రొడక్షన్ టూల్స్ ఎక్విప్‌మెంట్ ఆప్ హోల్‌స్టరీ ప్రొడక్షన్ టెక్నాలజీ మెషినరీ సామాగ్రి బెడ్ సిస్టమ్స్ కొత్వ మెటీరియల్స్ ట్రేడ్ అసోసియేషన్ ప్రదర్శించబడతాయి.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించిన చింతపల్లి రాంబాబు

జగదాంబ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



విశాఖ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రముఖ న్యాయవాది చింతపల్లి రాంబాబు తన ప్రత్యర్థిపై 609 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. చింతపల్లి రాంబాబు 93-94 సంవత్సరానికి గాను న్యాయవాదుల సంఘానికి కార్యదర్శిగాను, 94-95 జిల్లా బిసి సంఘాలకు జిల్లా కార్యదర్శిగాను, ప్రస్తుతం కళ్ళు గీత కార్మికుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా తన సేవలందిస్తున్నట్టు తెలిపారు. ఆయన తండ్రి, ప్రముఖ న్యాయవాది చితపల్లి వీరన్న 1988 నుంచి 95 వరకు ప్రభుత్వ న్యాయవాదిగా ఎంతో మందికి విశిష్ట సేవలందించారు. తల్లి శశిరేఖ గృహిణిగా ఉండి బిడ్డలకు విద్యాబుద్దులు నేర్పించడంలో ఎంతో కృషి చేశారన్నారు. తనను గెలిపించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ, జిల్లాకోర్టులో ప్రతి ఫ్లోర్‌కు మంచినీటి సౌకర్యం,పబ్లిక్‌కోసం టాయ్‌లెట్స్, క్యాంటీన్, లిఫ్ట్ సౌకర్యం ఇవన్నీ హైకోర్టు అనుమతితో చేయనున్నట్టు తెలిపారు. అంతేకాకుండా 300 నుంచి 400 మంది పట్టేవిధంగా మంచి హాల్‌ను హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడతానని హామీ ఇచ్చారు.

## జీడిగుప్ప పంచాయితీలో యుద్ధప్రాదిపదికన చేతి పంపుల మరమత్తులు



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని జీడిగుప్ప గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జీడిగుప్ప, ముత్యాలమ్మ గండి, బీమావరం, రాయగూడెం, కోటరిగొమ్ము, దారపల్లి, ములకపల్లి గ్రామాల్లో సర్పంముట్ల బాలరాజు ఆధ్వర్యంలో శనివారం యుద్ధప్రాదిపదికన చేతి పంపుల మరమ్మత్తులు, ప్లబింగ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజలకు ఎక్కడా నీటి ఎద్దడి రాకూడదని ఈ పనులు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజు వెంట వైసిపి మండల కన్వీనర్ పోడియం గోపాలరావు, ఎస్సిఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, ఎస్సి సెల్ నాయకులు చీమల కాంతారావు, మాచర్ల వెంగరావు తదితరులు పాల్గొన్నారు.

## 1న సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట



మాడుగుల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో ఎం.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మార్చి ఒకటో తేదీన శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేపట్టనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు చింత వెంకటనారాయణమూర్తి శనివారం తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈనెల 27న నూతన విగ్రహాలను తిరువీధి ఉత్సవం నిర్వహించి వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే 28న పంచామృతాభిషేకం, హోమాది కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మార్చి ఒకటో తేదీన ఉదయం 7.25 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, ఎంపీపీవీ రామధర్మజ, జడ్పిటిసి కే.రమణమ్మ, గ్రామ సర్పంచ్ జి.సంజీవరావు తదితరులు హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహిస్తామన్నారు. కాబట్టి భక్తులు పుర ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## కొలాని సత్కరించిన కరణం



చోడవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి ఎమ్మెల్యేల కోటాలో ఇటీవలే ఎమ్మెల్సీగా ఎంపికైన చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు కోలా గురువులను శనివారం ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సత్కరించారు. చోడవరం క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని ఎమ్మెల్సీ కోలా గురువులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ సందర్భంగా ధర్మశ్రీ కూడా కోలా గురువులకి మిఠాయి తినిపించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోలాను సత్కరించిన బూడి



మాడుగుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

శాసన మండలికి ఎంపికైన కోలా గురువులను శనివారం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శాలువాతో సత్కరించి అభినందించారు. విశాఖపట్నానికి చెందిన మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు శాసనమండలి ఎమ్మెల్యే, ఎంపి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీఎం జగన్ ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో శనివారం తారువలోని ఉపముఖ్య మంత్రి కార్యాలయంలో ఆయన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం జగన్‌కి రుణపడి ఉంటానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా కోలా గురువులకి ఎమ్మెల్సీ పదవి రావడంపై డిప్యూటీ సిఎం హర్షం వ్యక్తం చేసి, శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ డైరెక్టర్ రామన్న పాత్రుడు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



మాడుగుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి కేంద్రం లోని శ్రీ ఉమామహేశ్వరి దేవి ఆలయం ప్రాంగణంలో ఉమామహేశ్వరి దేవి ఉత్సవాలు పురస్కరించుకున్న ప్రతి ఏటా ఏర్పాటు చేసే అన్న సమారాధన కార్యక్రమం ఈ ఏడాది కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ



పీఎం పాలెం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు రెల్లిపేట, ఆంధ్రా విశ్వవిద్యాలయం అవుట్ గేట్, సామాజిక కేంద్రం, చేపల బజారు ఎదురుగా, చిన వాల్తేర్ సచివాలయం పరిధిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పర్యవేక్షణ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య సిబ్బందికి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిమ్మితం సెషన్ ప్లానింగ్, శిశువుల జాబితా తయారు చేసుకోవాలని వాక్సిన్ పోటేన్సి పోకుండా వాక్సిన్ కారియర్‌లో ఐస్ ప్యాక్‌లు సరిగా సిద్ధం చేసుకోవాలని, ప్రతీ బుధ, శని వారాలు క్రమం తప్పకుండా నూటికి నూరు శాతం శిశువులందరికి వాక్సినేషన్ జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, శ్రీ నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర భూ సర్వేలో ఆక్షేపణలపై గ్రామసభ



గొలుగొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నాగన్న దొరపాలెంలో 2నెలల క్రితం నిర్వహించిన సమగ్ర భూ సర్వేలో నమోదు చేసిన భూ వివరాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని డిటి బాలు దొర రైతులను కోరారు. రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులతో నర్సింగపల్లి రామకోవెల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్వేలో సేకరించిన వివరాలను వెల్లడించారు. రైతులు చూపిన భూ హద్దుల ప్రకారం వారి రికార్డులు పరిశీలించి నిర్ధారణ చేసిన అనంతరం ఈ వివరాలు గ్రామ సభలో తెలియజేస్తున్నట్లు వివరించారు. అలాగే రైతులు తమ వివరాలను పరిశీలించి గ్రామ వాలంటీర్ల దగ్గర అందుబాటులో ఉన్న జాబితా ఆధారంగా తమ ఆక్షేపణలను తెలియజేయాలన్నారు. అలాగే భూమి యొక్క నమోదు ఎక్కువ తక్కువ, పేర్లు, తండ్రి పేర్లు సర్వే నంబర్లు, సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. రెండు మూడు రోజుల్లో అభ్యంతరాలను తెలియజేస్తే పరిశీలించి తగిన చర్యలు చేపడతామని అన్నారు. నాగేంద్ర పాలెం రెవిన్యూ పరిధిలో 500 వరకు ఎల్‌పి నెంబర్లు నమోదయ్యాయని తెలిపారు. వీటి ఆధారంగానే కొత్త వివరాలతో భూహక్కు పత్రాలు తయారు చేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, మండల్ సర్వేర్ చినబాబు, వీఆర్వో అప్పారావు, వీఆర్ఏ గౌతమ్‌రాజు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## పోర్నోగ్రఫీపై అవగాహన కార్యక్రమం

అరకులోయ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో పోర్నోగ్రఫీ (అశ్లీల సాహిత్యం, దృశ్యాలు) అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సిఐ జి.డి.బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు చదువుపైన శ్రద్ధ వహించాలని, టెక్నాలజీని విద్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని అలా కాకుండా యువత పోర్నోగ్రఫీ వలన చాలా కఠిన శిక్షలు అనుభవించవలసి వస్తుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ టెక్నాలజీని దుర్వినియోగం చేయడం వలన జరిగే దుష్పరిణామాల్లో మహిళలపై లైంగిక దాడులు కూడా ఒకటన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ అశ్లీల సాహిత్యం, అసభ్యకర దృశ్యాల మూలంగా యువతను కలుషితం చెయ్యడమే కాకుండా స్త్రీలపై లైంగిక దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో ప్రముఖ వైద్య శాస్త్రవేత్త ప్రసంగం



మాధవధార, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మానవ ప్రయత్నంతో పెద్ద విజయాలు కూడా అతిసులువుగా సాధించవచ్చని డాక్టర్ మనోరంజన్ రంజిత్ అన్నారు. డా.మనో రంజన్ రంజిత్ ప్రాంతీయ వైద్య పరిశోధనా సంస్థలో సైంటిస్ట్ జిగా ఉంటూ భారతీయ వైద్య పరిశోధనా మండలిలో అత్యుత్తమ పరిశోధకునిగా గుర్తించ బడ్డ వ్యక్తిఅని సీతం ఇంజ నీరింగ్ కళాశాలలో జరిగిన గౌరవ సభలో ప్రసంగిస్తూ ఆచార్యులు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన విధంగా పరిశోధనా రంగంలో అభివృద్ధి సాధించాలని, మానవతా విలువలను పెంచే విధంగా విద్యార్థు లకు తర్ఫీదునివ్వాలని ఆయన తన జీవితంలోని సంఘటనలను వివరిస్తూ సందేశం ఇచ్చారు. డాక్టర్ మనో రంజన్ రంజిత్ దేశంలోని పేరున్న మలేరియా శాస్త్రవేత్త అని ఆయనను మార్గదర్శకంగా తీసుకుని సీతం విద్యార్థులు, ఆచార్యులు కృషి చేయాలని కళాశాల సంచాలకులు మజ్జి శశిభూషణరావు పిలుపునిచ్చారు. కళాశాల ప్రధానాచార్యులు డా.డి.వి.రామమూర్తి, విభాగఅధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## తపాలశాఖలో పొదుపు చేయండి.. పోస్ట్‌మాస్టర్ జనరల్ వి.రాములు

చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



తపాలా శాఖ కార్యాలయాల్లో పొదుపు పథకాలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శని వారం మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ తపాలాశాఖ బ్రాంచి కార్యాలయంలో విశాఖ పట్నం రీజియన్ పోస్ట్ మాస్టారు జనరల్ వి. రాములు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో పథకాలైన ఎస్బి, ఆర్డి, పీడి, ఎస్ఎస్ఎ, తపాలా జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాలెన్స్‌లపై అవగాహన కల్పించారు. తపాలా శాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సౌత్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు స్థానిక బిపిఎం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవతార్ మెహర్‌బాబా జయంతి వేడుకలు

### అన్న సమారాధన ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు



చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ అవతార్ మెహర్ బాబా జన్మదిన వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద గల అవతార్ మెహర్‌బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ, ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఆలయంలో అవతార్ మెహర్ బాబా విగ్రహాన్ని దర్శించుకుని, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, వర్తకసంఘం పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## గిరిజనులకు మౌళిక వసతులు కల్పించడమే ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ లక్ష్యం

### అర్హులైన లబ్ధిదారులకు అందని పెన్షన్

రంపచోడవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



లోతట్టు గిరిజన గ్రామాల్లో కనీస సదుపాయాలు లేకుండా జీవిస్తున్న గిరిజనులకు తమ వంతు సహాయం అందించడమే ఆర్.ఎస్ స్వేచ్ఛ సొసైటీ లక్ష్యం అని డా.కంటా స్వాతి తెలిపారు. శనివారం ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ టీం వైరామవరం మండలం గుర్తేడు పంచాయితీ సింగన కోట గ్రామాన్ని సందర్శించారు. ఆరు గంటలు దట్టమైన అటవీ ప్రాంతం గుండా కొండలలో నడిచి వెళ్లి గిరిజనులకు కావలసిన మందులు, బట్టలు, రేషన్, నిత్యావసర సరుకులు, బ్రేడ్స్, ఫ్రూట్స్ అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.స్వాతి మాట్లాడుతూ ఇక్కడ గిరిజనులకు ఎటువంటి మౌళిక సదుపాయాలు లేవని విచారం వ్యక్తం చేశారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేదని గిరిజనులందరూ తీవ్ర అనారోగ్యాలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ కూడా అందడం లేదని అదే విధంగా వికలాంగులైన పిల్లలకు పెన్షన్ మంజూరు చేయడం లేదని ఎటువంటి మెడికల్ సదుపాయాలు లేవని తెలిపారు. ఇప్పటివరకు అధికారులు ఎవరూ ఈ గ్రామానికి రాలేదని గ్రామస్తులు చెప్పడం చాలా బాధాకరమని అన్నారు. అధికారులతో మాట్లాడి అర్హులైన వృద్ధులకు పెన్షన్ రావడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్ఎస్ స్వచ్ఛ సొసైటీ ద్వారా సోమవారం గ్రీవెన్స్‌లో రంపచోడవరం ఐటీడీఏ పీవో దృష్టికి ఈ గిరిజనుల సమస్యలను తీసుకువెళ్లి వీలైనంత త్వరగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌తో పాటు ప్రభుత్వం నుండి అందే పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## మహిళలపై ఆన్‌లైన్ లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమం

### ఆన్‌లైన్ వేదికగా లైంగికంగా వేధింపబడుతున్న పిల్లలకు ఫోక్సో చట్టం ఎంతో దోహదం : సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ అడ్డాగా లైంగిక వేధింపులతో మహిళలపై జరుగుతున్న అరాచకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతున్న ప్రపం చంలో ఆన్‌లైన్ లైంగిక వేధింపులకు గురికాబడుతున్న మహిళలు ఎంతోమంది ఉన్నారని సైబర్ క్రైమ్ నేరగాళ్ల వలలో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న మహిళలు, పిల్లలను రక్షించేందుకు భారతీయ ప్రభుత్వం పోక్సో చట్టన్ని తీసుకురావడం జరిగిందని వివరించారు. ఈ ఫోక్లో చట్టం ద్వారా లైంగికంగా వేధింప బడుతున్న అనేక రక్షింపబడడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. పోక్సో చట్టం ద్వారా లైంగికంగా పిల్లలను వేధించే వారిపై సెక్షన్ 67బి ఐటీ చట్టం–2000 ప్రకారం సెక్షన్ 14 ఫోక్సో చట్టం–2012 క్రింద శిక్షించడం జరుగుతుందని వివరించారు. ఆన్‌లైన్ వేదికగా లైంగికంగా ఎవరు వేధించిన నేరుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, మహిళా పోలీస్ శాంతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సహకరించండి

### పట్టభద్రులను కోరిన జీకేవీధి వైసిపి నాయకులు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం సంకాడ పంచాయితీ పరిధిలో నిమ్మలపాలెం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు సహకరించాలని పట్టభద్రులైన గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరువయ్యేలా అమూల్యమైన పాలనతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధీనంలో ముందంజలో ఉందని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పట్టభద్రులందరూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిని గమనించి ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతా దేముడు, సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, ఎంపీటీసీ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గౌరమ్మ సారె ఊరేగింపు



యలమంచిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తులసినగర్‌లో చేసి ఉన్న గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద గౌరమ్మ సారె ఊరేగింపును శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి నగర్‌లోని గౌరీ పరమేశ్వరుల విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి అనంతరం ప్రతి ఇంటి నుంచి తీసుకువచ్చిన సారెను గౌరీ పరమేశ్వరుల గుడి వద్ద నుండి పాతవీధిగా యలమంచిలి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్ల కొండబాబు ఆదారి వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఉచిత వైద్య పరీక్షలు



ఎస్.రాయవరం. ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలో పనిచేస్తున్న మండలంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. శనివారం ఉదయం పెదగుమ్ములూరు గ్రామం లోనున్న వేంకటేశ్వర పోలీ క్లినిక్ వైద్యుడు పి.అనిల్ వర్మ నేతృత్వంలో మేన్ కైండ్ ఫార్మా సభ్యులచే స్థానిక పాత్రికేయులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపి, షుగర్, కొలస్ట్రాల్, ఈసిజి ట్రైగ్లిసరేట్స్ వెయిట్ వంటి పరీక్షలు చేసి వారికి తగు సలహాలు సూచించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. వారికి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన వైద్యులు అనిల్ వర్మకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేకైండ్ ఫార్మా మేనేజర్లు కె.సురేష్‌కుమార్, ఎం.నాగేశ్వర రావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం తగదు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గ్రామభివృద్ధి కోసం శ్రమిస్తున్న తనపై అసత్య ప్రచారం చేస్తూ నిందలు మోపడం తగదని సర్పంచ్ కోశెట్టి వెంకటరమణ తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన పెద ఉప్పలం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని, ఐదువేల జనాభా కలిగిన గ్రామంలో సర్వే చేపట్టి సుమారు పద్దెనిమిది వందల నీటి కుళాయిలు ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేశామని, ఇప్పటి వరకు నాలుగువందల డెబ్బై ఐదు కనెక్షన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. వేసవి కాలంలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతీ ఇంటికి రక్షిత మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని, గ్రామ ప్రజలకు కుళాయి కనెక్షన్ ఇచ్చే క్రమంలో ఎటువంటి రాజకీయ దురుద్దేశాలు లేకుండా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులతో, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, కానీ కొంతమంది పశువుల పాకలకు, వారి వ్యాపార కేంద్రాలకు కుళాయి కనెక్షన్ కావాలని అడిగినప్పుడు నేను ఆమోదించక పోవడంతో కావాలని తనపై దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఇష్టారీతిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, గ్రామాభివృద్ధికి సంబంధించి ఏవైనా తప్పులు, అవకతవకలు జరిగినట్టు తెలిస్తే బహిరంగంగా విచారణ చేపట్టవచ్చునని లేని పక్షంలో తనపై దుష్ప్రచారం మానుకోవాలని, లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెదగుమ్ములూరులో రేపు ఉచిత వైద్యశిబిరం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరులో రేపు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రముఖ వైద్యులు బి.బంగారయ్య తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులకు ఇచ్చిన సమాచారం మేరకు రేపు ఉదయం అనగా ఆదివారం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలందరికీ ఉచిత మెగా వైద్యశిబిరం ద్వారా వైద్య సేవలను అందజేస్తున్నామని, ఈ వైద్యశిబిరంలో అన్నిరకాల వ్యాధులకు ప్రముఖ వైద్యులచే ప్రత్యేకంగా పరీక్షించి ఉచితంగా మందులు అందిస్తారన్నారు. గుండె జబ్బుల ప్రత్యేక వైద్యులు, వైద్యశిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారని, అవసరం అయిన వారికి ఈసిజి, బ్లడ్ షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. బిబిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంను పెదగుమ్ములూరు చేపల మార్కెట్ వద్ద అనగా అడ్డురోడ్డు తిమ్మాపురం విశాఖడైరీ పాలకేంద్రం ఎదురుగా నిర్వహిస్తున్నామని సహాయం కొరకు తమ హెల్ప్‌లైన్ నెంబర్లు 8333093121, 8099246209, 8074269054 సంప్రదించాలని సూచించారు.

## ఏఐసీసీ సమావేశాల్లో పాల్గొన్న ఏసు

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో జరుగుతున్న ఏఐసిసి 82వ ప్లీనరీ సమా వేశాలకు పాయకరావుపేట నియోజక వర్గం నుంచి నక్కపల్లి మండలం దేవ వరం గ్రామానికి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.ఏసు పాల్గొన్నారు. ఆ సందర్భంలో ఏఐసీసీ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు జాతీయ నాయకులు చేతుల మీదుగా సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సమావేశాలకు అవకాశం దొరకడం ఎంత సంతోషంగా ఉందని ఏసు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు.

## అగ్ని బాధితులకు బియ్యం పంపిణీ



నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని రేబాక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు టిడిపి నాయకులు సహాయం అందజేశారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బాధితులు కర్రీ నాగేశ్వరరావు కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. జరిగిన అగ్ని ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని వెంకటేష్ తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఎంపీటీసీ కుంచే మదు, మాడి శెట్టి నానాజీ, పల్లానాగరాజు, చిన్న అప్పారావు, మాస సత్యప్రసాద్, రేబాక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఇండ్ల నిర్మాణాలు పరిశీలన

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని చిన్నతీనార్ల గ్రామంలో ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న జగనన్న గృహ నిర్మాణాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు శనివారం పరిశీలించారు. ముందుగా గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన సకాలంలో గృహాలు నిర్మించుకోవాలని కోరారు. ఆయన వెంట ఈఓపిఆర్డి వెంకట్ నారాయణ హౌసింగ్ ఏఈ రాజు, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, ఇంజనీరింగ్ సిబ్బంది పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కొప్పిశెట్టి హరిబాబును పరామర్శించిన చెంగల



నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనారోగ్యాలకు గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న ఉపమాక మాజీ ఎంపిటిసి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగపు జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబును మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు శనివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై పలు సూచనలు బిడిఎస్పి ప్రేమ్ కుమార్

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



జాతీయ రహదారిపై తరచూ జరుగు తున్న రోడ్డు ప్రమాదాలపై నర్సీపట్నం డిఎస్పి ప్రేమ్ కుమార్ సాటి సిబ్బందికి పలు సూచనలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఎస్.రాయవరం మండలం ధర్మవరం వద్ద లారీ ఆర్టీసీ బస్సులు ఢీకొట్టిన సంఘటనలో జరిగిన ప్రమాదం పరిస్థితిపై డి.ఎస్.పి పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఇంత పెద్ద ప్రమాదం జరగడానికి గల కారణాలు సంఘటన స్థలాన్ని బట్టి తెలుసుకున్నారు. ముందుగా డీఎస్పీ ప్రేమ్ కుమార్ బస్సు ప్రమాదంలో గాయపడి వారికి మెరుగైన వైద్యం అందేటట్లు శుక్రవారం రాత్రి వరకు వైద్యుల సంప్రదిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇదిలా ఉండగా సిఐ నారాయణరావు ఎస్సై ప్రసాదులకు వైద్యం సక్రమంగా ఉండేటట్లు దగ్గరుండి చూడమని ఆదేశాలు కూడా జారీ చేయడంతో మెరుగైన వైద్యటట్లు వైద్యులు ప్రయత్నించారు. డిఎస్పి ప్రేమ్ కుమార్ ఈ ప్రమాద పరిస్థితిపై వైద్య విషయంలో గాయపడినవారిని ఆసుపత్రికి తరలించే విషయంలో పోలీసులు వైద్యులు సహకరించిన తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండా ల్సిన అవసరం ఎంతైనా ఉందని, చుట్టుపక్కల గ్రామా ల ప్రజలకు వాహన దారులకు ప్రమాదాల నివా రణ విషయమై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సిబ్బందికి ఈ సందర్భంగా డిఎస్పి సూచించారు. ముందుగా సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు.

# వణికిస్తున్న మరో వైరస్

## అడెనో వైరస్‌తో బెంగాల్‌లో ఆందోళన




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** కరోనా వైరస్ మహమ్మారినుంచి బయటపడుతున్నామని సంతోషించలోపే ప్రపంచాన్ని మరో వైరస్ చుట్టుముడుతోంది. అదికూడా భారత్‌లోనే వెలుగులోకి వస్తున్నదని చెపుతుంటే మరింత ఆందోళన కలుగుతోంది. కొద్దిరోజులుగా పశ్చిమబెంగాల్‌ను అడెనో వైరస్ టెన్షన్ పుట్టిస్తోంది. కొంతకాలంగా ఈవైరస్ బారిన పడిన చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. అడెనోతో పెద్దలు కూడా అనారోగ్యం బారినపడు తున్నారు. ఇంచుమించు జనవరి నుంచి ఈకేసులు పెరుగుతున్నాయి. వీరిలో ఎక్కువగా జలుబు, జ్వరం, గొంతు నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు న్యుమోనియా వంటి లక్షణాలున్నాయి. ఈ రోగులు దగ్గడం, తుమ్మడంతోపాటు ఒకరిని తాకడం వల్లకూడా మరొకిరిక సోకే ప్రమాదం ఉంది. అడెనోవైరస్‌ను అంత తేలికగా తీసుకోకూడదని చెపుతున్నారు. గుండెసంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవాళ్ల శ్వాస సంబంధిత వ్యాధులున్నవారిపై ఈ వైరస్‌ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని చెపతున్నారు. ఈ వైరస్‌సోకిన వారికి ఎలాంటిప్రత్యేక చికిత్సలులేవు. లక్షణాలను బట్టి వైద్యం చేస్తున్నారు. కొంతమంది పిల్లల్ని ఆసుపత్రుల్లోనే ఉంచి చికిత్సచేస్తున్నారు. మరికొందరికి ఆక్సిజన్‌కూడా ఏర్పాటుచేయాల్సివస్తోంది. స్వాబ్‌టెస్ట్‌ద్వారా ఈ వైరస్‌ను గుర్తిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలని అంటున్నారు. ఈ వైరస్ వ్యాప్తినిముందు అత్యవసరంగా అరికట్టాలని చెపుతున్నారు.కరోనా మార్గదర్శకాల తరహాలోనే తరచూ చేతులను సబ్బునీళ్లతో కనీసం 20 సెకన్లపాటు శుభ్రంచేసుకోవాలి. మాస్కులు ధరించాలని, ముక్కునోరు కళ్లను పదేపదే తాకవద్దని షేక్‌హ్యాండ్ మానుకోవాలని చెపుతున్నారు. ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే ఈకేసులు క్రమేపీ పెరుగుతున్నాయి.అడెనోవైరస్ లక్షణాలుంటే వైద్యుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. పెద్దవారికి కూడాసోకే అవకాశం ఉంది. కాబట్టి అప్రమత్తత అవసరం అంటున్నారు. అడెనోవైరస్ భయం పశ్చిమబెంగాల్ చుట్టుపక్కల రాష్ట్రాలను వెంటాడుతోంది. ఒకరినుంచి మరొకిరిక సోకే ప్రమాదం ఉండటంతో అందరిలో టెన్షన్‌మొదలయింది.బెంగాల్‌లో ఇప్పటికే ఒకటిరెండు మరణాలు సంభవించాయి.అయితే ప్రభుత్వంనుంచి మాత్రం అధికారికంగా నిర్ధారణ కాలేదు.

## సిద్ధి జిల్లాలో ఘోర ప్రమాదం

# 15 మంది మృతి, 61 మందికి గాయాలు





**భోపాల్, ఫిబ్రవరి 25:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధిజిల్లాలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 15 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది కోల్ గిరిజనులు కావడం గమనార్హం. కోల్‌మహాకుంభ్‌మేళాను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సాత్నా జిల్లాలో ప్రారంభించారు. చుర్హట్ రేవా హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన ఒక ట్రక్కు మూడు బస్సులను ఢీకొనడంతో ఈప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా. ఈ మూడు బస్సుల్లోను సిద్ధి, సింగ్రౌలి జిల్లాలకు చెందిన గిరిజనులే మహాకుంభ్‌లో పాల్గొనేందుకు వెళుతున్నారు. ఈ మూడు బస్సులను ఒక టర్నింగ్ పాయింట్‌కు అతిసమీపంలో పార్కుచేసి ఉంచారు. మోహానియా టన్నెల్‌కు సమీపంలో ఉన్న టర్నింగ్ పాయింట్‌వద్ద నిలిపి ఉన్న ఈ బస్సులను ట్రక్కు అదుపు తప్పి ఢీకొన్నది. ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో ఏడుగురు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపైడు షాపులనుంచి తినుబండారాలు కొనుగోలు చేసుకునేవారు ఎక్కువగా మృతిచెందినట్లు తేలింది. మొత్తంగా చూస్తే 15 మంది చనిపోయారు. 61 మంది తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వీరిని రేవా, సిద్ధి జిల్లా ఆసుపత్రుల్లో చేర్చారు. సాత్నా జిల్లాలోనే ఉన్న శివరాజ్‌సింగ్ చౌహాన్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు వెంటనే స్పాట్‌కు తరలివెళ్లారు. బిజెపి అధ్యక్షుడు విడిశర్మ, ఇతరులు కూడా ఆప్రాంతానికి తరలివెళ్లారు. మృతులు కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిలక్షల పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయినవారికి రెండు లక్షల రూపాయలు, స్వల్పగాయాలయిన వారికి లక్షరూపాయలు పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, వారి విద్యార్హతల ఆధారంగా ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ పథకాల పరిధిలో ఉచిత పక్కాగృహాన్ని మంజూరు చేస్తామన్నారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, రోడ్ల పరిస్థితులను అధ్వాన్నంగా మార్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

మృతుల కుటుంబాలకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు, స్వల్పగాయా లయిన వారికి పదిలక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.

## అమెరికాలో తుపాకీతో కాల్చుకుని బిలియనీర్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ లీ ఈక్విటీ అధినేత, బిలియనీర్ థామస్ లీ (78) ఆత్మహత్య చేసుకున్నారు. తన ఆఫీసులోనే తుపాకీతో కాల్చు కుని ఆయన చనిపోయినట్లు న్యూయార్క్ పోస్ట్ కథనం వెల్లడించింది. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు. అమెరికా కాలమానం ప్రకారం, గురువారం ఉదయం మన్‌హట్టన్‌లోని తన కార్యాలయానికి వచ్చిన థామస్ లీ చాలా సేపటి వరకు గది నుంచి బయ టకు రాలేదు. దీంతో ఆయన వ్యక్తిగత సిబ్బంది లోపలికి వెళ్లి చూడగా లీ బాత్రూమ్‌లో రక్తపు మడుగులో కనిపించారు. దీంతో వెంటనే ఆమె 911కు కాల్ చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునేలోపే ఆయన మరణించారు. ఆయన తలకు బులెట్ గాయమైమంది. లీ తనను తాను కాల్చుకుని మరణించి ఉంటారని పోలీసులు వెల్లడించినట్లు అమెరికా మీడియా కథనాలు తెలిపాయి. ఆయన మరణంపై కుటుంబసభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే అందులో మృతికి గత కారణాలను వారు పేర్కొనలేదు. 78యేళ్ల లీ అమెరికాలో ప్రముఖఇన్వెస్టర్, ఫైనాన్షియర్.ప్రైవేట్‌ఈక్విటీ మార్కెట్, పెట్టుబడి వ్యాపారాలకు ఆయనను మార్గదర్శకుడిగా భావిస్తారు. 1974లో థామస్ హెచ్ లీ పార్ట్నర్స్ పేరుతో ఒసంస్థ స్థాపించారు. ఆ తర్వాత 2006లో లీ ఈక్విటీని ప్రారంభించారు. దాదాపు 5 దశాబ్దాలుగా వందలాది సంస్థల్లో ఆయన 15 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. వ్యాపారవేత్తగానే కాకుండా, దాతగా ఆయనకు మంచి పేరుంది. దిలింక్లన్ సెంటర్, మ్యూజియం అండ్‌మోడ్రన్ ఆర్ట్, బ్రాండీస్ యూనివర్సిటీ,హార్వర్డ్ యూనివర్శిటీ, మ్యూజియం ఆఫ్ జెవిష్ హెరిటేజ్‌వంటి సంస్థల్లో ఆయన ట్రస్టీహోదాలో బోర్డు సభ్యుడిగా వ్యవహరించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే చెంగల పరామర్శ



నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని రేబాక గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా కాలిపోవడంతో ప్రమాద బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన అగ్ని బాధితులు కర్రి నాగేశ్వరరావు, నాగలక్ష్మిలకుటుంబాలకు 25కిలోల బియ్యం చొప్పున వితరణగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. అగ్నిబాధిత కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పి బాధిత కుటుంబాలను చెంగల ఓదార్చారు. ఈ ప్రమాదం సంబంధించి గ్రామంలో ఉంటున్న కొంతమందిపై తమకు అనుమానం ఉన్నదన్న విషయాన్ని బాధితులు చెంగల వెంకట్రావు గ్రామ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావుల దృష్టికి తీసుకురాగా, దీనిపై స్పందించిన ఆయన అందుకు బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. జగనన్న కాలనీలో అగ్ని బాధితులకు ఇటీవల పంపిణీ చేసిన ఇంటి పట్టా కూడా కాలిపోవడంతో వెంటనే ఇల్లు కట్టుకునేందుకు తగు ఏర్పాట్లకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాసుబాబు, గ్రామ పెద్దలు నారాయణ మూర్తి, వెంకన్న, గంగరాజు, కార్యకర్తలు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## భారత గగనతలంపైనా గతేడాది ఓ బెలూన్.. అది నిఘా బెలూనా.? కాదా..? తేల్చలేకపోయామన్న రక్షణవర్గాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత గగనతలంపైనా అనుమానాస్పద బెలూన్ ఒకటి యేడాది క్రితం కనిపించిన ఉదంతాన్ని రక్షణవర్గాలు గుర్తు చేశాయి. అయితే, అది నిఘా బెలూన్‌గా ఆ సమయంలో భావించలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అప్పట్లో దానిని వాతావరణ పరిశీలన కోసం పొరుగు దేశం ఏదైనా వదిలితే దారి తప్పి వచ్చినట్లుగా భావించామని ఆ వర్గాలు తెలిపాయి. అంతేగాక ఆ బెలూన్ చైనా నుంచి వచ్చిందా లేదా మయన్మార్ నుంచి వచ్చిందా స్పష్టంగా చెప్పలేమన్నారు. తాజా పరిణామాల్లో అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్ల వ్యవహారం వెలుగు చూడటం, వాటిలో కొన్నింటిని అమెరికా రక్షణశాఖ కూల్చి వేయడంతో భారత రక్షణశాఖ అలర్టయింది. గతేడాది భారత్‌లోని అండమాన్,నికోబార్ దీవులపై ఆకాశంలో ఓ పెద్ద బెలూన్‌లాంటి వస్తువును స్థానికులతోపాటు రక్షణశాఖ అధికారులు గుర్తించారు. అది భారత్‌లోని పలు రాడార్ వ్యవస్థలను తప్పించుకొని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఆ సమయంలో అది ఎక్కడి నుంచి వచ్చింది..? దానిని ఏ ఉద్దేశంతో ప్రయోగించారు..? కూల్చేయాల్నా..? వద్దా..? అనేది నిర్ణయించేలోపే అది సముద్ర గగనతలంలోకి వెళ్లిపోయిందని అధికారులు పేర్కొన్నారు. మున్ముందు అలాంటి బెలూన్లు కనిపిస్తే..వాటిని వెంటనే పసిగట్టి..అవి నిఘా బెలూన్లా..? కాదా..? అనేది వేగంగా గుర్తించి చర్యలు తీసుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి. వాటిని కూల్చేందుకు అమెరికా మాదిరిగా ఖరీదైన సైడ్‌విండర్ క్షిపణులు కాకుండా..యుద్ధ విమానాలు లేదా భారీ మెషిన్ గన్‌లు అమర్చిన రవాణా విమానాలను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి.

# కోర్టుల్లో పెండింగ్ కేసులపై కిరెణ్ రిజిజు ఆందోళన

## అది జడ్జీల తప్పుకాదు, వ్యవస్థలోనే లోపమని వ్యాఖ్య



**ఉదయ్‌పూర్, ఫిబ్రవరి 25:** దేశంలోని కోర్టుల్లో భారీగా పేరుకుపోయిన పెండింగ్ కేసులపై కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెణ్‌రిజీజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో న్యాయమూర్తుల తప్పేమీ లేదని, వ్యవస్థలోనే లోపాలున్నాయని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఉదయ్‌పూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా యూనివర్సిటీలో శనివారం ' సస్టైయినెబుల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా: ఎవల్యూషన్ అండ్ లీగల్ పర్‌స్పెక్టివ్ ' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో రిజీజు ప్రసంగించారు.

' దేశంలో పెండింగ్ కేసులు 4.90 కోట్లు దాటాయి. ఈ స్థాయిలో పెండింగ్ కేసులుండటం దేశానికీ, సమాజానికీ ఏమాత్రం మంచిది కాదు. న్యాయమూర్తుల పరిస్థితి కూడా ఏమంత బాగాలేదు. రోజుకు ఒక్కో న్యాయమూర్తి 50..60 కేసులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాత కేసులు పరిష్కరిస్తున్నప్పటికీ..కొత్త కేసులు రెట్టింపు సంఖ్యలో వస్తున్నాయ్' అని ఆయన పేర్కొన్నారు.' కోర్టుల్లో పెండింగ్ కేసులు ఈస్థాయిలో ఎందుకు పెరుగుతున్నాయని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి న్యాయమూర్తులు ఎంత కష్టపడ్డారో వారికి తెలియదు. ఇందుకు జడ్జిలను నిందించకూడదు. వ్యవస్థలోనే లోపాలున్నాయి. పెండింగ్ కేసులు తగ్గాలంటే దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో సాంకేతికతను విరివిగా వాడాల్సి ఉంది. హైకోర్టులు, దిగువ కోర్టులు, ట్రిబ్యునళ్లలో సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే కొన్ని హైకోర్టులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల విచారణ చేపడుతున్నాయి. ఇది శుభ పరిణామమ్' అని రిజీజు అన్నారు. పెండింగ్ కేసుల కొండను తగ్గించడానికి సాంకేతికతను వాడటం అతిపెద్ద ఆయుధమని ఆయన అన్నారు. న్యాయ వ్యవస్థను కాగితరహితంగా మార్చడమూ..ఇందులో భాగమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణపరంగానూ ఇది మేలు చేస్తుందన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉన్నదన్నారు.

## నాసిరకం సరుకులు విక్రయిస్తే చర్యలు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వ్యాపారులు నాసిరకం, కాలం చెల్లిన సరుకులు విక్రయిస్తే సహించేది లేదని అరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కె. రాజారమేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో దుకాణాలు, కాటాలు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్ తనిఖీలు నిర్వహించారు. ధరల పట్టికలు పరిశీలించారు. గిరిజన రైతులకు తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని గిరిజన రైతుల అటవీ వ్యవసాయం ఉత్పత్తులు కొనుగోలు చేసి వ్యాపారులకు హెచ్చరించారు. అనంతరం కిరాణా దుకాణాలను పరిశీలించి, సరుకుల, వస్తువుల నాణ్యతను పరిశీ లించారు. ఎటువంటి ఐఎస్ఐ మార్క్ లేని వస్తువులను గుర్తించి వ్యాపారులకు అటువంటి అమ్మకాలు చేయరాదని సూచిం చారు. మరోసారి



తనిఖీ చేసినప్పుడు పరిస్థితి ఇలానే ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్ మాట్లాడుతూ కొనుగోలుదారులకు నాణ్యమైన సరుకులు ఎంఆర్‌పి ధరకే అమ్మకాలు చేయాలని, ప్రతీ వస్తువుకు బిల్లు తప్పకుండా ఇవ్వాలని, ముఖ్యంగా ఎటువంటి ఐఎస్ఐ మార్కులేని కల్తీ వస్తువులు అమ్మరాదని, ప్రతీ దుకాణంలోని ధరల పట్టిక ఉండాలని ప్రజారోగ్యానికి హాని కలిగించే కల్తీ సరుకులు అమ్మినట్లు తెలిస్తే దుకాణదారుడి లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, మండల సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు వెండగ రమేష్, మండల వైసీపీ నేతలు అరిబీరు జగబంధు, రాంప్రసాద్, తిరుపతి, దామోదరం, జయదేవ్, తిరుపతిరావు, గాసిరావు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలేష్‌పై అసెంబ్లీలో సిఎం యోగి ఫైర్





**లక్నో, ఫిబ్రవరి 25:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాది చీఫ్ అఃలేష్‌యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఓ హత్యకేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని బహిరంగంగా చంపడంపై సభలో వీరిద్దరిమధ్య మాటల తూటాలుపేలాయి. ఈ సందర్భంగా సీఎం యోగి మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజుపాల్ హత్యకేసులోప్రధాన సాక్షి అయిన ఉమేష్‌పాల్ దారుణ హత్యకు గురయ్యాడు. తన నివాసంలో ఉండగానే కొందరు గుర్తు తెలిని వ్యక్తులు పెట్రోలు బాంబులతో దాడిచేసి కాల్పులుజరపడంతో ఆయన మృతిచెందారు. అయితే యుపి అసెంబ్లీ సమా వేశాల్లో భాగంగా ఈ దారుణఘటనపై యోగి సర్కార్‌పై మాజీ సిఎం అఃలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఈ ఘటనలోయుపి ప్రభుత్వం పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని సభలో ఫైర్ అయ్యారు. ఉమేష్ హత్యలో గ్యాంగ్ వార్ వంటిపరిస్థితి కనిపించదన్నారు. ఈ క్రమంలోనే అఃలేష్‌కు సిఎం యోగి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ బాధితుల కుటుంబం ఆరోపించిన అతిక్ అహ్మద్ సమాజ్‌వాది పార్టీకి చెందిన వ్యక్తి. చమాజీ ఎంపి అన్నారు. మీరు నేరస్తులకు మద్ద తిస్తున్నారు. వారికి పూలమాలలువేసి స్వాగతిస్తున్నారు. తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలగురించి నాటకాలు ఆడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. మాఫియాలో అతిక్ అహ్మద్‌కూడా భాగమేనని ఇలాంటి చర్యలు అసలు సహించబోమన్నారు. మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాఫియాకు గాడ్‌ఫాదర్ అఃలేష్‌యాదవ్ అంటూ ఆయనవైపు వేలుచూపిస్తూ యోగి వ్యాఖ్యలు చేసారు. దీనితోసభలో గందరగోళం నెలకొంది. అఃలేష్ సైతం నేరస్తులు మీవాళ్లే అంటూ ఎదురుదాడికి దిగారు. రామరాజ్యంలోపోలీసులు పూర్తిగా విఫలఅం అయ్యారని ఆరోపించారు. పట్టపగలే కాల్పులు జరుగుతున్నాయని, బాంబులు విసురుతున్నారని సాక్షిని చంపారని పోలీసులు ఏంచేస్తున్నట్లని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్లు ఎక్కడున్నాయి. ఇది సినిమా షూటింగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. 2015లో రాజుపాల్ హత్య జరిగింది. రాజుపాల్ అలహాబాద్ పశ్చిమ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. విజయం సాధించిన కొద్దినెలల్లోనే ఈ దారుణం జరిగింది. ఇక ఎన్నికల్లో మాజీ ఎంపి అతిక్ అహ్మద్ సోదరుడు ఖలీద్ అజీంను రాజుపాల్ ఓడించాడు. మరోవైపు ఈ కేసులో అతిక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అష్రఫ్‌లు నిందితులుగా ఉన్నారు.

# థాకరేతో కేజ్రీవాల్ భేటీ

## ముంబయి రాజకీయాల్లో వేడి



**ముంబయి, ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మహా రాష్ట్రలో శివసేన బాలాసాహెబ్‌థాక్రే అధినేత ఉద్ధవ్ థాక్రేను కలిసారు. ముంబయిలోని బాంద్రాలో ఉద్ధవ్ నివాసంలో జరిగిన ఈ సమా వేశంలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఎంపిలు రాఘవ్ ఛద్దా, సంజయ్‌రౌత్‌లు కూడా పాల్గొన్నారు. కేజ్రీవాల్‌కు ఉద్ధవ్ ఆయన తనయుడు ఆదిత్యథాక్రే, భగ వంత్ మాన్‌లను స్వయంగా స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి మాతోశ్రీకి వచ్చినందుకు ట్వీట్టర్‌లో ఆదిత్య ధన్యవా దాలు తెలిపారు. ఉద్ధవ్ మాట్లాడుతూ దేశాన్ని బలోపేతంచేసే మార్గాలపై నేతలంతా చర్చించినట్లు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోఅనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. మోడీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా పోరాటంచేయాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడేళ్లుగదా ఉద్ధవ్‌ను కలవాలనుకుంటున్నా కోవిడ్ ఇతర కారణాలవల్ల కలవలేకపోయానని కేజ్రీవాల్ తెలిపారు. శివసేన పార్టీపేరు, గుర్తును మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం లాక్కున్నదని విమర్శించారు. థాకరేకు మద్దతిస్తూ భవిష్య త్తులోజరిగే ఎన్నికల్లో ఉద్ధవ్ గెలుస్తారని ధీమాప్రకటించారు. హటాత్తుగా థాకరేతో కేజ్రీవాల్ భేటీకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికలు జరగను న్నాయి. ఢిల్లీమున్సిపల్‌ఎన్నికల్లో గెలిచి జోష్‌లో ఉన్న ఆప్‌బిఎంసి ఎన్నికలపై సైతం దృష్టిపెట్టే యోచనలో ఉంది. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఆప్ ఉద్ధవ్‌శివ్‌సేన రెండూకలిసి పోటీచేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి స్పష్టతమాత్రం రాలేదు. ఇదేవిషయమై కేజ్రీవాల్ వివరణను కూడా దాటవేసారు. ఎన్నికలొస్తే మీకే తెలుస్తుందన్నారు.

## మాచ్‌ఖండ్‌లో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

### సొరంగ మార్గంలో విరిగిపోయిన జాలీ గేటు

### పునరుద్ధరణకు మూడు రోజులు సమయం - ప్రాజెక్టు ఎస్ఈ నాగేశ్వరరావు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ప్రాజెక్టులో గల టీపీ డ్యాం వద్ద గల సొరంగం మార్గం వద్ద తుప్పలు పేరుకుపోయి నీటి సరఫరాకు నిత్యం అంతరాయం కలుగుతూ ఉండడంతో గత గురువారం నుంచి ప్రాజెక్టు అధికారులు తుప్పలను తొలగించే పనిని చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం తుప్పల తొలగింపు పనులు చేస్తున్న తరుణంలో మధ్యాహ్నం 12గం. సమయంలో సొరంగమార్గంలో పెద్ద శబ్దం వచ్చింది. ఏం జరిగిందో అని అధికారులు పరిశీలించగా సొరంగ మార్గంలో ఒక జాలీ గేటు పడిపోయి ఉండటాన్ని గమనించి వెంటనే అప్రమత్తమైన విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. అనంతరం డుడుమ జలాశయం నుంచి టీపీ డ్యామ్‌కు నీటి విడుదలను నిలిపివేశారు. సుమారు మూడు గంటల పాటు అధికారులు సిబ్బంది శ్రమించి టీపీ డ్యామ్‌లో ఉన్న నీటిని తొలగించారు. టీపీ డ్యామ్‌లో మొత్తం 9 జాలీ గేట్లను ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సొరంగ మార్గంలోకి ఎటువంటి చెట్లు, తుప్పలు వెళ్లకుండా అప్పట్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఒక జాలీ గేటు విరిగి పడిపోగా మిగిలిన 8 జాలీ గేట్లు లో 4 గేట్లు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. సొరంగ మార్గంలో భారీ చెట్టు కొమ్మలు సైతం ఉండడం దీని వల్లనే జాలీ గేట్లు దెబ్బతిన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ఎస్ఈ కెవి నాగేశ్వరరావు మాట్లాడుతూ సొరంగ మార్గంలో జాలీ గేట్లు బాగు చేసి విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణకు సుమారు మూడు రోజులు పడుతుందని, పవర్ కెనాల్ మార్గంలో కొంత మంది రైతులు పోడు వ్యవసాయం చేయడం భూమి చదును చేయడం వల్ల చెట్లను కొట్టడం జరిగిందని దానివల్లనే ఆ చెట్టు కొమ్మలు, దుంగలు, సొరంగ మార్గంలో చేరి ఉంటాయని విద్యుత్ ఉత్పత్తిని మధ్యాహ్నం 12 గం. 30 ని.లకు నిలిపివేయడం జరిగిందని, ప్రతీ గంటకు 72 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి నష్టం వాటిల్లుతుందని, మాచ్‌ఖండ్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయడంతో ప్రాజెక్టుతో పాటు జలాశయాలు చీకట్లోకి వెళ్లడంతో విశాఖ నుంచి బ్యాక్ ఫీడింగ్ ద్వారా విద్యుత్ దిగుమతి చేసి మాచ్‌ఖండ్ డుడుమ జోలాపుట్టు, జలాశయాలకు విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 180, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,799

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 180 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,799కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,945 మందికోలుకోగా 2090 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,516కి చేరగా,79,88,953 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,570కి చేరింది. అందులో 67,57,713మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,616చేరింది.అందులో 40,33,073మంది కోలుకున్నారు.40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,826కి చేరింది. అందులో 35,56,709 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి

## 67.95 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు, 67.97 లక్షలకు చేరిన మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. శనివారం నాటికి ప్రపంచంలో మొత్తం 67.95 కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,558 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమంది చనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,530 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.80 కోట్లకుపైగా నమోదుకాగా 13.50 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.10 లక్షలమంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,077 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతు న్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ నమోదుకాగా మరో 1,34,831 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.




# విశ్వవ్యాప్త సంచలనం

**మన తెలుగు సినిమా 'ఆర్ఆర్ఆర్'కు హాలీవుడ్ క్రిటిక్స్ ప్రతిష్టాత్మక అవార్డులు.. ఉత్తమ యాక్షన్, ఉత్తమ స్టంట్స్, ఉత్తమ సాంగ్, బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌గా గౌరవం..**






మన టాలీవుడ్‌కు గర్వకారమైన చిత్రం 'ఆర్ఆర్ఆర్' ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే..ఈచిత్రం విజయవిహార యాత్ర ఇపుడు వరల్డ్‌వైడ్‌గా కొనసాగుతూనే ఉంది.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలుగా దర్శక శిఖరం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించారు. ఈచిత్రం ప్రమఖ హాలీవుడ్ క్రిటిక్స్ అవార్డుల్లో కూడ మురిసి మెరిసింది.. బెస్ట్ యాక్షన్ చిత్రంగా, బెస్ట్ స్టంట్స్, అలాగే బెస్ట్ సాంగ్ విభాగాల్లో అవార్డులు అందుకుంది.. ఇపుడు మరో ప్రెస్టీజియస్ అవార్డును యూనిట్ అందుకుంది.. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ కేటగిరీలో మొదటిస్థానంలో నిలిచి తెలుగు చిత్రసీమ ఖ్యాతిని 'ఆర్ఆర్ఆర్' ప్రపంచంలోనే అందరగొట్టింది.. దీంతో యూనిట్ అనందం వ్యక్తంచేసింది.. అవార్డుల వేడుకలో చిత్ర దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్ మాట్లాడుతూ, తమ నుంచి మంచి మంచి చిత్రాలు వస్తాయన్నారు. ఈ విజయంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

## నా బ్రదర్ ఎన్టీఆర్... చెర్రీ పోస్ట్



తాజాగా పాన్ వరల్డ్ స్థాయిలో మన తెలుగు చిత్రం 'ఆర్ఆర్ ఆర్' పేరు మార్మోగుతోంది.. శనివారం ఉదయం నుంచి ప్రముఖ హాలీవుడ్ అవార్డుల్లో మొత్తం నాలుగు కేటగిరీల్లో ఈ చిత్రం అవార్డులు గెలుచుకున్న సంగతి విదితమే.. అంతేకాదు మరో ప్రముఖ హాలీవుడ్ అవార్డ్స్ క్రిటిక్స్ చాయిస్ అవార్డుల్లో బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ విభాగంలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌ల పేర్లు కూడ ఆర్ఆర్ఆర్ నుంచి పలు హాలీవుడ్ స్టార్ట్స్‌తో కలిసి కన్పిస్తున్నాయి. ఈ నామినేషన్‌కు సంబంధించి చరణ్ తాజాగా చేసిన పోస్ట్ ఆసక్తి గా మారింది. బ్రాడ్ పిట్, నికోలస్ కేజ్, తాం క్రూయిజ్ వంటి దిగ్గజ నటులతో నా బ్రదర్ ఎన్టీఆర్ పేరు , నా పేరు కలిపి చూడటం అనేది చాలా ఆనందంగా ఉంది..అంటూ పోస్ట్ చేశారాయన.. దీంతో ఈ హ్యాపీ మూమెంట్‌తోపాటు తన నుంచి ఈ పోస్ట్ రావటంతో అభిమానులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిక్షణాల్లోనే వైరల్ అయ్యింది.

## చరణ్ ఒక గ్లోబల్ స్టార్: ఆనంద్ మహీంద్ర



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన హిస్టారికల్ బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్..తో ఇందులోనటించిన హీరోలు, సంగీత దర్శకుడు అంతా గ్లోబల్‌గా భారీ రీచ్‌ను సొంతం చేసుకున్నారు. తాజాగా రామ్‌చరణ్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మూడు, నాలుగు రోజులుగా సెన్సేషన్ అవుతోంది.. దిగ్గజ ఇంటర్నేషనల్ మీడియాసంస్థల నుంచి పిలుపురావటం, పలు హాలీవుడ్ అవార్డుల వేడుకల్లో చరణ్‌ను ప్రెజెంటర్‌గా ఆహ్వానించటం తెలిసిందే.. దీంతో అభిమానులు గ్లోబల్ స్టార్‌గా పిలుస్తున్నారు. కాగా దేశ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర రామ్‌చరణ్‌పై తాజాగా పెట్టిన పోస్ట్ వైలర్ అవుతోంది. ఆయన హాజరైన ఇంటర్వ్యూపై మాట్లాడుతూ, ' ఈ మనిషి ఒక గ్లోబల్ స్టార్ ఇది పీరియడ్' అంటూ సింగిల్‌లైన్‌లో భారీ హైని అయితే మెగాఫ్యాన్స్‌కు అందించారు. దీంతో ఈ పోస్ట్ మరింత క్రేజీగా మారింది.. చెర్రీ అభిమానులైతే దీన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు.

## మిథున్ చక్రవరి తనయుడు హీరోగా 'నేనెక్కడున్నా'

బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. మాధవ్ కోదాడ దర్శకత్వంలో ఆయనకు తొలిచిత్రమిది.. ఇందులో ఎయిర్‌టెల్ ఫేమ్ సశాచెత్రి హీరోయిన్‌గా నటిస్తోంది..కెవిఆర్ సమర్పనసలో మారుతి






శ్యాం ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు ఈచిత్రం టైటిల్‌ను వెల్లడించటంతోపాటు పోస్టర్, టీజర్‌ను విడుదల చేశారు. నేనెక్కడున్నా ..టైటిల్, టీజర్ విడుదల అనంతరం సురేష్‌బాబు మాట్లాడారు.. టీజర్ చాలా ఆసక్తికరంగాఉందన్నారు. కథ బాగుంటే కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలకు, ఇలాంటి కొత్త ప్రయత్నాలుకు ప్రేక్షకుల ఆదరణ లభిస్తుంద న్నారు. సినిమా విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మాధవ్ కోదాడ మాట్లాడుతూ, జర్నలిజం, రాజకీయం నేపథ్యంలో వస్తున్న థ్రిల్లర్ మూవీ అన్నారు. ఊహించని మలుపులతో సినిమా ఉంటుందన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ, సినిమా చిత్రీకరణపూర్తయిందని, ప్రస్తు తం సెన్సార్ సన్నాహాల్లో ఉన్నామని త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

## 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం'

కథలో ముందుండి, కథను ముందుకు నడిపించే నాయకుడిని కథానాయకుడు అంటారు. విలక్షణ నటుడు రావు రమేష్ తొలిసారి ఆయన నాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆయన పోషించబోయేది రెగ్యులర్ హీరో రోల్ మాత్రం కాదు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమా చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మధ్యకాంలో ప్రేక్షకులుకంటెంట్ బేస్డ సినిమాలను ఆదరిసు





న్నారు. హిందీలో ఆయుష్మాన్ ఖురానా, రాజ్‌కుమార్ రావు, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి నటులు చేసే సినిమాల తరహాలో ఈసినిమా ఉండబోతోంది.. రావు రమేష్ టైటిల్ పాత్రలో పీబీఆర్ సినిమాస్ సంస్థ ప్రొడక్షన్ నెం.2గా రూపొందుతోంది.. ఈచిత్రానికి మారుతినగర్ సుబ్రహ్మణ్యం టైటిల్ పెట్టారు. పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మూవీస్ పుష్ప, కేజీఎఫ్ , ధమాకా తర్వాత ఆయన ఫుల్ లెంగ్త్ రోల్ చేస్తున్న చిత్రమిది.. ఇందులో నటి ఇంద్రజ కీలకపాత్రలో నటిస్తున్నారు.లక్ష్మణ్ కార్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ, వినోదాత్మక కుటుంబ కథాచిత్రమన్నారు. రావు రమేష్‌గారు లీడ్‌రోల్ చేయటానికి అంగీకరించటం మా ఫస్ట్ సక్సెస్ అన్నారు. కథ నచ్చి ఆయన ఓకే చేశారన్నారు. నడి వయసులో ఉన్న మధ్యతరగతి నిరుద్యోగ జీవితంలో క్షణక్షణం జరిగే ట్విస్టులతో రెండు గంటల పాటు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందన్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## సినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదు: రితిక సింగ్

జాతీయ అవార్డు గ్రహీత, 'గురు' సినిమా పేమ్ రితిక సింగ్ ప్రధానపాత్రలో రూపందిన సర్వైవల్ క్రైమ్‌థ్రిల్లర్ డ్రామా 'ఇన్ కార్'.. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషీ, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందిన ఈచిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలకపాత్రల్లో నటిస్తుననఆనరు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రాన్ని మార్చి 3న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా రితికసింగ్ మీడియాతో మాట్లాడారు. చాలా సీరియస్, కంప్లీట్ రాఫిల్మ్ అన్నారు. ఈసినిమా షూటింగ్ చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. ఈపాత్ర చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు




హర్షకు ధన్యవాదాలు అని తెలిపారు. చాలా భావోద్వేగానికి గురిచేసిన చిత్రమన్నారు. చివరి క్షణం వరకు పోరాడే పాత్ర చేశానని వివరించారు. కొన్ని సీన్లు చేస్తున్నపుడు టీం అంతా ఏడ్చేసిందన్నారు. అందరూ చూడా ల్సిన సినిమా అని అన్నారు. దాదాపు షూటింగ్ కార్‌లో చేశామని, ఈ కథకు కంటిన్యూటీ చాలా ముఖ్యవని, ఈసినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదన్నారు. దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ, యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమన్నారు. సమాజంలో కొందరు మహిళలు మానసికంగా, శారీరకంగా ఎలా హింసకు గురవుతున్నారో చూపించామన్నారు. రితిక సింగ్ అద్భుతంగా నటించారని, ఇది ఒక సవాల్‌తో కూడుకున్న పాత్ర అన్నారు. ఈసినిమా కోసం దాదాపు 32 రోజులపాటు ఆమె తలస్నానం చేయకుండా ఒకే డ్రెస్‌తో ఉన్నారని అన్నారు. చాలా అంకితభావంతో నటించారని అన్నారు. ఈసినిమాతో తప్పకుండా ఆమెకు మరో జాతీయ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు ఈచిత్రంలో రితిక సింగ్‌తోపాటు సందీప్ గోయర్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ తదితరులు నటిస్తున్నారు.


## 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్ మరియు నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్గుమాన్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ , రూప శ్రీనివాస్, సాయిప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజానరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఇంతకుముందు ఎంతో మంది దర్శకులు, నిర్మాతలు



స్వయంగా రామ్‌గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్‌నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ , నేతలు అద్దంకి దయాకర్ ఈ చిత్రంలో నటిస్తుండటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌నుతాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అన్నారు. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని తెలుస్తోందన్నారు. పూర్తిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులకు ఎంతగానో రీచ్ అవుతుందన్నారు.

## 'దాస్ కా ధమ్కీ' షూటింగ్ కంప్లీట్




డైనమిక్ హీరోవిశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ' అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథానాయకుడు, దర్శకుడు, నిర్మాత కూడా.. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తున్నారు. శనివారంతో ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటి వరకూ విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది. పాటలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి.. ట్రైలర్ నేషనల్ వైడ్‌గా ట్రెండన అవుతోంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్నఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.

## 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు' రిలీజ్ డేట్



ఫ్యామిలీ కథాచిత్రాలకు కేరాఫ్ గా నిలిచిన స్టార్ డైరెక్టర్ ఎస్వీ.కృష్ణారెడ్డి. తాజాగా తెరొకెక్కించిన చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమా మార్చి 3న ప్రేక్షకుల ముందకు రాబోతోంది.. ఇతర పాత్ర ల్లో ఇండస్ట్రీలోని ప్రముఖ నటీనటులు కన్పించనున్నారు.. తన చిత్రాలకు కథ,స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు కూడ రాయటం విశేషం.. సునీల్, కృష్ణ భగవాన్, సన, ప్రవీణ్, సప్త గిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ,చలాకీ చంటి, సూర్య నటిస్తున్నారు.



శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**బూర్జ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

సర్వేంద్రియానం నయనం ప్రధానం కాబట్టి కంటి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ పి.ఎల్.ఎన్.రాజు ఆధ్వర్యంలో డాక్టర్ బలగ సమీరా కాత్యాయని గ్లకోమా స్పెషలిస్ట్ ద్వారా శనివారం పొందూరు దేవాంగుల కమ్యూనిటీ హాల్, ఆర్ట్స్ సంస్థ పెద్దపేట మరియు సిక్కోలు పేపర్ ్స ప్రోడుసర్ కంపెనీ లిమిటెడ్ వారు సంయుక్త నిర్వహణలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ చేనేత కార్మికులకు కంటి చూపు ఎంత అవసరమో ప్రజలు కంటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సుమారు 92 మందికి పైగా హాజరైన ఈ శిబిరంలో ముఖ్యంగా ఎఫ్‌కెకెపి సంఘం దండ వెంకటరమణ, సాయిబాబ సొసైటీ మేనేజర్, శ్రీను (సిక్కోలు పేపర్స్ ప్రోడుసర్ కంపెనీ) సిఇఒ బి.అప్పలనాయుడు, సిక్కోలు మెంబర్ జాడ శ్రీనివాసరావు, అనెం వెంకటరావు, అంకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతరకు వాన నాయుడు



**పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

పాతపట్నం మండలం కోసవాడ గ్రామంలో సోమవారం నుంచి ఎల్లమ్మ జాతర ప్రారంభం కానున్నదని ఎల్లమ్మ దాసుడు వాన నాయుడు తెలిపారు. ఎల్లమ్మ జంగిడితో పాతపట్నం పరిసర ప్రాంతాల్లో ఊరేగింపు చేపట్టారు. అలనాదిగా అనునైతిగా కోసవాడ గ్రామపెద్దలు, భక్తులు ఎల్లమ్మ జాతర ప్రతి ఏడాది నిర్వహిస్తారు. మూడు రోజులు పాటు ఎల్లమ్మ జాతర ఉంటుంది. సోమ వారం నాడు ప్రతి ఒక్కరూ ఎల్లమ్మ వేపాకు ఒడిలో పట్టుకుని కొన్ని ఇళ్లకు బిక్షం ఎత్తుతారు. ఆ బియ్యంతో బెల్లము, ఉలవ పప్పు, పెసరపప్పు జావా వండుతారు. ఎల్లమ్మకు ఇష్టమైన ప్రసాదంగా అందరూ సేవిస్తారు. ఎల్లమ్మ పుట్ట వద్దకు వెళ్లి పసుపు కుంకుమ పుట్ట నింపుతూ పుట్టకు అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు.

## విజయవంతమైన కిడ్నీ వైద్యశిబిరం

**మందస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మండలంలో హరిపురం గ్రామంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ఉచిత అవగాహన మరియు న్యాయ విజ్ఞాన సదస్సు విజయవంతంగా జరిగిందని ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్‌వర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ సీనియర్ జడ్జి ఎం.అనురాధ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎల్లప్పుడూ బీపీ షుగర్ టెస్టులను చేసుకుని ఆరోగ్యాన్ని తమ నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాధిగ్రస్తులు కోసం అన్ని సదుపాయాలు ఉన్నాయని గుర్తు చేశారు. డాక్టర్ ప్రకాష్‌వర్మ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. అదే విధంగా కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తిరుమలరావు, తహశీల్దార్ బడే పాపారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు తదితరులు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు సర్పంచ్ పురుషోత్తం, సచివాలయం సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు


## సిసి కెమెరాలు రిపేరు



**గార, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

గార వైఎస్సార కూడలి వద్ద ఉన్న సిసి కెమెరాలను శనివారం బాగు చేశారు. ఇటీవల జరుగుతున్న దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్న దృష్ట్యా ఈ కెమెరాలను పోలీస్‌శాఖ బాగు చేసి నిఘా పెంచడంతో మండలంలోని ప్రజలు పోలీస్‌శాఖను అభినందిస్తున్నారు.

## దీపాలంకరణలో అంబుగాం శివయ్య



**మందస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండలంలో అంబుగాం గ్రామంలోని శివాలయంలో గల శివుడికి ప్రధాన అర్చకులు కేశవరావు చేసిన దీపాలంకరణ భక్తులు ఆకట్టుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన శివభక్తులు ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ అంటూ శివనామంతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో శివభక్తులతో పాటు అంబుగాం గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీ ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్



**నరసన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నరసన్నపేటలో ర్యాలీని బ్రహ్మకుమారి ఆశ్రమం నుంచి మండల కార్యాలయం వరకు జరిగింది. అక్కడ నుంచి తిరిగి మనశ్విని గాయత్రి కళ్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పెట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం అనేది ఈ రోజు నరసన్నపేటలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మార్వో, ఎంపిడిఓ, బ్రహ్మకుమారీస్ పరివారం నరసన్నపేట హాజరయ్యారు. భగవంతుడి యొక్క సందేశాన్ని అందించాలని నరసన్నపేట నుంచి బ్రహ్మకుమారి మెయిన్ సెంటర్ పెద్దపేట డీకె బాలమణి, బికె సిస్టర్ అలాగే పలాస నుంచి వి.కె.వరలక్ష్మి, అలాగే వైజాగ్ నుంచి సత్యన్నారాయణ బికె కృష్ణస్వామి, గాయత్రి కోరుకొండ శాంతారావు, బ్రహ్మకుమారీస్, అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**గార, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండలంలోని కొర్ని సచివాలయాన్ని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ లాఠకర్ శనివారం సందర్శించారు. సచివాలయ పనితీరును ఆయన పరిశీలించి ఆ తర్వాత గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. అలాగే వలంటీర్లు తమకు కేటాయించిన కుటుంబాల సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఈయనతో పాటు తహశీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ రామ్మోహనరావు, సర్పంచ్ పీస గోపి ఉన్నారు.

## కొత్తూరు పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లును పరిశీలించిన తహశీల్దార్ బాల

**కొత్తూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మార్చి 13న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను శనివారం కొత్తూరు తహశీల్దార్ పాము బాల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ మేరకు ఆమె ఏర్పాట్లును నిశితంగా పరిశీలన చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని సూచనలు అందించారు. పోలింగ్ స్టేషన్ తనిఖీలో ఆమె వెంట కొత్తూరు ఎస్సై మురపాక గోవింద కూడా పాల్గొన్నారు.


## భావనపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం శివారు గ్రామమైన భావనపాడు నుంచి మ ద్రిపాడు, నౌపడ, పాత టెక్కలి, పూండి విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు యువకులు టెక్కలి శాసన సభ్యుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును విన్నవించారు. శనివారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో కలిసి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వివరించారు. గ్రామం నుంచి పదుల సంఖ్యలో ఆటోలో ప్రమాదకర రీతిలో వేలాడుతూ వెళ్తున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన అచ్చెన్నాయుడు టెక్కలి ఆర్‌టిసి డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించమని కోరారు. ఆయనను కలిసిన వారిలో పిల్లఆడ్ల రాజేష్, కోడ రాము, ఆడ్ల రాము, కె.సత్యం, ఎం.అప్పలకొండ, తదితరులు ఉన్నారు. అలాగే కోటబొమ్మాళి మండలం విశ్వనాథపురం టెక్కలికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మదేవి సంబర మహోత్సవాలు

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నసాన గ్రామంలో నూతనంగా వేంచేసియున్న శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఉత్సవాలు నేడు ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య తెలిపారు. ఈ ఉత్సవాలను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వాణి దంపతులు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళిలు ప్రారంభిస్తారన్నారు. మూడు రోజులు పండగ సందర్భంగా పూజా కార్యక్రమాలు చివరిరోజు ముగ్రాటలు, మేళతాళాలతో అమ్మవారికి చల్లదనం కనుల పండుగగా జరుగనన్నారు. మంగళవారం విందుభోజనం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడునని ఆయన తెలిపారు. భక్తులు యావన్మంది పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## విద్యాప్రమాణాలను పెంపొందించాలి

**మందస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండలంలో రట్టి ఎంపియుపి పాఠశాలను మండల విద్యాశాధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో విద్యాప్రమాణాలను పెంపొందించేలా కృషి చేయాలని ఎంఈఓ అన్నారు. జగనన్న గోరుముద్ద రికార్డులను పరిశీలించి నాణ్యత గల ఆహారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు పనితీరు పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని తరగతులను పరిశీలించి జగనన్న కానుక సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 42వ వార్షిక తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**కొత్తూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం మెట్టూరు కూడలి దరి శ్రీతిరుమలనగర్ (నేరడి) కొండపైన కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి వారి 42వ వార్షిక తిరు కళ్యాణమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హాజరయ్యారు. ఈ మేరకు స్వామి వారికి ఆమె ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులతో కలిసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతకంటే ముందు ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, మండలస్థాయి నేతలు, మహిళలు, భక్తులు పూర్ణకుంభంతో వేద మంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావు,కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటిసి కామక భాగ్యవతి, బూర్లె శ్రీనివాసరావు, మొజ్జాడ చక్రపాణి, కామక త్రినాధరావు, బొడ్డేపల్లి రామకృష్ణ, పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు, పారాపురం ఎంపీటిసి వనుము లక్ష్మినారాయణ, గూనభద్ర మెట్టూరు బిట్2 పారాపురం సర్పంచ్‌లు పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మారావు, కుంచాల రత్నాలు, పంకజ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## భావనపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండలం శివారు గ్రామం భావనపాడు నుంచి నిత్యం ప్రయాణం చేయాలంటే అధిక ధరలు చెల్లించి ఏ ఆటోను, ప్రైవేటు వాహనం ద్వారా ప్రయాణించవల్సి వస్తుందని భావనపాడు గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుంచి మర్రిపాడు, నౌపడ, పాత టెక్కలి, పూండి చదువు కోసం వెళ్తున్న విద్యార్థుల కొరకు, వ్యాపారాలు, వ్యవహారాలు చేసినందుకు ఉదయం, సాయంత్రం సమయంలోబస్సు సౌకర్యం కల్పించాలని పలువురు యువకులు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడుకు శనివారం విన్నవించారు. నిమ్మాడలోని ఆయన పార్టీ కార్యాలయంలో కలిసి విద్యార్థినీ విద్యార్థులు, మత్స్యకారులు, వ్యాపారస్తులు పడుతున్న కష్టాలు వివరించారు. గ్రామం నుంచి ఆరోగ్య విషయంలో పెద్దాసుపత్రికి వెళ్లాలంటే విశ్వప్రయత్నం చేస్తున్నామని, పదుల సంఖ్యలో విద్యార్థులు ఆటోలలో ప్రమాదకర రీతిలో తప్పని తెలిసినా తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తోందని తమ గోడు వినిపించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

## మహాసింగిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

**కొత్తూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొత్తూరుకు ఆనుకుని ఉన్న మహాసింగి గ్రామంలో మహాసింగి యువత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శనివారం భూమిపూజ చేపట్టారు. ఈ మేరకు భూమిపూజ కార్యక్ర మానికి హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న సంగతిని గుర్తు చేస్తూ దేశంలోని ప్రతి పల్లెలోనూ డాక్టర్‌బి.ఆర్‌అంబేద్కర్ విగ్రహం ఉండాలన్నారు. ఆ మహానుభావున్ని ప్రతి నిత్యం స్మరణ చేసుకోవల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం దేశంలోని ప్రతి పౌరునికి ఉందన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడు, హిరమండలం ఎఎంసిచైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదనాయుడు, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పంకజ్‌దాస్, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణలతో పాటు అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఆర్.ఆనందరావు, ఉపాధ్యక్షులు కుప్పిలి నాగభూషణరావు, కార్యదర్శి తొగిరి రవి, వై.గోవిందరావు, పి. రామారావు, కార్యక్రమ నిర్వహణ కర్త పసుపురెడ్డి వెంకటరావు, అశోక్ మరియు మహసింగ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాన్ ఢీకొని ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

**ఆమదాలవలస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



టి.మన్నయ్యపేట వద్ద టాటా ఎసీ వ్యాన్ ఢీకొని అల్లు ఈశ్వరరావు (55) వ్యక్తి మృతి చెందారు. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ప్రకారం పాలకొండకు చెందిన పలు కుటుంబాలు గార మండలం శ్రీవత్సమన అమ్మవారుకు మొక్కులు చెల్లించుటకు శనివారం టాటా ఏసీ వ్యాన్ మీద బయలుదేరారు. టి.మన్నయ్యపేట దగ్గరకు వచ్చినప్పుడు స్పీడుగా వెళ్తూ ముందునుంచి వెళ్తున్న ఆటోను ఓవర్‌టేక్ చేయబోయి ముందు నడుచుకుంటూ వెళ్తున్న అల్లు ఈశ్వరరావు (55) ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీకొన్న టాటా ఏసీ బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలాయి. అందులో సుంకి అమూల్య పరిస్థితి విషమంగా ఉంది. అల్లు ఈశ్వరరావుది శ్రీకాకుళం రూరల్ మండలం నవనంబాడు గ్రామం. భార్య గన్నెమ్మ ఇటీవల మృతి చెంది. ఈశ్వరరావుకు ఒక పాప, బాబు ఉన్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో రిమ్స్‌కు తలరించారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేశారు. డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

## రైలు నుంచి దూకడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఆమదాలవలస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



శ్రీకాకుళం రోడ్(ఆమదాలవలస) రైల్వేస్టేషన్ ఆవరణలో కదులుతున్న రైలు నుంచి దూకడంతో పాలకొండ గ్రామానికి చెందిన వెలగనాడు సూరికి తలకు బలమైన గాయాలు తగిలాయి. రైల్వే పోలీసులు సమాచారం మేరకు సూరి తుని వెళ్లడానికి శనివారం రైల్వేస్టేషన్‌కు వచ్చారు. అతను విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కవల్సి ఉంది. ముందు వచ్చిన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఎక్కిపోవడంతో ప్రయాణికులు ఇది విశాఖ ఎక్స్‌ప్రెస్ కాదని అనడంతో రైలు కదలడంతో ఒక్కసారి దూకడంతో తలకు బలమైన గాయాలు తగిలాయి. 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సూరి పరిస్థితి విషమించడంతో మెడికవర్ ఆసుపత్రికి తరలించారు.

## ఉంగరాడలో వివాహిత అనుమానాస్పద మృతి



**రేగిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం ఉంగరాడ గ్రామంలో పెళ్లయిన ఆరునెలలకే ధనలక్ష్మి (23) అనే గర్భిణీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు పెద్దఎత్తున గ్రామానికి చేరుకున్నారు. అయితే అప్పటికే మృతురాలి భర్త, అత్తమామలు, పరారయ్యారు. విషయం తెలుసుకున్న రేగిడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తుచ చేస్తున్నారు.

## ఎంపిపి ఆధ్వర్యంలో కురిగాం ఆసుపత్రి అభివృద్ధి కమిటీతో సమావేశం

**కొత్తూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం కురిగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆసుపత్రి అభివృద్ధి కమిటీతో స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సవర సావిత్రి, లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుల ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం సంతోషించదగ్గ విషయమన్నారు. పిహెచ్‌సి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. వైద్య సేవలతో పాటు ఆసుపత్రి చుట్టూ పరిసరాల పరిశుభ్రతలు పట్ల కమిటీ సభ్యులతోపాటు ఎంపిపి వైస్ ఎంపిపిలు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో వచ్చిన గుర్తింపును కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధి కోసం వైస్‌ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు తమ వంతు సాయం చేస్తామనడంతో పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమావేశానికి హాజరైన గ్రామస్తులందరూ కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేయడం విశేషం. కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రమ్మ, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, స్థానిక సర్పంచ్ సీపాన అశోక్‌కుమార్, ఖురిగాం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ సందీప్‌కుమార్, పిహెచ్‌సి ఈఓలు పక్కి బుజ్జిబాబు, విమలారావు, దిమిలి సర్పంచ్ ప్రతినిధి రామకృష్ణ, రేగేటి కన్నయ్యస్వామి, సవర రమేష్, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ విజయానికి గృహసారథులు కృషి చేయాలి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

వైఎస్సార్ సీపీ విజయానికి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రధాన బాధ్యులు కావాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కిష్టిపురం గ్రామంలో సర్పంచ్, ఎంపిటిసి, ఉపసర్పంచ్, గృహసారథులతో సమీక్షించారు. పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, జెసిసి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలుపాల్గొన్నవారిలో ఉన్నార

## దక్షిణ కాళిమాత ఆలయ పునఃప్రతిష్ట

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



స్థానిక డబ్బూరివీధిలో జీర్ణోద్ధరణ చేసి నూతనంగా నిర్మించిన దక్షిణ కాళిమాత ఆలయం పునఃప్రతిష్ట కార్యక్రమం మార్చి 1న నిర్వహిస్తున్నట్లుఆలయ అభివృద్ధి కమిటీ తెల్పింది. పాతబజారు జంక్షన్, డబ్బూరివీధి, కొండివీధి, ఉప్పలవీధి పరిధిలో ఈ నెల 26 నుంచి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 26 నుంచి 27 వరకు 24 గంటల పాటు హరినామ సంకీర్తన మహామంత్ర జపం, 27 సోమవారం తిరువీధి, జలాదివాసం పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 28న మండపారాధన, విశేష పూజలునిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 1 బుధవారం యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ట, బింబదర్శనం, పూర్ణాహుతి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే రోజు ముత్యాల శ్రీను ఆధ్వర్యంలో సాయి భజన బృందం, గాన కచేరి, వెంకటేశ్వర మ్యూజిక్‌డ్యాన్స్ అకాడమీ, భక్తిరస నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అరసవిల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అన్వేష్‌కు ఫాస్టర్ల సంఘం సన్మానం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

వైఎస్సార్‌సీపీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన ప్రత్తి అన్వేష్‌కు ఇచ్ఛాపురం, కవిటి మండలాల ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సన్మానం చేసింది. అధ్యక్షులు డి.ఎలియా , కార్యదర్శి సుందరరావు, జిమ్మో బెహరా, తదితరులు సన్మానం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జిల్లా ఫాస్టర్ సంఘం అధ్యక్షులు డిఎస్‌విఎస్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేసవి నీటి ఎద్దడి నివారణ చర్యలు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుత వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలుచేపడుతున్నారు. ఈ మేరకు బాహుదానదిలో తాత్కాలిక అడ్డుకట్ట నిర్మాణం పనులు చేపట్టారు. ఇసుక బస్తాలు వేసి నీటిని నిల్వ చేస్తున్నారు. రానున్న గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు దృష్ట్యా ఈ ఏడాది నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ పనులను కమిషనర్ ఎన్.రమేష్, ఇన్‌చార్జ్ ఎఇ కామేష్ పరిశీలించారు.



## పెరటికోళ్ల పంపిణీ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెరటికోళ్ల పంపిణీ చేపట్టారు. స్వయంశక్తి సంఘ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం 40 యూనిట్లు పెరటికోళ్లు అందజేశారు. ఒక్కో యూనిట్‌లో 11 పెరటికోళ్లకు గాను యూనిట్ ధర 3970 రూపాయలు మురియు 25 కిలోల దాణా, వ్యాక్సినేషన్ అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎం ప్రసాద్, రామకృష్ణ, మోహనరావు, మోహిని, విష్ణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వేతనం ద్వారా ఆర్థిక పరిస్థితులకు అనుకూలం



**పాలకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకంలో సరాసరి వేతనాన్ని ప్రతి వేతనదారుడు అందుకోవాలని, అధిక వేతనం ద్వారా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనకూలంగా వుంటాయని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శనివారం పాలకొండ మండలం అట్టలి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. వేతనదారులతో కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎంత కూలి కిట్టుబాటు అవుతుందని ప్రశ్నించారు. సరాసరి 229 రూపాయలు వస్తున్నాయన్నారు. అయితే వేతన 257 రూపాయలు అందుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. చిన్న గ్రూపులుగా ఏర్పడి పనులు చేయడం ద్వారా పనిలో నాణ్యత వేగ పెరుగుతుందన్నారు. బయటపనులకు వెళ్లడం ద్వారా వచ్చే వేతనానికి, ఉపాధిపనుల వేతనానికి వ్యత్యాసం వుంటుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి పనులకు మార్కింగ్ పక్కాగా ఇవ్వాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేవించారు. వేతనాలపై ఆరా తీయగా వారం రోజుల వేతనం బకాయి వుందని వేతనదారులు కలెక్టర దృష్టిక తెచ్చారు.

### వేసవి జాగ్రత్తలు పాటించండి

వేసవి తాపం దృష్ట్యా ఉపాదిహామీ వేతనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని, పనుల్లో సిబ్బందికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, మంచినీరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ క.రామచంద్రరావు, ఎంపిడిఒ డొంక త్రినాధులు, ఉపాధి హామీ సిబ్బంది వున్నారు.



## మా కాలనీకి రహదారి సౌకర్యం కల్పించరూ..నీలమ్మకాలనీ వాసుల గగ్గోలు

**పాలకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

పాలకొండ పట్టణంలోని విద్యాధికులు అధికంగా నివసించే నీలమ్మకాలనీ, ఆంజనేయ కాలనీ మధ్య తమకు రహదారి సౌకర్యం కల్పించాలని ఆ కాలనీ వాసులు ఇటు ప్రజాప్రతినిధులకు, అటు అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఇదివరలో ఈ కాలనీ మధ్య ఖాళీ స్థలం వుండడంతో నీలమ్మకాలనీ వాసులు ఆంజనేయకాలనీ మీదుగా బస్‌కాంప్లెక్స్‌కు, మెయిన్‌రోడ్డుకు వెల్లేందుకు మార్గం వుండేది. ప్రస్తుత ఈ స్థలంలో జిరాయితీ దారులు శనివారం గోడ నిర్మాణం చేపట్టడంతో తాము ఏమి చేయాలో పాలుపోలేని దుస్థితిలో మొరపెట్టుకుంటున్నారు. స్థల యాజమానులకు ఎంత ప్రాథేయపడినా ససేమిరా అనడంతో కాలనీ వాసులంతా ఒక్కసారిగా అభ్యర్థించేందుకు ముందుకు వచ్చారు. అయితే నాల్గోవార్డుకు చెందిన కౌన్సిలర్ కొరికాన గంగూనాయుడు, పలువురు పెద్దలు జోక్యం చేసుకోవడం కాస్త సద్దుమణిగింది. అయితే ఇది నామమాత్రమేనని, ఈ స్థలమీదుగా కనీసం ఆటో, రిక్షా అయినా వెల్లేందుకైనా తమకు రహదారి మార్గ కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ విషయమై స్థానిక ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎ కలుగుజేసుకోవాలని, అలాగే మున్సిపల్ కమిషనర్ కూడా కాస్త దయదలచి ఈ సమస్యకు పరిష్కారం కల్పిస్తే తమకు ఎంతో మేలు చేసేవారవుతారని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఈ స్థలం పరిస్థితిపై స్థానిక నాయకులకు తెలిపామని, సమస్య పరిష్కరిస్తామని అప్పట్లో హామీనిచ్చినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారి సౌకర్యం కల్పిస్తే దాదాపు ఒక కిలోమీటరు దూరం కలిసి వస్తుందని సమస్య పరిష్కరించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఈ ఐదుగురు క్రికెటర్లే ఐపిఎల్ హీరోలు!

## బిసిసిఐ మాజీ బాస్ దాదా జోస్యం



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐపిఎల్‌లోనే కాకుండా భవిష్యత్తు ఐపిఎల్‌లో కూడా ఐదుగురు ఆటగాళ్లు స్టార్లుగా ఉంటారని బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ప్రకటించాడు. టాటా ఐపిఎల్‌ను వీరు మరింత గొప్పగా మారుస్తారని దాదా చెప్పాడు. సూర్యకుమార్‌యాదవ్ తన లిస్టులో టాప్‌ప్లేస్‌లో ఉన్నాడన్నాడు. పృథ్వీషా చాలా ట్యాలెంట్ ఉన్న ప్లేర్ అని టి20 ఫార్మాట్‌లో అతడు అద్భుత ఆటగాడని అన్నాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా. ఇప్పుడే ప్రపంచం ఆతని కాళ్లదగ్గర ఉందని, అందుకే రిసబ్‌పంత్ నెంబర్‌టూ అని అన్నాడు.

అలాగే రుతురాజ్‌గైక్వాడ్‌పై ఒక లుక్కేసి ఉంచాలన్నాడు. ఈ ముగ్గురు బ్యాటర్లను అందరూ గమనించాలని దాదా చెప్పాడు. వీళ్లంతా కూడా తమ టాప్‌క్లాస్ ఆటతో పాపులర్ అయిన వాళ్లేనని చెప్పాడు. ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 63 మ్యాచ్‌లు ఆడిన షా 12 అర్ధసెంచరీలతో 1588 పరుగులుచేసాడు. గత ఏడాది ఐపిఎల్‌లో పది మ్యాచ్‌ల్లో 283 పరుగులుచేసాడు. ఇక యాక్సిడెంట్‌కారణంగా ఐపిఎల్‌లో పంత్ ఆడటంలేదు. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో 340 పరుగులుచేసాడు.

తన కెరీర్‌లో మొత్తం 98 ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో 2838 పరుగులుచేసాడు. గైక్వాడ్ అయితే గత సీజన్‌లో ఆరెంజ్‌క్యాప్‌కూడా సాధించాడు. కెరీర్‌లో 36 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన అతడు 1207 పరుగులుచేసాడు. వీటిలో పది అర్ధశతకాలు ఒకసెంచరీ ఉంది. ఇక బౌలర్లపరంగా చూస్తే ఆరెంజ్ ఆర్మీ పేస్‌గుర్రం ఉమ్రాన్ మాలిక్‌కూడా సూపర్‌స్టార్ అవుతాడని గంగూలీ జోస్యంచెప్పాడు. ఆతడు కనుక ఫిట్ ఉంటే దుమ్ముదులుపుతాడన్నారు. భవిష్యత్తులో ఉమ్రాన్‌కచ్చితంగా బడా ప్లేయర్ అవుతాడని స్పష్టంచేసాడు. ఐపిఎల్‌లో నిలకడగా 150 కిలోమీటర్లపైగా వేగంతో బంతులువేస్తూ అందరి దృష్టిని ఉమ్రాన్ ఆకర్షించాడు. ఇక చివరిలో శుభ్‌మన్‌గిల్‌కూడా మంచి భవిష్యత్తు ఉన్న ఆటగాడేనన్నాడు.

గత ఏడాది గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా వచ్చిన గిల్ 16 మ్యాచ్‌ల్లో నాలుగు అర్ధసెంచరీలతో 483 పరుగులుచేసాడు. ఇక మొత్తం సూర్యతోపాటు పృథ్వీషా, రిషబ్‌పంత్, రుతురాజ్‌గైక్వాడ్, ఉమ్రాన్ మాలిక్, శుభ్‌మన్‌గిల్ ఈ ఐదుగురికి ఐపిఎల్‌లో మంచి భవిష్యత్తు ఉందని గంగూలీ జోస్యం చెప్పాడు.

# ఎన్నో విక్టరీలు తెచ్చినా ఫెయిల్యూర్ కెప్టెన్ అనే అన్నారు!: కోహ్లి భావోద్వేగం

**బెంగళూరు:** టీమిండియా కెప్టెన్‌గా జట్టుకు ఎన్నో విజయాలు అందించినా ఇప్పటికీ కోహ్లిని ఫెయిల్యూర్‌కెప్టెన్ అనే పేర్కొంటుండటం ఫ్యాన్స్‌కు ఆగ్రహం రప్పిస్తోంది. ఐసిసి టైటిల్ సాధించడంలో విఫలం అయినంతమాత్రాన ఫెయిలయినట్లు కాదని ట్రోల్స్ చేస్తున్నారు. కోహ్లి సారథ్యంలో2017 ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్థాన్‌చేతిలో ఓటమి పాలయిన భారత్ తర్వాత 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది.టి20 ప్రపంచకప్ 2021లో లీగ్‌దశలోనే టీమిండియా వెనక్కివచ్చేసింది. తర్వాత కెప్టెన్సీ బాధ్యతలనుంచి విరాట్ తప్పుకున్నాడు. ఐసిసి టైటిల్‌ను సాధించనందుకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తాజా ఇంటర్వ్యూలో కూడా కోహ్లిచెప్పాడు. ఐసిసి టోర్నీల్లో భారత జట్టును నాకౌట్ దశకు చేర్చినా తనను ఓఫెయిల్యూర్‌కెప్టెన్‌గానే చూసారని కోహ్లి ఆవేదన వ్యక్తంచేసాడు. ఆర్సీబి జట్టులో పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ప్రతికెప్టెన్ తన జట్టుకు ఐసిసి టైటిల్‌ను అందించేందుకు అన్నివిధాలా యత్నిస్తాడని అలాగేనేను 2017ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోభారత జట్టుకు సారథ్యం వహించానని, జట్టుకు టైటిల్‌ను అందించడానికి నూరుశాతం కృషిచేసినట్లు చెప్పాడు. అయినా ఫెయిల్యూర్‌కెప్టెన్ అని వచ్చిన వ్యాఖ్యలు విమర్శలను తాను లెక్కచేయలేదన్నాడు. కొంతమంది క్రికెటర్లు ఇప్పటికీ కనీసం ప్రపంచకప్ గెలిచిన జట్టులోకూడా లేరు. వారిపరిస్థితి ఎలాఉంటుందో అర్థంచేసుకోండని విరాట్‌అన్నాడు. ఇకమార్చి ఇండోర్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరగుతున్న మూడోటెస్టుకు కోహ్లిసిద్ధం అవుతున్నాడు.



## ఆరుపరుగుల తేడాతో ఇంగ్లీష్‌జట్టుపై సఫారీ మహిళల విక్టరీ

**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రసృష్టించింది. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై ఆరుపరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ముందుగా బ్యాటింగ్‌చేసి నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా ప్రత్యర్థిని ఎనిమిది వికెట్ల నష్టంతో 156 పరుగులకేపరిమితంచేసింది. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 13 పరుగులు అవసరంకాగా దక్షిణాఫ్రికా బౌలర్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌కెప్టెన్ హీథర్‌నైట్‌ను బౌల్డ్‌చేయడంతో ఇంగ్లీష్‌జట్టు ఓటమి ఖాయమయింది. సరైన సమయాల్లో వికెట్లుతీసిన సఫారీ బౌలర్లు జట్టుకు విజయం తెచ్చారు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు ఓపెనర్లు డానియెల్లీ వ్యాట్ 30 బంతుల్లో 34, సోఫియా డంక్లీ 16 బంతుల్లో 28 పరుగులతోబోణీచేసారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 5.1 ఓవర్లలోనే 53 పరుగులు జోడించారు. ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్న దశలో ఆరో ఓవర్ బౌలింగ్‌చేసిన షబ్నిమ్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌ను దెబ్బతీసింది. మూడు బంతుల వ్యవధిలో సోఫియా ఆలీస్ క్యాప్సీని పెవిలియన్‌కు చేర్చింది. ఈదశలో వ్యాట్, నాట్‌సివెర్‌బ్రంట్ 34 బంతుల్లో 40 పరుగులుచేసింది. మంచి దూకుడు చూపించారు. వ్యాట్ ఔట్ అయ్యాక బ్రంట్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడిచేసింది. ఇంగ్లీష్‌జట్టుకు 30 బంతుల్లో 48 పరుగులు అవసరమైన దశలో ఇస్మాయిల్‌బౌలింగ్‌లోమూడుఫోర్లుబాదినబ్రంట్ 14 పరుగులు రాబట్టింది. ఇంగ్లండ్ గెలుపుసమీకరణం 24 బంతుల్లో 34పరుగులుగా మారింది కానీ 16.2 వోవర్‌లోబ్రంట్‌ను డిక్లెర్క్ ఔట్‌చేయడంతో మ్యాచ్‌మలుపు తిరిగింది. తర్వాత ఓవర్‌లో అయబొంగా ఖాకా మూడువికెట్లుతసీ ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి ఓవర్‌లో హీథర్‌నైట్ బౌల్డ్‌కిఆవడంతో ఇంగ్లండ్ విజయానికి ఏడుపరుగులదూరంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు వోల్వార్ట్ 44 బంతుల్లో 53, తజిమ్‌బ్రిట్స్ 55 బంతుల్లో 68 అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఇద్దరూ తొలివికెట్‌కు 13.4 ఓవర్లలో 96 పరుగులుచేసారు. నాలుగుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ మరిజన్నేకప్ 13 బంతుల్లో 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. సఫారీజట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా జట్టు స్వదేశంలో అభిమానులమధ్య ఆదివారం ఆస్ట్రేలియాతో ఫైనల్ ఆడుతుంది.

## తండ్రికోచ్‌గా ఉన్న జట్టును వణికించిన తనయుడు ఆజమ్‌ఖాన్

**కరాచి:** పాకిస్థాన్ సూపర్2023లో ఇస్లామాబాద్‌యునైటెడ్ జట్టు బ్యాటర్ ఆజమ్‌ఖాన్ అదరగొట్టాడు. క్వెట్టా గ్లేడియేటర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిదిఫోర్లు ఎనిమిది సిక్సులు బాదిన ఆజమ్‌ఖాన్ 42 బంతుల్లోనే 97 పరుగులుచేసాడు. దీనితోముందు బ్యాటింగ్‌చేసిన ఇస్లామాబాద్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 220 పరుగులుచేసింది. భారీ కాయుడైన ఆజమ్‌ఖాన్ ఊచకోత కోసిన క్వెట్టాగ్లేడియేటర్స్‌కు తండ్రి మోయిన్‌ఖాన్‌కోచ్‌గా ఉన్నాడు. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కువెళ్లిన ఆజమ్‌ఖాన్ ఇన్నింగ్స్ చివరి బంతికి ఔట్ అయ్యాడు. భారీ లక్ష్యంతో



బరిలోకి దిగిన క్వెట్టా గ్లేడియేటర్స్ 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో మహ్మద్ హాఫీజ్ 26 బంతుల్లో 48 పరుగులుచేసాడు. కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 41 పరుగులుచేసి క్వెట్టాను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 69 పరుగులుజోడించారు. ఇన్నింగ్స్ పదకొండో ఓవర్‌లో హాఫీజ్‌ను ఔట్‌చేసిన ఆఫ్ఘన్‌పేసర్ ఫజల్‌హక్ ఈ జోడీని విడదీశాడు. 26 బంతుల్లో 41పరుగులుచేసిన కెప్టెన్ సర్ఫరాజ్ షాబాద్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఇఫ్తికర్ అహ్మద్ 27 బంతుల్లో 39 పరుగులుచేసి మరో ఎండ్‌లో వేగంగా ఆడాడు. 19వ ఓవర్‌లో ఇఫ్తికర్‌నసీమ్‌షాను హసన్ ఆలీ ఔట్‌చేసాడు. 19.1 ఓవర్లలో క్వెట్టాజట్టు 157 పరుగులకు ఆలౌట్ అయింది. మాజీ క్రికెటర్‌మోయిన్‌ఖాన్‌కుమారుడైన 24 ఏళ్ల ఆజమ్‌ఖాన్ ఇస్లామాబాద్‌యునైటెడ్‌తోపాటు సింధ్‌జట్టు తరపున క్రికెట్ ఆడుతున్నాడు. 2018లో ఆతడు లిస్ట్‌ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2021 జులైలో ఇంగ్లండ్‌తోజరిగిన టి20 ద్వారా పాక్‌జట్టులోకిఎంట్రీ ఇచ్చాడు. అదేనెలలో వెస్టిండీస్‌తో టి20 మ్యాచ్ తర్వాత మళ్లీ ఆతడికి పాక్‌తరపున ఆడే అవకాశం రాలేదు.



## కోహ్లి కంటే బాబర్ బెటర్!

### డేవిడ్ మిల్లర్ వ్యాఖ్యలపై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లి, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌ఆజమ్‌లు అత్యుత్తమ క్రికెటర్లు అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఎవరికి వారే సాటి అని చెప్పాలి. కొంతమంది మాత్రం కోహ్లి కంటే బాబర్ మంచి ఆటగాడని, మరికొంతమంది కోహ్లితో బాబర్‌కు పోలికా అంటూ తమతమ అభిప్రాయాలను చెపుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా స్టార్‌బ్యాటర్ డేవిడ్ మిల్లర్ కోహ్లి బాబర్లపై మాట్లాడుతూ బాబర్ కోహ్లికంటే బెటర్ అని సమాధానం ఇచ్చాడు. బాబర్ ఆజమ్ కవర్‌డ్రైవ్‌షాట్స్ అంటే తనకు చాలా ఇష్టమని మిల్లర్‌చెప్పుకొచ్చాడు. ఇక కోహ్లి బెటర్ కాదంటూ మిల్లర్‌చేసిన వ్యాఖ్యలపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సోషల్‌మీడియాలో మిల్లర్‌ను దారుణంగాట్రోల్ చేస్తున్నారు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో ఆడుతున్నంత మాత్రాన బాబర్‌కు సపోర్టు చేస్తావా అంటూ విమర్శలు కురిపించారు. కాగా మిల్లర్‌ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌ముల్తాన్‌సుల్తాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 25:** బంగారం ధరలు నెల రోజుల కనిష్టానికి చేరుకున్నాయి. అయితే బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే సరైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. మళ్లీ బంగారం ధరలు పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. శనివారం బంగారం ధర రూ.100 తగ్గి హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,610గా ఉంది. ఇక బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,560గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రం లో చెన్నై, మధురై, కోయం బత్తూర్‌లలో బంగారం ధరలు శనివారం 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 10 గ్రాముల



24క్యారెట్ల బంగారం ధర రూ.57,150గా ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుతం బంగారం ధరలు కిందికి చూస్తున్న పరిస్థితి పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

## నెల రోజుల్లో అదానీ టర్నోవర్ రూ.12లక్షల కోట్లు పతనం

**ముంబై, ఫిబ్రవరి 25:** భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఎన్నో కుంభకోణాలు, సంక్షోభాలను ఎదుర్కొని నిలిచింది. నెల రోజులుగా మార్కెట్లను తీవ్ర నష్టాల్లోకి తీసుకువెళ్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బెర్గ్ అదానీ గ్రూపు కంపెనీల్లో స్టాక్ మ్యానిప్లేషన్ జరుగుతోందంటూ చేసిన ఆరోపణల ఫలితమే ఇదంతా. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా ఈ వ్యవహారం ఇంకా సెగలు పుట్టిస్తూనేఉంది. జనవరి 24, 2023న అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా సంస్థ హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. ఇది జరిగి నెల కాగా, ఇప్పటి వరకు ఆ కంపెనీలు రూ.12 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. హిండెన్‌బెర్గ్ నివేదిక వెలువడే నాటికి గ్రూపు కంపెనీల మొత్తం విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది. రిలయన్స్, టాటా గ్రూపు సంస్థల కంటే అధిక మార్కెట్ క్యాప్‌తో అదానీ సంస్థలు అప్పటి వరకు దూసుకెళ్లాయి. హిండెన్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ఒక్కసారిగా అదానీ గ్రూపును షేక్ చేసింది. ఊహించని ఘటనతో డీప్ ఫాల్ మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. నెల రోజులు గడచినా నష్టాలకు బ్రేకులు పడడం లేదు. దానికి తోడు ప్రజలతో పాటు పార్లమెంటులో విపక్షాలు కూడా దుమ్మెత్తి పోస్తు న్నాయి. జార్జి సోరోస్ వంటి విదేశీ పెట్టుబడిదారులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అంతర్జాతీయ విపణిలో భారత మార్కెట్ల స్థాయి పడిపోతోంది.



గడచిన నెలలో భారీ నష్టాలను అదానీ గ్రూపు చవిచూసింది. వివిధ కంపెనీలు సంవత్సర కనిష్టస్థాయికి చేరాయి. మోజారిటీ సంస్థలు బ్యాక్-టు-బ్యాక్ లోయర్ సర్క్యూట్‌లను టచ్ చేస్తున్నాయి.

## వాణిజ్యం

## ఎన్ఎస్ఇలో మున్సిపల్ బాండ్ సూచీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్ఎస్ఇ అనుబంధ విభాగమైన ఎన్ఎస్ఇ ఇండిసెస్ మొదటి సారిగా మున్సిపల్ బాండ్ ఇండెక్స్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు నిధులు సమీకరణ కోసం జారీచేసే మున్సిపల్ బాండ్లను 'నిఫ్టీ ఇండియా మున్సిపల్ బాండ్ ఇండెక్స్' ట్రాక్ చేస్తుంటుంది. అన్ని రకాల మెచ్యూరిటీలు, ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్‌ల వివరాలు ఇందులో ఉంటాయి. బెంగళూరులో మున్సిపల్ డెట్ సెక్యూరిటీలపై సెబి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ సూచీని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సూచీలో 28 మున్సిపల్ బాండ్లు ఉన్నాయి. 10 మున్సిపల్ కార్పొరేషన్లు వీటిని జారీ చేశాయి. ఏఏ క్రెడిట్‌రేటింగ్ విభాగంలో ఉన్నాయి, ఎంత మేర నిధులు చెల్లించాల్సి ఉందనే ఆధారంగా ఒక్కో బాండ్‌కు వెయిటేజీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్లు అభివృద్ధి ప్రాజెక్టులకు కావాల్సిన నిధులను ఇలా సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించుకోవచ్చు.



# పాన్, ఆధార్ లింక్‌కి మార్చి 31 తుది గడువు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశంలో ముఖ్యమైన పత్రాల్లో ఒకటైన డాక్యుమెంట్ ఆధార్ కార్డు. ఇక ఆదాయపు పన్నుకు సంబంధించి, అలాగే బ్యాంకు లావాదేవీల్లో ముఖ్యమైన పత్రాల్లో పాన్‌కార్డు. ఆధార్ కార్డు, పాన్ కార్డు విషయంలో నిబంధనలు మరింత కఠినతరం అవుతున్నాయి. ఆధార్-పాన్ లింక్ చేయడం తప్పనిసరి అని కేంద్రం పదే పదే చెబుతున్న విషయం విదితమే. ఇప్పటికే ఈ రెండింటిని అనుసంధానం చేసేందుకు గడువు కూడా విధిస్తూ పొడిగిస్తూ వస్తున్నారు. పాన్-ఆధార్ లింక్ చేయకపోతే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. మీ బ్యాంకు ఖాతా స్థంభించిపోతుంది. మార్చి 31లోగా మీ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయకపోతే పాన్ చెల్లుబాటు కాదు. దీంతో లావాదేవీలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ పాన్ కార్డు యాక్టివ్‌గా ఉండాలంటే ముందుగా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. పాన్ అనుసంధానం ఈ గడువు మార్చి 31, 2023 వరకు పొడిగించిన విషయం విదితమే. కానీ గడువు పెంచినా, ఏప్రిల్ 1, 2022 నుంచి మీరు మీ పాన్‌ని ఆధార్‌తో లింక్‌చేస్తే పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మార్చి 29, 2022 నాటి నోటిఫికేషన్ ద్వారా ఈ విషయాన్ని తెలియచేసింది. పాన్‌ను ఆధార్ నంబర్‌తో లిక్ చేయడానికి గడువు మార్చి 31, 2022 నంఇచ మార్చి 31, 2023 వరకు పొడిగించబడింది. జులై 1, 2022 తర్వాత లింక్ చేసినట్లయితే 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా గడువులోగా అనుసంధానం చేయకపోయినా కార్డు యాక్టివ్‌గానే ఉంటుంది. కాకపోతే పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.





## ఫ్రెషర్స్, సిఇఒల జీతాల్లో భారీ వ్యత్యాసం..



**ముంబై, ఫిబ్రవరి 25:** దేశీయ ఐటి రంగం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఎన్నడూ లేని విధంగా భారీ లాభాలను ఆర్జిస్తోంది. గతంతో పోలిస్తే సంపాదన ఎన్నో రెట్లు పెరిగింది. విదేశాల నుంచి భారీ ఎత్తున ఒప్పందాలు సాధిస్తోంది. అందుకు తగిన విధంగా నిరుద్యోగులకు కొలువులు కల్పిస్తోంది. ఓ ప్రముఖ వెబ్‌సైట్ విశ్లేషణ ప్రకారం, దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీల సిఇఒల జీతాలు ఊహించిన స్థాయిలో పెరిగాయి. కానీ అదే సమయంలో ఫ్రెషర్ల జీతాల్లో అంతగా వృద్ధి కనిపించడం లేదు. 2012లో ఆ సిఇఒల సగటు వార్షిక వేతనం రూ.3.37 కోట్లు కాగా, అది 2022 నాటికి 835 శాతం పెరిగి రూ.31.5 కోట్లకు చేరుకుంది. కానీ ఫ్రెషర్ల వేతనాలు మాత్రం గత పదేళ్ల కాలంలో కేవలం 45శాతం వృద్ధితో రూ.2.45 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు మాత్రమే పెరిగాయి. కాస్ట్ ఆఫ్ లివింగ్, ద్రవ్యోల్బణం ప్రభావం ఫ్రెషర్లపై ఏ మాత్రం ఉండదని టెస్ట్ బుక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈ విషయంపై వ్యంగంగా స్పందించారు. మే 26 'ఐటి బెల్ వెదర్ ఇన్ఫోసిస్' వార్షిక నివేదిక విడుదల అయింది. 2027 వరకు పదవిలో కొనసాగనున్న సిఇఒ సలీం ఫరేక్ రూ.79.75 కోట్లు పరిహారం పొందుతున్నట్లు అందులో వెల్లడించింది. ఆయన జీతం గతంతో పోలిస్తే 88 శాతం పెరిగినట్లు పేర్కొంది. ఈ ఘటనతో అగ్రశ్రేణి కంపెనీ సిఇఒల వేతనాలపై మార్కెట్లో చర్చ మొదలైంది. ఆయా కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల జీతాలను పోల్చి చూడగా, ఇన్ఫోసిస్ 1973, విప్రో 2111, హెచ్‌సిఎల్ 1020, ఎల్అండ్‌టి ఇన్ఫోటెక్ 676, టెక్ మహీంద్రా 644, టిసిఎస్ 619 నిష్పత్తి చొప్పున వేతనాల్లో వ్యత్యాసం ఉన్నట్లు టీంలీజ్ డిజిటల్ అనే సంస్థ వెల్లడించింది.

## నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు తగ్గింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఓటిటి దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. చేజారిపోతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్యను పెంచేలా 30కిపైగా దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను తగ్గించింది. ఈజిప్ట్, యెమెన్, జోర్డాన్, లిబియా, ఇరాన్, కెన్యా, క్రొయేషియా, స్లోవేనియా, బల్గేరియా, నికరాగ్వ, ఈక్వెడార్, వెనుజెలా, మలేషియా, ఇండోనేషియా, వియత్నాం, థాయ్‌లాండ్‌తో పాటు మరికొన్ని దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఫీజుకు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. అయితే తగ్గించిన దేశాల్లో భారత్ లేకపోవడం విశేషం. ఓటిటి దిగ్గజం గత కొంతకాలంగా పాస్‌వర్డ్ షేరింగ్‌పై సర్ ఛార్జీలు వసూలు చేస్తుందంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సబ్‌స్క్రిప్షన్ చేసుకునే వారి సంఖ్య భారీగా తగ్గింది. దీంతో యూజర్లను తిరిగి రాబట్టుకునేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సెంట్రల్ అండ్ సౌత్ అమెరికా, సబ్ సహారన్ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికా, సెంట్రల్ అండ్‌ఈస్ట్రన్ యూరప్, ఏసియా పసిఫిక్ లాంటి రీజియన్స్‌లో 20 నుంచి 60శాతం వరకు ఛార్జీలను తగ్గించింది. ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి నెలా బేసిక్ ప్లాన్‌ను కొత్తగా వచ్చే యూజర్లకు, ఇప్పటికే వినియోగిస్తున్న యూజర్లు 28 మలేషియన్ రింగిట్స్‌కే అందిస్తున్నట్లు ట్వీట్ చేయగా, ఇండియన్ కరెన్సీలో 653 రూపాయలు చెల్లించాల్సి ఉంది. కాగా గతంలో నెట్‌ఫ్లిక్స్ ప్లాన్ బేసిక్ ధర 35 మలేషియన్ రింగిట్స్ ఉండేది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.